తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 10+4 వెల: 6.50



సొంతింటి కల నిజం చేసుకుంటున్న 3,00,192 పేద కుటుంబాలకు శుభాకాంక్షలు!



సొంతింటి కల నిజం చేసుకుంటున్న 3,00,192 పేద కుటుంబాలకు శుభాకాంక్షలు!



మన ఇల్లు మన గౌరవం



प्रधान मंत्री आवास योजना
Pradhan Mantri Awas Yojana

# సొంతింటి కల నిజం చేసుకుంటున్న
# 3,00,192 పేద కుటుంబాలకు
# శుభాకాంక్షలు!

2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందరికీ ఇళ్లు లక్ష్యంగా...
జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 17 నెలలలో ఎన్డీఏ ప్రభుత్వం నిర్మించిన
3,00,192 ఇళ్లను పేదలకు అందించి వారిని ఇంటి యజమానులను చేసే కార్యక్రమం.

**గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి**

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
## లబ్ధిదారులకు నేడు ఇళ్ల పంపిణీ

**తేదీ :** నవంబర్ 12, 2025
**సమయం :** ఉదయం 11 గంటలకు

**వేదిక :** దేవగుడిపల్లి, రాయచోటి నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా

**జూన్ 2024 నుండి ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్లు**

- PMAY BLC కింద 2,28,034 ఇళ్లు
- PMAY gramin కింద 65,292 ఇళ్లు
- PMAY JANMAN కింద 6,866 ఇళ్లు
- మొత్తం 3,00,192 ఇళ్లు

**పేదల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ సహకారం**

- గతంలో గ్రామీణ ప్రాంతంలో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 1 సెంటు స్థలం
  ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్ల ఇళ్ల స్థలం
- ఉచిత ఇసుక పథకం కింద 20 టన్నుల వరకు ఇసుక
- ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, PVTG లకు రూ.1 లక్ష అదనపు ఆర్థిక సహాయం



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇల్లు అంటే నాలుగు గోడలు కాదు. ఒక కుటుంబానికి గౌరవం... సంతోషం... భవిష్యత్తు... భద్రత అని నమ్మే ప్రభుత్వం మనది




మంగళవారం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

# ఎంఎస్ఎంఇలతో 5 లక్షల ఉద్యోగాల కల్పన

**కనిగిరి, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెదఈర్లపాడులో గుంటూరు లింగన్నపాలెం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 49 పారిశ్రామిక పార్కులను వర్చువల్‌గా ప్రారంభిస్తూ, పెట్టుబడులు, ఉపాధి సృష్టి దిశగా కూటమి ప్రభుత్వం వేస్తున్న పాదాలను ఆయన వివరించారు."యువత ఆలోచనలతో ముందుకు వస్తే ప్రభుత్వం చేయూత ఇస్తుంది. ప్రతి నియోజకవర్గంలో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో అవకాశాల తలుపులు తెరుస్తున్నాం అని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా 5 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కనిగిరి పార్కుతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటైన పార్కుల్లో భూములు పొందిన 1,597 సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.25,256 కోట్ల పెట్టుబడులతో 38 మెగా పారిశ్రామిక యూనిట్లు కూడా ఈ సందర్భంగా వర్చువల్‌గా ప్రారంభమయ్యాయి.

**పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి**

కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది"గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడగా, ఇప్పుడు పెట్టుబడులు వరదలా వస్తున్నాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. గూగుల్ విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్, సెమీకండక్టర్ పరిశ్రమలు రాష్ట్రంలో స్థాపన దశలో ఉన్నాయి" అని వివరించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఎంఓయూలు కుదురనున్నాయి, వాటితో 8 లక్షల ఉద్యోగాల అవకాశాలు సృష్టి అవుతాయని తెలిపారు. వెలుగొండ పూర్తయితే కనిగిరి కనకపట్నం అవుతుంది రాష్ట్ర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లు అందిస్తాం. కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం వంటి కరవు ప్రాంతాల రూపురేఖలు మారతాయి. శ్రీశైలం నుంచే కాక గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతాలకు తెస్తాం అని చెప్పారు.

**సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి**

ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త తయారై ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. రైతులు ఎఫ్‌పీఓలు ఏర్పరచుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా, సేవా రంగాల్లో కొత్త అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, సెక్రెటరీ యువరాజ్, కలెక్టర్ రాజాబాబు, డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే 2622 కోట్లివ్వండి

>> స్తంభాలు నేల కూలినట్టు స్పష్టం చేసింది. 2,318 ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో ప్రభుత్వం తెలిపింది.మొంథా తుపాను కారణంగా పంటలు, రహదారులు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయాన్ని అందించినట్లు కేంద్ర బృందానికి ప్రభుత్వం తెలిపింది.ఈ అంశాలన్నింటి తిరిగి సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి వివరించారు.మీరు ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో వాస్తవాలు గమనించి ఉంటారు.ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి ఎటువంటి ఆర్థిక అవసరతలుంటాయో తెలుసుకున్నారు.కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు తాము కేంద్రం నుంచి తక్షణ సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబు తెలిపారు.కేంద్ర బృందాలు తుఫాను నష్టాలను అంచనా వేసేందుకు గోదావరి,కృష్ణా, ప్రకాశం గుంటూరు జిల్లాల్లో పర్యటించింది.తుఫాను దెబ్బ తిన్న పంట పొలాలను బృందాలు వెళ్లి పరిశీలించింది.రైతులు,ఆయా గ్రామాల ప్రజలు తమ గోడును వారికి నేరుగా విన్పించారు.అనంతరమే వారు సిఎం చంద్రబాబును కలిసారు. ఎపి ఉన్నత అధికార యంత్రాంగం సైతం కేంద్ర బృందానికి నిన్న ఆర్టీజీఎస్ ద్వారా రాష్ట్రంలో తుఫాను నష్టాన్ని వివరించింది.

**త్వరితగతిన సాయం వచ్చేలా చూడండి..**

రాష్ట్రంలో జరిగిన తుపాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఎపి నుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా పంపుతామని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర బృందం.. త్వరితగతిన కేంద్రానికి సిఫార్సులు చేస్తామని వెల్లడించింది. ఆర్టీజీఎస్ నుంచి ముందస్తు హెచ్చరికలు పంపి సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడగలిగారని కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది.భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చి పంటలు నీట మునిగినట్టు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించామన్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిబంధనలు సవరించేలా సిఫార్సు చేయాలని సీఎం కోరారు. పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

**సముద్ర కోత నివారణ పనులకు నిధులివ్వండి..**

తూర్పు కోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ తుపాన్ల కారణంగా నష్టం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సూళ్లూరు పేట నుంచి ఇచ్ఛాపురం వరకూ ఉన్న ప్రాంతాలు తుపాన్ల కారణంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని వివరించారు. తుపాన్ల గమనాన్ని గమనించేలా సాంకేతికత వినియోగిస్తున్నా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఆస్కారం లేదని.. ఫలితంగా ఆస్తి నష్టం జరుగుతోందని అన్నారు. అవేర్‌తో పాటు ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా వరద నియంత్రణను చేయగలుగుతున్నామని సిఎం పేర్కొన్నారు. సముద్రపు నీరు, నదులు, వాగుల నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయని అన్నారు. తీరప్రాంతాల్లోని సముద్ర కోత నివారణకు వేర్వేరు చోట్ల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరారు. కోస్టల్ సీ ఎరోజన్ మిటిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.

# బీహార్‌లో ఎన్డీయే హవా!

>> విషయం తెలిసిందే. అయితే, చాలా సంస్థలు మళ్లీ నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం కొలువు దీరుతుందని అంచనా వేశాయి. పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్‌ను బట్టి చూస్తే, ఎన్‌డిఏ కూటమి 130 నుంచి 167 స్థానాలు కైవసం చేసుకుంటుందని అంచనా వేశాయి. ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ (ఎంజిబి) మాత్రం 70 నుంచి 108 స్థానాలు చేజిక్కించుకోవచ్చు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 122 సీట్లు గెలుచుకున్న పార్టీ లేదా కూటమి అధికారం చేపట్టనుంది. నవంబరు 14న ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా, అంతిమంగా ఓటరు తీర్పు ఎలా ఉందో ఆ రోజు తేలనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఏ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నేతలు మాత్రం కొట్టిపారేశారు. బీహార్ ఓటర్లు తమ వైపు ఉన్నారు, తమకే పట్టంకడతారని, నవంబర్ 14న తీర్పు చాలా స్పష్టంగా ఉండనుందని ఇండియా కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 18న బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నామని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై ప్రశాంత్ కిశోర్ తనదైన శైలిలో స్పందిస్తూ, మార్పు కోసమే తాము ప్రయత్నించాం, తమ పార్టీ ఈ ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.



మంగళవారం థింపూలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న భూటాన్ ప్రధాని త్సెరింగ్ తొబ్గే

# వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

>> మేరకు సుబ్బారెడ్డిని విచారణ చేయనున్నారు. కల్తీనెయ్యి బాగోతంలో పలురకాల వాదనలు వినిపించిన టిటిడి గత పాలకమండలి, అధికారులు ఇప్పుడు సిట్ ఆధారాలతో ప్రశ్నిస్తుండటంతో కేసు విచారణ కీలక మలుపుతిరిగింది. ఈ కేసులో సిట్ ఎదుటకు సుబ్బారెడ్డి వస్తుండటంతో శనివారం ఏం జరగనుందనేది మాత్రం ఇప్పటికే అర్థమైపోయింది. ఇదే సమయంలో మంగళవారం మాజీ ఇఒ ధర్మారెడ్డినుండి సేకరించిన కొన్ని వివరాలతో సుబ్బారెడ్డి అరెస్ట్ తప్పదనేది రాజకీయవర్గాల్లో చర్చ మొదలైంది. కల్తీనెయ్యి సరఫరా చేయడం వెనుక భారీ కుట్రదాగివుందని, భారీగా ముడుపులు ముట్టాయనే ఆధారాల వివరాలను సిట్ గుర్తించింది. 2022లో వైవినే కీలకమనేది దాదాపు సిట్ ఖరారుచేసింది. కల్తీనెయ్యి పాపానికి పాత్రధారులను కటకటాల్లోకి పంపిన సిట్ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి సిద్ధం చేసుకున్న నివేదికల మేరకు చివరగా సుబ్బారెడ్డిని విచారణకు పిలవడం కొంత ఉత్కంఠత రేపుతోంది. ఇప్పటికే సుబ్బారెడ్డి బ్యాంకు లావాదేవీలను సిట్ సేకరించింది. కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో అసలు సూత్రధారులైన టిటిడిపెద్దల అవినీతి గుట్టు రట్టయ్యేసమయం సమీపించింది.

# స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

>> లిస్టును తప్పించే క్రమంలో ఆదే రహదారిపై వెళుతున్న మరో రెండు స్కూటర్లను ఢీ కొట్టింది. అతి వేగంగా రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్ముతున్న మంజుల, పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతున్న మాలకొండయ్య పైకి దూసుకెళ్లింది. వారిద్దరితో పాటు అక్కడే కంకులను కొనుగోలు చేసేందుకు నిలబడి ఉన్న స్టోన్ హౌస్ పేట ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఉద్యోగి అనిల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో స్కూటర్‌పై వెళ్తున్న నగరంలోని సిరి గార్డెన్స్ ప్రాంతానికి చెందిన తండ్రి కొడుకులు షేక్ కాజా నజీమ్ మొహిదీన్ (70), షేక్ ముజాహిద్ అలీ (35), మరో బైక్‌పై వెళుతున్న అదే ప్రాంతానికి చెందిన వై సురేష్ (35)లు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న కోటి అనే బైకర్‌కు కూడా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బైక్‌లు, ఒక టాటా ఏస్ ఆటో, చక్రాల బండి ధ్వంసమయ్యాయి.

**రోడ్డు క్రాస్ చేస్తున్న బైకర్ వల్లే ప్రమాదం?**

వెనక వచ్చే వాహనాలను పరిశీలించకుండా జాతీయ రహదారిపై జంక్షన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న కోటి అనే బైకర్ వలన ప్రమాదం చోటు చేసుకున్నట్లు, అదే సమయంలో అతివేగంతో వస్తున్న లారీ డ్రైవర్ బైకర్ను తప్పించే క్రమంలో మిగతా వారిపై విచక్షణ రహితంగా దూసుకెళ్లిపోవడంతో ఇంతటి విధ్వంసం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. రహదారి పక్కనే ఉన్న భారీ వృక్షం యొక్క కొమ్మలు విరిగిపోయాయి అంటే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఊహించవచ్చు. ప్రమాద విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకున్న డిటిసి డిఎస్పి గిరిధర్ పర్యవేక్షణలో నెల్లూరు నార్త్, సౌత్ ట్రాఫిక్ సిఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి, బాలాజీ నగర్, నవాబుపేట సిఐలు సాంబశివరావు, వేణుగోపాల్ రెడ్డిలు మృదుల కుటుంబీకులకు సమాచారం అందించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్‌ను పునరుద్ధ రించారు.

# వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం

>> చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని దీఎస్సీ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్ వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మొజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన వెయ్యికి పైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్లనిర్మాణం, పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షిస్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్ లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం" అని సీఎం తెలిపారు.

**ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డులు**

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి నగదు ప్రోత్సాహకాలను సీఎం అందించారు. మౌలానా ఆజాద్ జాతీయ పురస్కారం కింద రూ.2.5 లక్షల నగదును అవార్డు గ్రహీతకు అందించారు. అలాగే అబ్దుల్ హక్ అవార్డు కింద 1.25 లక్షలు, రైజింగ్ స్పోర్ట్స్ పర్సన్ విభాగంలో నలుగురికి లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని సిఎం అందించారు.

# భారీ పేలుడు

>> సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణ నష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వారం - వర్జ్యం

12-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
అష్టమి రా.11.03
ఆశ్లేష సా.6.40, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.11-8.51
దు.ఉ.11.29-12.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** మిత్రుల నుండి మీరు ఆశించిన సహాయమును పొందగలుగుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి.

**కర్కాటకం :** అనేకాంశాలు మీ ఊహలకు అనుకూలంగా ఉంటాయి. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** విజయబాటలో పయనిస్తున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య:** అన్నీ అనుకూలంగా ఉన్నా గతంలో మీరిచ్చిన మాట నిలుపుకోవటానికి అడ్డంకులు వస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల:** ఉన్నతాధికారుల వలన వచ్చే వేధింపులను లెక్క చేయరు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది. నిరుద్యోగుల శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కృషిలో, శ్రమలో లోపం లేనంత వరకు ఎవరికీ తలవంచనవసరం లేదని భావిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు కలిగినా అధిగమిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.రాజకీయ, కళా, పారి శ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** ధనమే అన్నిటికి మూలమన్న సత్యాన్ని గ్రహిస్తారు. దైవ చింతన కలిగి వుంటారు. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందు తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణా జిల్లాలో మరో ప్రమాదం

## నలుగురు మృతి

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందిన ఘటన మంగళవారం కృష్ణా జిల్లాలో జరిగింది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట సమీపంలో కారు అదుపు తప్పి జాతీయ రహదారిపై పైనుంచి సర్వీసు రోడ్డులోకి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడ, కుందేరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు కుందేరు, విజయవాడ వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో చింతయ్య (17), చాట్రగడ్డ రాకేష్‌బాబు(24) ప్రిన్స్‌బాబు(23), గోరిపర్తి బాపనయ్య(24)గా సంబంధిత అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ, నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సిఎం చంద్రబాబు నాయుడు శ్లాఘించారు.మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తన కార్యాలయంలోని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి సిఎం చంద్రబాబు అంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలను సిఎం చంద్రబాబు తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే విద్యారంగంలోనే అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు.

**మౌలానా ఆజాద్ దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషిచేశారు: మంత్రి నారా లోకేష్**

స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వినూత్న సంస్కరణల ద్వారా దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కీర్తించారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని స్మరించుకుంటూ మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# దక్షిణ మధ్య రైల్వే ఎస్‌డిజిఎంగా అశీష్ మెహోత్ర

**గుంతకల్లు రైల్వే, నవంబరు11, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే ఎస్‌డిజీఎంగా అశీష్ మెహోత్రను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం నార్దన్ రైల్వే జోన్‌లో పనిచేస్తున్న భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్ కు చెందిన అనీష్ మెహోత్ర, దక్షిణ మధ్య రైల్వే ఎస్ డి జీ ఎం గా నియమితులైన ఆయన జోనల్ రైల్వే అవినీతి నిరోధక శాఖ ముఖ్య అధికారిగా కూడా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

# సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబవుతోంది : మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 14,15 తేదీలలో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం ముస్తాబవుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. రహదారుల అభివృద్ధి,తీరప్రాంత సుందరీకరణ,కొత్త ల్యాండ్‌స్కేప్ పనులు అన్నీ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షించడానికి, చిరస్థాయి ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ మేరకు ఓ వీడియోను లోకేష్'ఎక్స్'లో పోస్టు చేశారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ స్టేషన్లు...5 కంట్రీ స్టేషన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. వివిధ దేశాల ప్రతినిధులు,పలు ప్రముఖ కంపెనీల సీఎక్స్‌వోలు,ఆర్థిక నిపుణులు అందులో పాల్గొననున్నారు. వివిధ దేశాల్లో వాణిజ్యానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. ప్రారంభ,ముగింపు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. వివిధ విభాగాలకు సంబంధించి 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వాటి ద్వారా సుమారు రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని అంచనా అన్నారు,

# ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తా

>> గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

పలు రాష్ట్రాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రి ప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, పెరవలికి చెందిన ఎమ్.రంగస్వామి మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. వైఎస్సార్సీ హయాంలో తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించడంతో పాటు కష్టాల్లో ఉన్న తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ రాణిగారితోటకు చెందిన షేక్ గుల్జార్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# మావోయిస్టుల ఎన్‌కౌంటర్

>> గాయి. కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది. ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది.అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్‌వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక (పువ్వర్తి)గ్రామంలో చత్తీస్‌గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు. ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్‌క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్న ఆయన అక్కడ అధికారులతో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు.అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

# 10 కోట్ల మంది

>> అభివృద్ధి శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా వచ్చానని, రైతు సేవకుడిగా వచ్చానని, వారి సేవ దైవ సేవగా భావిస్తానని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు గొప్ప ముందు చూపు గల వ్యక్తి అని, పవన్ కల్యాణ్ దృష్టి, నరేంద్ర మోడీ ఆలోచనా విధానం వలన ఈ ముగ్గురి ఆలోచనా విధానం గొప్ప సమ్మేళనంగా ఉందన్నారు. వెంగళాయపాలెం వంటి చెరువుకు దేశంలో ఇతర ప్రాంతాల్లో చేపడతామని చెప్పారు.

మహిళా స్వావలంబనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలని సూచించారు. వివిధ కార్యక్రమాల క్రింద ఉత్పాదన పెంచే విధానం ఉందని, అందరూ మూడు పంటలు వేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. చిన్న సన్నకారు రైతుకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపడుతోందని, ఇతర పంటలపై దృష్టి మార్చే విధంగా అవగాహన కల్పించడం మంచి విషయం అన్నారు. అటువంటి పంటల ఉత్పాదకాలను ఎగుమతులు చేయుటకు సహకారం అందిస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మీ శివరాజ్ సింగ్ చౌహాన్ మామ అండగా ఉంటారని చెప్పారు. పెమ్మసాని చంద్ర శేఖర్ హిందీ, హిందీ ప్రాంత వాసులను ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రశంసించారు.

కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లెలు దేశ ప్రగతికి పట్టుగొమ్మలన్నారు. 25 శాతం వర్షంపై ఆధారపడిఉన్నాయి, వీటికోసం ప్రధానమంత్రి వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచించారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మన రాష్ట్రం ఒక భాగం కావాలని ఆలోచించారని చెప్పారు. ఈ పథకాలు బాగా అమలుచేసి ఆదర్శంగా నిలవాలని రాష్ట్రానికి తీసుకువస్తున్నామని తెలిపారు. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు 40శాతం యూరియా సరఫరా చేశారని తెలిపారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసి పట్టుకోకపోతే అనేక రకాలుగా నష్టపోతామన్నారు. ప్రధాన మంత్రి చక్కటి కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులను అందజేశారు.

ఆదివారం
సాహిత్య అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 10+4 వెల: 6.50



## బీహార్‌లో ఎన్డీయే హవా!

| వివిధ సంస్థల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు | | |
|---|---|---|
| ప్రజాపోల్ అనలిటిక్స్: | ఎన్‌డిఎ 186 | ఎంజిబి 50 |
| మ్యాట్రిక్స్ ఐఏఎన్ఎస్: | ఎన్‌డిఎ 147-167 | ఎంజిబి 70-90 |
| పీపుల్స్ ఇన్‌సైట్ : | ఎన్‌డిఎ 133-148 | ఎంజిబి 87-102 |
| జెవిసి పోల్ : | ఎన్‌డిఎ 135-150 | ఎంజిబి 88-10 |

**130-167 సీట్లు రావొచ్చని అంచనా**

**ఎగ్జిట్‌పోల్స్‌లో అధికశాతం అటువైపే**

**న్యూఢిల్లీ, నవంబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఏ కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రెండో విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 67.14శాతం నమోదు కాగా, కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76శాతం పోలింగ్ నమోదైంది. నవంబర్ 14న జరిగే ఓట్ల లెక్కింపు జరుగనున్న >>2

# వెంటనే 2622 కోట్లివ్వండి

**తుఫాన్ సాయం మంజూరు చేయాలని కేంద్ర బృందాన్ని కోరిన సిఎం చంద్రబాబు**

**కోత దశలో మాగాణి, మెట్ట పంటలకు తీవ్ర నష్టం**

**3109 గ్రామాల ప్రజలు అతలాకుతలం**

**రూ. 5217 కోట్ల పరిహారం కోరుతూ మధ్యంతర నివేదిక ఇచ్చాం: సిఎం**



మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన కేంద్ర బృందం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను అనుహ్యాంగా ఎపిని నష్టపరిచిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.కోతకు వచ్చే దశలో మాగాణి,మెట్ట పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వారందరిని కేంద్రం అత్యవసర సహకారాన్ని అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలో కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కలుసుకుంది. రాష్ట్రంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని కేంద్ర బృందం అంచనా వేసింది. కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను కేంద్ర బృందం సందర్శించింది.రూ.5,267 కోట్ల మేర తుపాను నష్టం వాటిల్లినట్టు కేంద్రానికి ఇప్పటికే ఓ మధ్యంతర నివేదిక రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. తక్షణ సాయంగా రూ.2,622 కోట్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అభ్యర్థించింది. రాష్ట్ర వ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుపాను, భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని ప్రభుత్వం నివేదికలో వెల్లడించింది. 9960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది.

తుపానుతో పాటు భారీ వర్షం కారణంగా 4566 ఇళ్లు దెబ్బతిన్నాయని స్పష్టం చేసింది 1.61 లక్షల హెక్టార్లలో పంటదెబ్బతిందని నివేదికలో ప్రభుత్వం వివరించింది. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్రానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది.4794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ >>2



## పాక్ కోర్టు వద్ద భారీ పేలుడు

**12 మంది మృతి, 20 మందికిపైగా గాయాలు**

**ఇస్లామాబాద్, నవంబరు 11:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులోకనీసం 12మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల >>2

# వేటాడి శిక్షిస్తాం




- ఢిల్లీ పేలుడు ఘటనలో ఏ ఒక్కరినీ వదలబోమన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- కేసు ఎన్ఐఏకు అప్పగింత
- కారు నడిపిన నిందితుని సోదరులు, తల్లి అరెస్టు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం: ఢిల్లీ సిఎం

**న్యూఢిల్లీ,నవంబరు 11:** అంతర్జాతీయంగా ఆందోళనకు గురిచేసిన ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు కేసులో ప్రాథమికనివేదికను కేంద్రానికి అందచేసారు. సంఘటన ప్రాంతంలో ఎన్ఐఎ, ఎన్ఎస్‌జి ఢిల్లీపోలీసులు ఇతర ఫోరెన్సిక్‌నిపుణులు చేపట్టినదర్యాప్తును క్రోడీకరించి నివేదికను హోం శాఖకు అందచేసారు. ఉగ్రదాడిగానే నిర్ధారించారు. ముందురోజు 2900 కిలోల ఐఇడి సామగ్రిని స్వాధీనంచేసుకున్న భద్రతా బలగాలు ఉగ్రనెట్‌వర్క్ బలపడుతోందన్న ఇంటెలిజెన్స్ నివేదికలు ఆధారంగానే అప్రమత్తం అయిన దశలో ఈ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఆత్మాహుతి దాడిగానే పరిగణిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు తమ నివేదికలో పొందుపరిచారు.అలాగే నిందితులు ఈ పేలుడు సామగ్రిని తీసుకెళుతుండగా ఆకస్మికంగా జరిగినదిగా ముందు అనుమానించారు. పేలుడు సామగ్రి భారీ ఎత్తున పట్టుబడటంతో మిలిటెంట్లు తమవద్ద ఉన్న సామగ్రిని మరోప్రాంతానికి తరలించేక్రమంలోనే ఈపేలుడు జరిగిందని నిర్ధారించారు. సమగ్రదర్యాప్తుకోసం ఎన్ఐఎకు అప్పగించడంతో మొత్తం బృందాలు రంగంలోకి దిగాయి. ఇదిలా ఉంటే మంగళవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనితో 12 మంది మృతులు 25 మందికిపైగా గాయపడినట్లు ఏజెన్సీలు తమ నివేదికలో తెలిపాయి. దీనికితోడు దర్యాప్తుచేపట్టిన ఏజెన్సీలతో హోంమంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. కర్తవ్యభవన్‌లోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో ఈసమావేశం జరిగింది. ఢిల్లీకమిషనర్ సతీష్ గోల్చా, ఎన్ఐఎ డైరెక్టర్‌జనరల్ సదానంద్ వసంత్, జమ్ముకాశ్మీర్ డిజిపి నళిన్‌ప్రభాత్ వర్చువల్‌గా హాజరుకాగా ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తన్‌కుమార్, ఎన్ఎస్‌జి డైరెక్టర్ జనరల్లు, ఫోరెన్సిక్ ఉన్నతాధికారులు, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్, ఈ సమీక్షకు హాజరయ్యారు. అంతేకాకుండా ఈసందర్భంగా సేకరించిన సిసిటివి ఫుటేజినికూడా సమీక్షలో వీక్షించి పార్కింగ్ ఏరియా ప్రాంతాన్ని మొత్తం తనిఖీ చేసారు. అయితే కారులో ఉన్నది ఒక్కడేనని భావిస్తున్నారు. ఆతడిని ఆత్మాహుతి దాడిగానే పరిగణించాల్సి ఉంటుందని హోంమంత్రికి వివరించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమీక్ష అనంతరం ఈ పేలుడు కేసును ఎన్ఐఎ దర్యాప్తునకు ఆదేశించినట్లు హోంమంత్రి ప్రకటించారు.

**పేలుడు వెనుక ప్రతి ఒక్కర్ని వేటాడతాం...అమిత్‌షా**

సుదీర్ఘ సమీక్ష జరిగిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ పేలుడు ఘటన వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ వేటాడాలని హోంమంత్రి ఆదేశించారు. ఢిల్లీతోపాటు సరిహద్దు రాష్ట్రాలు, ఉగ్రకదలికలున్న రాష్ట్రాల్లో భద్రతపై హోంమంత్రి రెండు పర్యాయాలు సమీక్షనిర్వహించారు. ఈ ఘటనలోప్రమేయం ఉన్న ఏఒక్కరినీ ఉపేక్షించేది లేదని, అందరిపైనా ఉక్కుపాదంమోపుతామని అమిత్‌షా వెల్లడించారు. ఎర్రకోట పేలుళ్లకేసు దర్యాప్తును వేగవంతంచేసిన చర్యల్లోభాగంగా పోలీసులు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసారు.



మంగళవారం గుంటూరులో గ్రామీణాభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులు అందజేస్తున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, చిత్రంలో కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

## లక్‌పతి దీదీలుగా 10 కోట్ల మంది

**మహిళా స్వావలంబనకు మరిన్ని కార్యక్రమాలు**

**యేడాదికి కనీసం లక్ష ఆదాయం వచ్చేలా చర్యలు**

**వాటర్‌షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సులో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

**గుంటూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో 10 కోట్ల మందిని లక్‌పతి దీదీలుగా మార్చటానికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఏడాది లక్ష రూపాయల ఆదాయం కనీసం రావాలని, ప్రస్తుతం రెండు, మూడు కోట్లుగా ఉన్న లక్‌పతి దీదీల సంఖ్య పెంచటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వాటర్ షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సు రెండవ రోజు గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో మంగళవారం జరిగింది. ఈ జాతీయ సదస్సులో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ >>2

## కల్తీ నెయ్యి బాగోతం.. వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

**15న విచారణకు వస్తానని వెల్లడి**



వైవి సుబ్బారెడ్డి

**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో ప్రధాన సూత్రధారుల్లో ఒకరైన మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని విచారణ చేయడానికి సిబిఐ సిట్ సిద్ధమైంది. ఈ మేరకు ఆయనను సోమవారం నోటీసులు ఇచ్చిన సిట్‌బృందం 13వతేదీ గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. అయితే తాను 15వతేదీ శని వారం హాజరవుతానని సిట్‌కు సమాధాన మిచ్చినట్లు తెలిసింది. ఇప్పుడు పాత్రధారులైన సరఫరాదారులు, వైవి పిఏ చిన్నఅప్పన్న, అజయ్ కుమార్‌ల రిమాండ్ రిపోర్టుల్లో ఆధారాల >>2



మంగళవారం మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తా

**రూ. 200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ**

**మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సిఎం చంద్రబాబు**

**ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం**

**విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** మైనారిటీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. భారత రత్న మోలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితోవిద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీపెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్‌లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్ కట్టి అక్కడి నుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టిడిపిదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలా మంది ముస్లింలు లబ్ధి పొందారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత**

"2025-26 బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు >>2

## ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తా

**గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన వారందరికీ న్యాయం చేస్తాం**

**తొలగించిన పెన్షన్‌లు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తాం**

**72వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్**



మంగళవారం చెన్నూరికి చెందిన దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందించిన మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సమస్యలన్నింటి పరిష్కరించే దిశలో నిరంతరం ప్రభుత్వం కార్యచరణ నిర్వహిస్తుందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ప్రజా దర్బార్‌లో ప్రజలనుంచి వచ్చే ప్రతి అర్జీని తాను స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు.సంబంధిత అంశం పరిష్కారమయి లబ్దిదారు సంతృప్తి చెందితేనే తనకు సంతోషం అన్నారు.గత ప్రభుత్వంలో పలువురు లబ్దిదారులకు ఎంతో కష్టం కలిగించారని,వారందరికి తాము న్యాయం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యానికి,దాష్టికాలకు గురయిన టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరులకు జరిగిన అన్యాయానికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలుపరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. టిడిపి సానుభూతిపరుడిననే కక్షతో వైఎస్సార్సీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు >>2

## మరో ఆరుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

**చత్తీస్‌గఢ్‌లో కొనసాగతున్న కాల్పులు**

**చర్ల,నవంబర్ 11, ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విస్తృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది.నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురిమధ్య కాల్పులు జరి >>2



ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ

## స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

**చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై నెల్లూరు వద్ద ఘోర ప్రమాదం**

**ముగ్గురు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు**

**నెల్లూరు క్రైమ్, నవంబరు 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగర శివార్లలో చెన్నై కోలకతా 45వ నెంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనంతో పాటు సేకరించిన సమాచారం మేరకు చెన్నై వైపు నుండి కావలి వైపుగా వెళుతున్న చేపల కంటైనర్ లారీ నెల్లూరు ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు క్రాస్‌చేస్తున్న ఒక మోటార్ సైకి >>2

**కృష్ణా జిల్లాలో మరో ప్రమాదం : నలుగురు మృతి** 2లో

వార్త

ప్రస్తుతమున్న అవకాశాన్ని వాడుకోలేని వారు, ఎన్ని అవకాశాలిచ్చినా ఏమీ చేయలేరు.

-యూరిపిడెస్

# ఉగ్రవాదానికి ఊపిరి పోస్తున్నదెవరు?

దేశంలో అరాచకం ప్రబలిపోయింది. అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. అనుకోని సంఘటనలు మరీను. పెరిగిన శాస్త్రవిజ్ఞానం, సాంకేతికత దుష్టుల చేతుల్లో పడింది. వారే వీటిని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు. డిటోనేటరు ఉపయోగించి ఢిల్లీలో ముష్కరులు కొందరు కారులో ఆత్మాహుతి పేలుడుకు రూపకల్పన చేశారు. ఢిల్లీలో ఎర్రకోట వద్ద ఒక్కసారిగా పేలిన కారు వలన పెద్ద విధ్వంసానికే ఒడికట్టారు. టెర్రరిస్టుల ఘాతుకమేనని తేలిపోయింది. వారు మాత్రమే ఇలాంటి దురాగతాలకు పూనుకుంటారు. తాము శత్రువుగా భావించిన దేశ ప్రజల చెడును కోరుకుంటారు. ఒకపక్క దేశ నిఘా వర్గాలు టెర్రరిస్టుల కుట్రలను భగ్నంచేసి వారి వల్ల కలిగే ఆగడాలను అరికడుతున్న వేళ ఢిల్లీ ప్రేలుడు దుర్ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ వద్ద సోమవారం సాయంత్రం కారులో విస్ఫోటం సంభవించగా 6 కార్లు, రెండు ఆటోలు పూర్తిగా ధ్వంసంకాగా 12మంది మృతిచెందారు. మరికొందరు ఢిల్లీ ఆసుపత్రులలో క్షతగాత్రులై చికిత్స పొందుతున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటనతో దేశమంతటా 'రెడ్ అలర్ట్' ప్రకటించారు. ఈ కుట్రకు పాత్రధారులెవరో, సూత్రధారులెవరో కనుక్కునేందుకు వారి తదుపరి దుశ్చర్యల ఆటకట్టించేందుకు ఢిల్లీ యుపి, హర్యానా, జమ్మూకాశ్మీర్, పంజాబ్, హైదరాబాద్, విజయవాడలలో హై అలర్ట్ ప్రకటించారు. లాల్‌ఖిలా మెట్రో స్టేషన్ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గరకు చేరుకున్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. డాక్టర్ ఉమర్ మహ్మద్ అనే వ్యక్తి కారులో పేలుడు పదార్థాలుంచి ఆత్మాహుతి దాడికి సిద్ధమైనట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ పేలుడు ఘటనను దేశద్రోహం ఉపా చట్టం కింద కేసు నమోదుచేశారు. ఢిల్లీ ఘటనకు డాక్టర్ ఉమర్‌ను కీలక సూత్రధారిగా ఎంచి ఎన్ఐఎ అరెస్టు చేసింది. పేలుడు కోసం అమ్మోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను ఉపయోగించినట్లు తేలింది. ఈ రసాయనిక ద్రావణం అత్యంత ప్రమాదకరమైనది. గతంలో లెబనాన్‌లో జరిగిన అతిపెద్ద పేలుడుకు ఓడలో ఉన్న అమ్మోనియం నైట్రేటే కారణం. పేలుడు తర్వాత హానికర విష పదార్థాలను విడుదల చేస్తుంది. ప్రాణాపాయకరమే. బీరుట్ నగరానికి ఆర్థికనష్టం కలిగించిన అతిపెద్ద దుస్సంఘటన అది. దాదాపు 200 మంది చనిపోయారు. వేలాది మంది క్షతగాత్రులయ్యారు. ఆనాటి దుర్ఘటన తాలూకు పథకాన్ని అర్థం చేసుకుని అదే తరహాలో ఢిల్లీ కారుబాంబ్ బ్లాస్ట్‌కు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. విధ్వంసకారుల ఆలోచనలు అంతకన్నా మంచి దారిలో ఉండే అవకాశం లేదు. కాగా ప్రజల్లో అప్రమత్తత తీసుకురావడం ద్వారా అధిక ప్రాణ, మాన, ఆస్తినష్టాలు లేకుండా చూసుకోగలం. కశ్మీర్‌లోని పహల్గాం సంఘటనలో నేరుగా యాత్రికులపై కాల్పులు జరిపిన దురాగతం తర్వాత ఉగ్రవాదులు ఉన్మాదం ఎలా ఉంటుందో తెలియచేసే ఘటనగా ఈ ప్రేలుడు భావించవచ్చు. ఆత్మాహుతి దాడిగా దర్యాప్తు బృందాలు చెబుతున్నా ఉగ్రవాదానికి పరాకాష్టగా కారు పార్కింగ్‌లో రిమోట్‌తో పేల్చిఉంటారని కూడా అనుమానిస్తున్నారు. దేశంలోని ప్రధాన నగరాలన్నీ ప్రస్తుత దర్యాప్తు బృందాల నిఘా పరిశీలనలో ఉన్నారు. హైదరాబాద్‌లో కూడా ఉగ్రవాదుల మూలాలు లేదా వారి కన్నుసన్నల్లో పనిచేసే స్లీపర్ సెల్స్ ఉంటాయని గత అనుభవాలు చెబుతున్నందున హైదరాబాద్‌లో అనుమానితుల ఇండ్లల్లో పరిసర ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో జల్లెడపడ్తున్నారు. భూటాన్ వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీ ఉగ్రకుట్ర మూలాలు కనిపెట్టామని బాధాతప్త హృదయంతో చెప్పారు. ఢిల్లీకి సమీపంలోని ఫరీదాబాద్‌లో 9 మంది ఉగ్రవాదుల్ని 2900 కిలోల బాంబు తయారీ పదార్థాలను పట్టుకున్నరోజునే ఇలాంటి దుస్సంఘటన జరగడంతో 'ఉగ్ర'కుట్ర తాలూకు సమాచారాన్ని దర్యాప్తు సంస్థలు విశ్లేషిస్తున్నాయి. ఈ భారీ కుట్రకు కారకులై ఉంటారన్న అనుమానితులైన వారిని 3 రాష్ట్రాల్లో 8 మంది ఉగ్రవాదుల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే మరో విధమైన కుట్రలు కూడా బయటపడ్డాయి. ఉగ్ర లింకులున్నవారంతా డాక్టర్లే కావడం విచారకరం. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అహ్మద్ సయ్యద్ మొహియుద్దీన్ ఇంట్లోనే 'రెసిన్' అనే విషపదార్థాన్ని తయారు చేస్తున్నక్రమంలో పట్టుకున్నారు. మంచినీటి ట్యాంకుల్లో ప్రసాదాల్లో ఈ విషపదార్థాన్ని కలిపి భారీ సంఖ్యలో మనుషుల్ని చంపే పన్నాగంగా పోలీసులకు ప్రాథమిక సమాచారం లభించింది. తాజా పరిస్థితులను బట్టి ఉన్న విద్యావంతుల్లో కొందరు ఉగ్రవాదానికి ప్రోత్సాహకాలుగా బయటికొస్తున్నారు. ఈవిషయం తలుచుకోవడానికి విస్మయం కలిగిస్తోంది. ఒక చోట అత్యంత భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ మరో చోట జరుగకూడదని ఘోరం జరిగిపోయింది. ఇలా ఉగ్రవాదంవైపు ఉన్నత విద్యావంతుల్ని మరలించడమే కాదు. వారే క్రియాశీలకంగా ఉండేట్లు భారత్‌పట్ల శత్రుత్వాన్ని నూరిపోయడంలో ఉగ్రవాద సంస్థలు ఎంతకైనా తెగిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలా భారత్‌లో దొరికిన ఉగ్రవాదులు విద్యాసంస్థలకు ధాతృత్వ సంస్థలనుంచి నిధుల కోసం కృషి చేయడం కొత్త కోణంగా ఆవిష్కృతమైంది. వీరికి పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయో దర్యాప్తు సంస్థలు తేల్చిచెప్పాలి. ఇరు దాయాది దేశాల మధ్య పోరు తప్పించుకోలేక పాలకులే పరోక్షంగా చిచ్చుపెట్టడం క్షమించరానిది.

నలుగురు రావడం ఆరంభం, నలుగురు సఖ్యతగా కలవడం అభివృద్ధి, నలుగురు కలిసి పనిచేయడం విజయం.

జి. ఇలియట్

నైతిక విలువలు విడిచిపెట్టి పూజచేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా, అది భక్తి కాదు రాక్షసభక్తి. కనుకనే రావణాదులు నాశనమయ్యారు.

బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



## ఢిల్లీలో పేలుళ్లు అమానుషం

దేశ రాజధాని ఢిల్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. ఎర్రకోట సమీపంలో పార్క్ చేసిన రెండుకార్లలో వరుస పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 9మంది మృతి చెందారు అనేక మంది గాయపడ్డారు పేలుడు ధాటికి పలువురి శరీరాలు ఛిద్రమయ్యాయి. దీంతో ఆప్రాంతంలో భీతావహ దృశ్యాలు అక్కడివారిని కలిచివేశాయి. మరోపక్క మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని పోలీసు ఉన్నతాధికారులు అంటున్నారు. ఢిల్లీ సహా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ఉగ్రవాదులు మరో మారు పంజా విసిరారు. మరోమారు ఇలాంటి ఘటనలుజరగకుండా జాగ్రత్త తీసుకోవాలి. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి దాడి ఘటనకు ప్రణాళిక వేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలి

పాఠశాలలో ఉన్న సంవత్సరానికి 220 పని దినాలలో ఒక్క రోజు కూడా పిల్లలకోసం లేదు. చాచా నెహ్రూ పుట్టిన రోజైననవంబర్ 14న బాలలదినోత్సవంగా జరుపుకుంటాం. కానీ ఆ రోజుకూడా పాఠాలు రోజూ లాగే చెప్పుకుంటూ ఉంటాం. కనీసం సంవత్సరంలో ఒక్క రోజు కూడా ఆటలు, పాటలు కోసం వినియోగించము. పిల్లలు ఉన్న పాఠశాలలో రకరకాల దినోత్సవాలపేరుతో పిల్లలు, పాఠశాల సమయం వృధాచేస్తాం. పిల్లలకు సృజనాత్మక అంశాలతో కూడిన ఎజండా విడుదల చేయాలి. అంతేకాకుండా ప్రతీ సంవత్సరం పిల్లల పండుగ కడు రమ్యంగా జరిగేటట్లు చూడాలి. దీనికోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలి. పిల్లలు పండుగ నాడు పిల్లలు నచ్చే మెచ్చే అంశాలనే అమలు పరచాలి.

- రాళ్లబండి సంగం నాయుడు, విజయనగరం

## మారుతున్న విలువలు

ఇటీవలికాలంలో పట్టణ ప్రాంతాల్లో 'లివింగ్ రిలేషన్‌షిప్' అనే ధోరణి వేగంగా విస్తరిస్తోంది. వివాహం చేసుకోకుండానే ప్రేమజంట కలిసి జీవించడం అనే ఈ విధానం పాశ్చాత్య ప్రభావంతో మన సమాజంలో స్థిరపడుతోంది. కొందరు దీన్నిస్వేచ్ఛా జీవనానికి ప్రతీకగాచూస్తే, మరికొందరుసాంప్రదాయ విలువలకువ్యతిరేకంగా భావిస్తున్నారు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ప్రజలతో ఉన్నవారికే నాయకత్వ పగ్గాలు

న్యూయార్క్ నగరానికి పిన్నవయస్కుడైన జోహ్రాన్ మందానీ ఎన్నిక కావడం చాలా కోణాల్లో శుభ సంకేతం. అంతే కాదు ఒక కొత్త చరిత్ర. వందేళ్ల తర్వాత అతి తక్కువ వయసులో ఎన్నికైన 34ఏళ్ల ఆయువకుడు ట్రంప్ విధానాలకు వ్యతిరేకం. దక్షిణాసియా మూలాలు, ఇంకా చెప్పాలంటే భారత మూలాలు కలిగి ఆ నగరంలో అత్యున్నత పదవికి ఎన్నికైన మొదటి వ్యక్తి. అక్కడి వాళ్లు ద్వేషించక పోయినా, అంతగా ఇష్టపడని మతానికి చెందినవ్యక్తి. సంపన్నులు, పెట్టుబడి దారులు శాసించే రాజకీయ రంగంలో నిలదొక్కుకున్న సాధారణ పౌరుడు. ఇన్ని విశేషాలతో గెలవడమేకాదు ఆయన ఎన్నికైతే ఫెడరల్ నిధుల్ని న్యూయార్క్ అందనివ్వనని ప్రస్తుత అధ్యక్షుడు, ప్రత్యర్థి పార్టీ పెద్ద, ట్రంప్ నేరుగా భయపెట్టినా ప్రజామోదం పొందిన నాయకుడు. ఆయన గెలుపుతో అమెరికా పౌరసమాజం ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పదనాన్ని మరోమారు చాటింది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## మితిమీరిపోతున్న వ్యక్తిగత దూషణలు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ముఖ్యమైన మూడు పార్టీలు అనగా రూలింగ్ కాంగ్రెసు, బి.జె.పి, బి.ఆర్.ఎస్. తీవ్రంగా తమ పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. గెలుపు తమదే అని ధీమాగా ప్రకటనలు చేసారు. తమస్తోమత కొలది ఓటర్లకు డబ్బు పంచారని కూడా వార్తలొచ్చాయి. ఈదేశంలో ఓటర్లను కొనకపోతే గెలుపు అసంభవమని అందరికి తెలిసిందే. ముఖ్యంగా ప్రజలను కలవరపరుస్తున్నదీ, అర్థంకానిది మరొకటున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారేమంటారంటే బిజెపి కిషన్‌రెడ్డి బిఆర్ఎస్ కెటిఆర్ బ్యాడ్ బ్రదర్స్ అని అంటే కెసిఆర్ గారు రేవంత్ రెడ్డిలు బ్యాడ్ బ్రదర్స్ అని కిషన్ రెడ్డి గారంటారు. ఇకపోతే హరీష్ రావు గారి ఉవాచ ఏమంటే రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి గారిది ఫెవికాల్ బంధమట.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం

ప్రస్తుతం ఉన్న డిగ్రీ, పీజీ సిలబస్‌లో కాలానికి అనుగుణమైన మార్పులు అత్యవసరమయ్యాయి. ఉద్యోగ మార్కెట్ పెద్దఎత్తున మారిపోయింది. పరిశ్రమలు నైపుణ్యాలు, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కోరుతున్నాయి. విద్యార్థి పుస్తక జ్ఞానంతోబయటకువస్తున్నాడు. ప్రభుత్వం ముందుగా పరిశ్రమ-విద్యా సంస్థల అనుసంధాన విధానాన్ని బలోపేతం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైల్వే సంస్కరణల ముసుగులో వ్యాపార ధోరణి!

*రిజర్వేషన్ పొందలేక రైలుబోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్‌లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ కేంద్రప్రభుత్వం గర్వంగా చెప్పుకునే 'అమృత్ కాలం'కి విరుద్ధమైన దృశ్యాలు. అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే, కానీ అవి సేవాధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్‌లు తగ్గించడం, ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం ఇవన్నీ ప్రజా సేవకుబదులు లాభదాయక వ్యాపారం వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తిరగదు. రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు ఇనుపనాడి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరికీడుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి, లాభాల వైపు కాదు.*

అప్పన్న గొనప

భారత రైల్వేలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రాణాధారంగా శతాబ్దాలుగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న సంస్థ. ప్రతి రోజు సుమారు 2.3 కోట్ల మంది రైలు ద్వారా ప్రయాణం చేస్తారు. 1853లో ప్రారంభమైన ఈ వ్యవస్థ దేశ ఐక్యత, చౌకైన ప్రయాణం, గ్రామీణ ప్రగతి, కార్మిక జీవనాధారం వంటి అనేక రంగాలకు మూలస్తంభంగా నిలిచింది. కానీ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 'సంస్కరణలు' రైల్వే వ్యవస్థను వాణిజ్యపరమైన దిశలో మలుస్తూ, సామాన్య ప్రజల సేవల నుండి దూరం చేస్తున్నాయన్న అభిప్రాయం పెరుగుతోంది. 'సంస్కరణ' అనే పదం ఆచరణలో సాంకేతికత, సమర్థత, పారదర్శకతను సూచించాలి. కానీ భారత రైల్వేల్లో ఆ పదం ప్రస్తుతం 'ప్రైవేటీకరణ'కు సమానార్థకమైపోయింది. ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ ఆత్మను దెబ్బతీస్తూ, రైల్వే వ్యవస్థను కార్పొరేట్ దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిర్ణయాలు చూపుతున్నాయి. టికెట్ ధరల పెరుగుదల, సాధారణ స్లీపర్ కోచ్‌ల సంఖ్య తగ్గించడం, రిజర్వేషన్ సౌకర్యాల కఠినతరం, ప్రైవేట్ భాగస్వామ్యాల విస్తరణ ఇవన్నీ సాధారణ ప్రజలకు ప్రతికూలంగా మారాయి. గత 10ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2014లో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ ట్రైన్‌లలో స్లీపర్ కోచ్‌ల సంఖ్య సుమారు 47,000 ఉండగా, 2024నాటికి అది 38,000కు తగ్గింది. అదే సమయంలో ఎయిర్‌కండిషన్ (ఏసి) కోచ్‌ల సంఖ్య 19,000 నుండి 32,000కు పెరిగింది. అంటే సామాన్యుడు ఉపయోగించే స్లీపర్ సీట్లు 20శాతం తగ్గి, ధనవంతులకు అనువైన ఏసి సీట్లు 68 శాతం పెరిగాయి. వందే భారత్, తేజస్, బుల్లెట్ ట్రైన్ వంటి లగ్జరీ ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం ఈ మార్పుకు కారణమైంది. ఇది 'సబ్కా సాత్ సబ్కా వికాస్' అనే నినాదానికి విరుద్ధంగా ఉంది. రైల్వే బడ్జెట్ 2017లో సాధారణ బడ్జెట్‌లో విలీనం చేయడం కూడా పారదర్శకతను దెబ్బతీసింది. అప్పటి నుండి రైల్వే ఆదాయం, ఖర్చులు, సామాజిక సేవా రాయితీలపై స్వతంత్ర చర్చలు జరగడం తగ్గిపోయాయి. కంప్ట్రోలర్ ఆడిటర్ అండ్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం, ప్యాసింజర్ సేవల నుండి వచ్చేఆదాయం మొత్తం రైల్వేరాబడిలో 2014లో 43శాతం ఉండగా, 2023లో అది 29శాతానికి పడిపోయింది. ఫ్రైట్ (సరకు రవాణా) ఆదాయం 63శాతానికి పెరిగింది. అంటే రైల్వేలు ప్రజా రవాణా కంటే వాణిజ్య రవాణాపైనే దృష్టి పెట్టాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్టేషన్ రీ డెవలప్‌మెంట్' 'రైల్‌పీఎస్‌యూ మోనిటైజేషన్', ప్రైవేట్ ట్రైన్ ఆపరేటర్ స్కీమ్' వంటి సంస్కరణలు ప్రజా సేవల కంటే ఆదాయ వనరుల పెంపుపై ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నాయి. సుమారు 150 ట్రైన్‌రూట్లు ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వాలన్న ప్రణాళిక ఉండగా, వాటి టికెట్ ధరలు ప్రస్తుత సాధారణ రేట్లకంటే 25-35 శాతం ఎక్కువగా ఉండేఅవకాశం ఉంది. ఇక స్లీపర్ కోచ్‌ల తగ్గింపు వల్ల గ్రామీణ మధ్యతరగతి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐఆర్‌సిటిసి డేటా ప్రకారం, 2023-24 సంవత్సరంలో రిజర్వేషన్ వేటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికుల సంఖ్య 4.2 కోట్లకు చేరింది. ఈసంఖ్య 2015లో 2.8కోట్లుగా ఉండేది. అంటే సీట్లు తగ్గి, డిమాండ్ పెరిగిపోయింది. పేద ప్రజలు



తక్కువ ధరలో ప్రయాణించే అవకాశం కోల్పోతున్నారు. డైనమిక్ ప్రైసింగ్ విధానం(విమాన టికెట్‌ల తరహా చార్జీలు) కూడా సాధారణ ప్రజల భారం పెంచుతోంది. ఒకే రైలులో ఒకే కోచ్‌కి భిన్నమైన ధరలు వసూలు చేయడం వల్ల పేద ప్రయాణికులు వెనక్కు తగ్గుతున్నారు. సీనియర్ సిటిజన్, విద్యార్థులు, రోగులు వంటి వర్గాలకు ఇచ్చే కన్సెషన్‌లు కూడా 2020తర్వాత నిలిపివేయబడ్డాయి. గణాంకాల ప్రకారం, 2019లో 11.5 కోట్లమంది కన్సెషన్ పొందగా, 2023లో అది2.3కోట్లకు పడిపోయింది. మరోవైపు, ఉద్యోగ నియామకాల తగ్గింపు కూడా గమనార్హం. 2015లో రైల్వేలో 15.3 లక్షల మంది పనిచేస్తుండగా, 2024లో అది 12.5 లక్షలకు తగ్గింది. సుమారు 3లక్షల ఉద్యోగాలు 'నాన్‌క్రిటికల్' పేరుతో రద్దుఅయ్యాయి. స్థానంలో అవుట్‌సోర్సింగ్ పెరిగింది. ఈ చర్యలు భద్రతా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. 2023లో రైల్వే ప్రమాదాలసంఖ్య 275 కాగా, 2014లో అది160 మాత్రమే. అంటే భద్రతా అంశాలు సాంకేతిక సంస్కరణల వెనుక మరిచిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న 'వందే భారత్' ప్రాజెక్ట్‌లు దేశవ్యాప్తంగా 100రైళ్లు నడుస్తు న్నాయి. కానీ వీటిలో ప్రయాణించే వారిలో 90శాతం మంది మధ్యతరగతికి పై బడినవారు. సాధారణ స్లీపర్ ప్రయాణి కులు వీటికి దూరంగా ఉన్నారు. ఆ రైళ్ల టికెట్ ధరలు సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లకంటే సగటున 60శాతం ఎక్కువగా ఉన్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం, సికిందరాబాద్ నుండి విశాఖపట్నం వందే భారత్ సీటు ధర రూ.1640 ఉండగా, అదే మార్గంలోని సాధారణ రైలు స్లీపర్ టికెట్ రూ.460 మాత్రమే. ఈ వ్యత్యాసం కేంద్ర ప్రభుత్వ రైల్వే విధానదిశను స్పష్టంగా తెలియజేస్తుంది. ప్రభుత్వం 'సంస్కరణలు' పేరుతో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సామాన్యుడు రైలు ప్రయాణం నుండి క్రమంగా దూరమవుతున్నాడు. నేషనల్ సాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) 2023 గణాంకాల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల 62శాతం ప్రజలు రైల్వేబదులు బస్సులు లేదా ఇతర వాహనాలను ఎంచుకుంటున్నారు. 2014లో ఆ సంఖ్య 41 శాతం మాత్రమే. కారణాలు -టికెట్ ధరలు, సీట్లులభించకపోవడం, ఆన్‌లైన్ సాంకేతిక అడ్డంకులు, సౌకర్యాల లేమి. భద్రత పరంగాకూడా పరిస్థితి ఆందోళనకరం. సిగ్నల్ మానిటరింగ్, పాయింట్ మెషిన్ మెయింటెనెన్స్ వంటి విభాగాల్లో సిబ్బంది తగ్గిపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ, ప్రైవేట్ కంపెనీ లకు మెయింటెనెన్స్ కాంట్రాక్టులు ఇవ్వడం భద్రతా ప్రమాణాలను మరింత ప్రమాదంలో పడేస్తోంది. ఇక స్టేషన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల పేరుతో ప్రధాన నగరాల్లోని రైల్వే భూములను వాణిజ్య అవసరాల కోసం కేటాయించడం జరుగుతోంది. న్యూఢిల్లీ, ముంబై, లక్నో వంటి నగరాల్లో రైల్వే భూముల విలువ రూ.2.3 లక్షల కోట్లుగా అంచనా వేయబడగా, వాటిలో పెద్దభాగం కార్పొరేట్ ఒప్పందాలకు కేటాయించబడింది. ఈ విధమైన సంస్కరణలు రైల్వేలను ప్రజా సేవారంగం నుండి 'రెవెన్యూ జనరేటింగ్ కార్పొరేట్ మోడల్'’గా మార్చుతున్నాయి. ఇన్ని మార్పుల మధ్య సామాన్యుడు ఎదుర్కొంటున్న దైనందిన ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. రిజర్వేషన్ పొందలేక రైలుబోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్‌లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ కేంద్రప్రభుత్వం గర్వంగా చెప్పుకునే 'అమృత్ కాలం'కి విరుద్ధమైన దృశ్యాలు. అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే, కానీ అవి సేవాధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్‌లు తగ్గించడం, ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం ఇవన్నీ ప్రజా సేవకుబదులు లాభదాయక వ్యాపారం వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తిరగదు. రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు ఇనుప నాడి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరికీడుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి, లాభాల వైపు కాదు. •

# వీధి కుక్కల నియంత్రణలో నెదర్లాండ్స్ ఆదర్శం

బసవరాజు నరేందర్ రావు

ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 20 కోట్ల వీధి కుక్కలున్నట్టు తెలుస్తున్నది. వీటివల్ల సంక్రమించే ప్రమాదకరమైన రేబీస్ వ్యాధి ప్రతియేటా వేలాది మందిని బలికొంటున్నది. అందువల్ల వీధి కుక్కల నియంత్రణ పలుదేశాలకొక ప్రధాన సమస్యగా పరిణమించింది. ప్రపంచంలోని దేశాలన్నీ పౌరులమీద వీధికుక్కల దాడులతో తల్లడిల్లుతన్నా , ఒక్క దేశంలో మాత్రం వీధుల్లో వీధికుక్కలు కనిపించవు. అందువల్ల కుక్కకాటు బాధితులు ఆ దేశంలో మచ్చుకయినా కనిపించరు. దీనివల్ల వీధికుక్కల సంపూర్ణ నియంత్రణలో విజయం సాధించిన తొలిదేశంగా గుర్తించబడిందా దేశం. ఆ దేశమే యూరప్‌లోని నెదర్లాండ్. అయితే ఈవిజయం ఆ దేశంలో ఒక్క రోజులో రాలేదు. దశాబ్దాలుగా ఆదేశ ప్రభుత్వాల కృషి ఈ విజయం వెనుక దాగివుంది. అంతేకాదు ఆదేశ జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ కృషికి అండగా నిలిచారు. వాస్తవంగా 18, 19 శతాబ్దాల్లో నెదర్లాండ్ సంపన్న కుటుంబాల్లో పెంపుడు కుక్కలని హోదాకు చిహ్నంగా భావించేవారు. అందువల్ల ప్రతి సంపన్న కుటుంబం కొన్ని కుక్కలని పెంచుకొనేది. అయితే 19వ శతాబ్దంలో ఆ దేశంలో కుక్కల్లో రేబీస్ వ్యాధి ప్రబలింది. దీనితో భయపడ్డ కుక్కల యజమానులు అన్నేళ్ళుగా తాము అల్లారు ముద్దుగా పెంచుకొన్న పెంపుడు కుక్కలని వీధుల్లోకి తరిమారు.. ఈ కుక్కల్లో చనిపోయేవి చనిపోగా బ్రతికిన కుక్కలు తమ సంతతని వీధికుక్కలుగా విపరీతంగా పెంచుకొన్నాయి. ఒక ఆడకుక్క ఏడాదికి పది పిల్లలని సృష్టిస్తూ అయిదు సంవత్సరాల్లో తనకుటుంబాన్నిఅయిదువేలకు పెంచుతుంది. అందువల్ల సరైన ఒక విధానం, దానితోపాటే నిరంతర కృషి వుండాలని నెదర్లాండ్ ప్రభుత్వం భావించింది. దానికనుగుణంగా కార్యాచరణ కొనసాగింది. వివిధ వర్గాలనుండి సూచనలు సేకరించిన ప్రభుత్వం చివరగాఈ సిఎన్‌విఆర్ పద్ధతిని తన విధానంగా మార్చుకొంది. వివరంగా చెప్పాలంటే, మొట్టమొదట వీధి కుక్కలని పట్టుకొని సంరక్షణ గృహాలకు తరలిస్తారు, రెండవ దశలో శస్త్ర చికిత్స ద్వారా వాటికి కుటుంబ నియంత్రణ చేస్తారు. మూడవ దశలో వాటికి వ్యాధులు సోకకుండా టీకాలు ఇస్తారు. ఆ తరువాత వాటిని ఎక్కడినుండి తెచ్చారో అక్కడే వదిలి పెడతారు. ఈ విధానం పాటించడంతో నెదర్లాండ్‌లో వీధికుక్కల నియంత్రణ సంపూర్ణ విజయవంతమైంది. నెదర్లాండ్ విధానాన్ని పరిశీలించిన వివిధ దేశాలు తమ దేశాల్లో కూడా ఈ విధానాన్ని అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇక మన దేశ విషయానికొస్తే మన దేశంలో 1.53కోట్ల వీధి కుక్కలున్నాయని, వీటివల్ల సంక్రమించే రేబీస్‌తో20వేలమంది మరణిస్తున్నారని తెలుస్తున్నది. ప్రత్యేకంగా మన రాష్ట్రమ్లో 5.5 లక్షల వీధికుక్కలున్నట్టు,, వీటవల్ల రేబిస్ సోకిపదుల సంఖ్యల్లో పౌరులు మరణిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మనకేంద్ర ప్రభుత్వం ఈవిషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ వీధికుక్కల నియంత్రణకు తగు చర్యలని చేపట్టాల్సిన అవసరముంది. అంతేకాదు అవసరమని పిస్తే అమాత్యులతో కూడిన ఒక అధికారుల బృందాన్ని నెదర్లాండ్ పంపించి, ఆ ప్రభుత్వం అనుసరించిన విధానాలను పరిశీలించి, వాటిని మన దేశంలో అమలు పరిచి వీధి కుక్కలను నియంత్రించాల్సిన అవసరముంది. •

# 'న్యూ మల్టీ పోలార్ వరల్డ్' ఇక అసాధ్యమేనా?

సుంకవల్లి సత్తిరాజు

భారత్ పై అమెరికా వత్తిళ్లు పని చేస్తున్నాయా? అంటే కొన్నిసార్లు అవునని, మరికొన్ని సార్లు కాదనే సమాధానం మనకు లభిస్తుంది. అమెరికా భారత్‌పై ఇప్పటికే వాణిజ్య సుంకాలు పెంచి, వీసా నిబంధనలు కఠినతరం చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై విదేశాల్లోనే కాకుండా స్వదేశంలో కూడా తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నది. ఇటీవల యు.ఎస్‌లోని రాష్ట్రాల గవర్నర్ల ఎన్నికల్లోను, ఆర్థిక రాజధాని న్యూయార్క్ మేయర్ ఎన్నికలోను రిపబ్లికన్ పార్టీ చిత్తుగా ఓడిపోవడమే ఇందుకు నిదర్శనం. అయినా ట్రంప్ ధోరణిలో మార్పు రావడం లేదు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేయడానికి మరో పర్యాయం అవకాశం లేనందున తనకు ఇదే ఆఖరి అవకాశంగా భావించిన ట్రంప్ తన అహాన్నిబలంగా ప్రదర్శిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నాడు. ఇతర దేశాల వ్యవహారాల్లో తలదూర్చుతూ, యుద్ధ సమయాల్లో తనకు అనుకూలమైన దేశాలకు ఆర్థిక, ఆయుధ సహాయం చేస్తూ అమెరికా ఆర్థికంగా నష్టపోతున్న మాట వాస్తవం. రష్యా, ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి అప్పటి జోబైడెన్ నాయకత్వంలోని అమెరికా ప్రభుత్వమే కారణం. రష్యా సమగ్రతను, సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని రెచ్చగొట్టి, భారీగా ఆయుధాలను సరఫరా చేసి, ఆర్థిక సహాయం చేసి రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధాన్ని సుదీర్ఘ కాలం కొనసాగేలా చేసిన అమెరికా ప్రస్తుతం శాంతి ప్రవచనాలు వల్లించడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా బహు విచిత్రంగా ఉంది. రష్యా ఉక్రెయిన్ దేశాలు ఈ యుద్ధంలో అపారమైన ప్రాణనష్టం చవిచూస్తున్నాయి. వేలాది మంది పౌరులు, సైనికులు మరణించినట్టు కొన్ని నివేదికలు సూచిస్తున్నా లక్షలాది మంది పౌరులు, సైన్యం ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఊహించిన దానికంటే భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించిన దాఖలాలు కనబడుతున్నాయి. ఈ పాపం అమెరికాదే. అమెరికా జోక్యం లేకపోతే ఈ యుద్ధం ఎప్పుడో ముగిసిపోయేది. ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలనుకోవడం, అందుకు అమెరికా, నాటో దేశాలు వత్తాసు పలకడమే ఇంతటి విధ్వంసానికి కారణం. తన పొరుగునున్న ఉక్రెయిన్‌లోకి నాటోదేశాలు ప్రవేశిస్తే, అది రష్యా సమగ్రతకు, సార్వభౌమత్వానికి పెను ప్రమాదమన్న విషయం అమెరికా, ఉక్రెయిన్ దేశాలకు తెలియదా? ఇందుకు రష్యా అంగీకరించి మిన్నకుంటుందా? అందుకే రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగింది. అయితే రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా రష్యాతోసహా పలు ప్రపంచదేశాలు మొదట్లో భావించాయి. అయితే అమెరికా, నాటో దేశాల సహాయంతోనే ఉక్రెయిన్ ఇంతకాలం బలమైన ఆయుధ సంపత్తి గల రష్యాను ధీటుగా ఎదుర్కొంటున్నది. ఈయుద్ధాన్ని ట్రంప్ మొదటి నుండి వ్యతిరేకిస్తున్న మాట వాస్తవం. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ తాను అధికారంలోకి వస్తే యుద్ధాన్ని క్షణాల్లో ఆపేస్తానని ప్రకటించారు. అయితే ట్రంప్ వాగ్దానం ఇప్పటికీ ఆచరణకు నోచు



కోలేదు. రష్యా, ఉక్రెయిన్ దేశాలు పట్టువిడుపులు లేకుండా యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ విషయంలో ఉభయ దేశాలు ట్రంప్ మాటను పెడచెవిన పెట్టి మారణహోమం కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధానికి ఆజ్యం పోసిన అమెరికా ఇప్పుడు భారత్‌ను నిందిస్తూ, భారత్‌పై వాణిజ్య సుంకాలను భారీగా పెంచుతూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని హెచ్చరించడంలో హేతుబద్ధత లేదు. చైనా తర్వాత రష్యా చమురుకు భారత్ పెద్ద దిగుమతిదారుగా ఉంది. ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడినా, రష్యా భారత్‌కు తక్కువ ధరకే చమురును ఎగుమతి చేస్తున్నది. రష్యాతో భారత్‌కు చిరకాల వాణిజ్య, దౌత్యపరమైన సన్నిహిత సంబంధాలున్నాయి. రష్యాతోగల వ్యూహాత్మక రక్షణ, సాంకేతిక ఒప్పందాలు భారత్‌కు ఎంతగానో సాయపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ప్రదర్శించిన సైనిక, వైమానిక, సాంకేతిక వ్యూహాలకు పాక్ బెంబేలెత్తిపోయింది. పాక్‌కు అమెరికా సరఫరా చేసిన ఆయుధాలు కూడా ఎందుకూ కొరగాకుండా పోయాయి. పటిష్టమైన భారత్ రక్షణవ్యవస్థను చూసి అమెరికా కూడా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలోనే భారత్ రష్యాల మధ్య స్నేహసంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి అమెరికా కుట్రలు పన్నుతున్నది. ఈప్రయత్నాల్లో భాగమే భారత్‌పై సాగిస్తున్న ట్రేడ్‌వార్, వీసా ఆంక్షలు. కెనడా కూడా అమెరికా బాటలోనే పయనిస్తూ, భారతీయులకు స్టడీ పర్మిట్లను భారీగా తగ్గించింది. ఆస్ట్రేలియాలోకూడా భారతీయులకు వ్యతిరేకంగా ఇటీవల పెద్ద ర్యాలీ జరిగిన సంగతి విదితమే. అమెరికా వత్తిడికి తలొగ్గిమరికొన్ని దేశాలు భారత్ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించాలని చూస్తున్నా, భారత్‌తో వాటికున్న వాణిజ్య అవసరాల రీత్యా వెనకడుగు వేస్తున్నాయి. అయితే అమెరికా మాత్రం మాటల్లో భారత్‌ను గొప్ప దేశం, మిత్ర దేశం అంటూ ప్రశంసిస్తూనే భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నంలో భాగమే రష్యాతో భారత్‌కు గల సంబంధాలను దెబ్బతీయడం. రష్యా వద్ద చమురు కొనుగోలు చేయవద్దనే అమెరికా ప్రయత్నం ఫలిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలు భారత్ ఆయిల్ కంపెనీలు రష్యా నుండి క్రూడాయిల్ దిగుమతులను తగ్గించుకుంటున్నాయి. ఈ ఏడాది చివరికల్లా రష్యా నుండి భారత్ కు ఆయిల్ దిగుమతులు భారీగా తగ్గే అవకాశముంది. ఈ సంఘటనతో పాకిస్థాన్‌ను ఎదిరించినట్టుగా అగ్రరాజ్యమైన అమెరికాను భారత్ ఎదురించే సాహసం చేయబోదన్న వాస్తవం నిరూపితమైనది. అమెరికాతో గల సహజమైన మైత్రి, వాణిజ్య సంబంధాల దృష్ట్యా భారత్ ఏరికోరి ఇబ్బందులు కొనితెచ్చుకోలేదు. ఈ కారణంగానే అమెరికా పట్ల భారత్ గట్టిగా వ్యవహరించడం లేదన్నది వాస్తవం. ఇక 10 దేశాల సభ్యులతో కూడిన 'బ్రిక్స్ కూటమి'కూడా అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకురాలేదనే వాదన కూడా నిజమే. చైనా తన దేశ కరెన్సీ యువాన్ విలువ పెంచుకోవాలని, అమెరికా డాలర్ విలువను తగ్గించాలని ప్రయత్నిస్తున్నా భారత్ చైనాతోకలిసి ఈ సాహసం చేయబోదనే చెప్పాలి. అమెరికా జిడిపి (30.6 ట్రిలియన్ డాలర్లు)భారత్ జిడిపి (4.19ట్రిలియన్ డాలర్లు)తో పోల్చిచూస్తే సుమారు ఏడు రెట్లు అధికం. ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగినప్పటికీ2047వరకు అమెరికా ఆర్థిక వ్యవస్థను చేరుకోవడం భారత్‌కు అసాధ్యం. భారత్ కంటే అనేకవిషయాల్లో ముందంజలో ఉన్న అమెరికా ప్రస్తుతం పాక్‌తో అంటకాగుతూ భారత్‌ను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించడం హాస్యాస్పదం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగాపనిచేసే అమెరికా తన స్వప్రయోజనాల కోసం పాక్‌నుచేరదీయడం అత్యంత ప్రమాదకరం. ఇటీవల రష్యా, భారత్, చైనాలు అమెరికాకు ధీటుగా బలమైన ప్రత్యామ్నాయం కాగ లవన్న నమ్మకంఏర్పడినా, భారత్ చైనాలు ఒకరినొకరు విశ్వసించే పరిస్థితులు లేనందున ప్రపంచదేశాలు ఆశించే న్యూ మల్టీ పోలార్ వరల్డ్ ఒకమిథ్యగా మిగిలే అవకాశాలే అధికం. •

# 'ఉగ్ర'కార్యకలాపాలకు అడ్డాగా 'అల్‌ఫలా'



## ఢిల్లీ పేలుడుకు బాధ్యులుగా అనుమానిస్తున్న ముగ్గురు వైద్యులు ఆ వర్సిటీ వారే

### జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగం కమాండర్‌గా డాక్టర్ షహీన్ షహీద్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ కారు బాంబు పేలుడు తరువాత హరియాణాలోని ఫరీదా బాద్‌లో గల అల్‌ఫలా యూనివర్సిటీ పేరు మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కింది. కారు బాంబు పేలుడులో అనుమానితులుగా వున్న ముగ్గురు వైద్యులు (ఇ ందులో ఒకరు మహిళ వుంది) ఈ వర్సిటీలో వైద్యులుగా పనిచేస్తున్న వారు కావడం గమనార్హం. వీరిలో డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ ఉమర్ మ హమ్మద్‌లు కాశ్మీర్‌కు చెందిన వారు కాగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ యుపిలోని లక్నోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఈ యూని వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్ సమీపంలోని దౌజా గ్రామంలో రెండు గదులను అద్దెకు తీసుకుని అందులో ఐఈడీ బాంబుల తయా రీకి వాడే అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం 2950 కిలోలను నిలువ వుంచడం సంచలనం రేపింది. ఈ పేలుడు పదార్థంతో పాటు కొన్ని టై మర్లను, ఇంకొన్ని వస్తువులను ఢిల్లీ, హరియాణా పోలీసులు సోమవారం పట్టుకోవడం తెలిసిందే. ఇతనికి కాశ్మీర్‌కే చెందిన సహచర వైద్యుడు ఉమర్ మహమ్మద్ సహకరిస్తున్నట్లు తేలింది. వీరిద్దరికి తోడుగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ కూడా సహకరిస్తోందని పోలీసులు తేల్చారు. పాక్ కేం ద్రంగా పనిచేస్తున్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగానికి షహీన్ షహీద్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తి ంచారు. ఆపరేషన్ సింధూర్ తరువాత జైష్ ఏ మహమ్మద్ భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ కోసం మహిళలను రంగంలో దించుతున్నట్లు ప్ర కటించడం తెలిసిందే. ఇందులో ఆ సంస్థ అధినేత మసూద్ బంధువులు కూడా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే భారత్‌లో ఉగ్ర కార్యకలాపాలకు తొలిసారిగా ఒక మహిళను ఆ సంస్థ కమాండర్‌గా నియమించిందని పోలీసులు భావిస్తున్నాయి. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్‌లో వైద్యులతో పాటు వైద్య విద్యా ర్థులను, పారా మిలటరీ సిబ్బందిని ఉగ్రవాదు లుగా తయారు చేయడం కోసం జైష్ ఏ మహమ్మద్ నిర్ణీ త కాల వ్యవధిని నిర్ణయిం చుకుని పనిచేస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇందుకు జైష్ ఏ మహమ్మద్ ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్సి టీని అడ్డాగా మార్చుకుందని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు జైష్ ఏ మహ మ్మద్ కుట్రలు పన్నగా వాటిని భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. ఈ సందర్భంగానే తొలిసారిగా ఉగ్ర కుట్రలో వైద్యుల పాత్ర వెలుగు చూసింది. ఐఎస్ఐ ఉగ్ర వాదుల కుట్రలో ఇప్పటి వరకు వైద్యులు నేరుగా పాలుపంచుకున్న దాఖ లాలు లేక పోవడం గమనా ర్హం. తాజాగా వెలు గు చూసిన కుట్రలో ఒక మహిళా వైద్యురాలితో పాటు ముగ్గురు వైద్యులు వుండడం, వీరంతా ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్సిటీలో ఉద్యోగులు కావడంతో పోలీసులు, ఎన్ఐఎ అధికారులు అక్క డికి చేరుకుని అనుమానిత అధికారులను, వైద్యు లు, ఇతర సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించ సాగారు.

**పేలుడు జరిగిన కారు ఢిల్లీలో ఎక్కడెక్కడ తిరిగిందంటే:** ఇదిలావుండగా ఢిల్లీలో సం భవించిన కారు బాంబు పేలుడుకు కారణమైన ఐ 20 కారు సోమవారం నాడు ఎక్కడెక్కడ తిరిగిందనే దానిపై పోలీసు లు మంగళవారం వివరాలు విడుదల చేశారు. ఉదయ ం ఎనిమిది గంటలకు ఢిల్లీ శివార్లలోని బదర్పూర్ టోల్ బూత్ నుంచి ఢిల్లీలోకి ఎంట్రీ ఇచ్చి ంది. మధ్యా హ్నం 3.19 గంటలకు ఎర్రకోట పార్కింగ్ ఏరి యాలో వచ్చింది. సాయంత్రం 6.22 గంటల కు అక్కడి నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో కారులో కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన వైద్యుడు ఉమర్ నబీ వున్నట్లు పోలీ సులు అనుమానిస్తున్నారు. సాయంత్రం 6.52 గంట లకు మెట్రో స్టేషన్ సమీపంలో గల సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతూ భారీ శబ్దంతో పేలి పోయింది. ఈ పేలుడులో కారులో వున్న వ్యక్తితో పాటు మొత్తం 12 మంది మరణించారు. మృతుల్లో కారులో వున్న వ్యక్తి ఉమర్ నబీగా భావిస్తున్నారు. ఇతన్ని గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించా రు. కాగా ఈ కారు నంబర్‌ను హెచ్ఆర్ 26సిఈ 7674గా గుర్తించారు. కారు లో వున్న వ్యక్తి పేలుడు జరిగే వరకు అందులోనే వున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఈ కారు అనేక చేతులు మారిందని తేలింది. మొదట ఈ కారును హరియాణాలోని గురుగ్రాంకు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్ అనే వ్యక్తికి అమ్మాడు. దీని తరువాత అతను పంజాబ్‌లోని అంబాలకు చెందిన రషీద్ అనే వ్యక్తికి అమ్మగా అతను అమీర్‌కు అమ్మాడు. చివరగా కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన తారీక్ ఉమర్ చెంతకు ఈ కారుచేరింది. ఈ నేపథ్యంలో తారీక్, అమీర్, రషీద్‌లను పోలీసులు అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు.



# 41రోజుల షట్‌డౌన్‌కు తెర

## నిధుల బిల్లును ఆమోదించిన సెనేట్

### యుఎస్‌లో ఇక యధావిధిగా కార్యకలాపాలు

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతున్న సుదీర్ఘ ప్రభుత్వ షట్ డౌన్‌కు తెరపడనుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను, ఫెడరల్ ఏజెన్సీల కార్యకలా పాలను స్తంభింపజేసిన షట్‌డౌన్‌ను ముగించేం దుకు ఉద్దేశించిన కీలక నిధుల బిల్లును అమెరికా సెనేట్ ఆమోదించింది. ఈ బిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) ఆమోదం కోసం వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకంతో ఇది చట్టంగా మారుతుంది. ఈ చట్టంతో 2026 జనవరి వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు అనేక ప్రధాన ఏజెన్సీలకు పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్‌లు కూడా కేటాయించడం జరుగుతుంది. షట్‌డౌన్ కారణంగా తాత్కా లికంగా విధులకు దూరమైన వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరడంతో పాటు వారికి రావలసిన జీతభత్యాలు కూడా అందనున్నాయి. తుది ఓటింగ్‌లో సెనేట్ 60 ః40 ఓట్ల తేడాతో ఈ బిల్లును ఆమోదించింది. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో 8 మంది డెమొక్రాట్లు బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ప్రతిష్ఠం భన వీడింది. ఈ రాజీ ఒప్పందంలో భాగంగా డెమొక్రాట్లు డిమాండ్ చేస్తున్న ఆరోగ్య సంరక్షణ పన్ను ప్రయోజనాల పొడిగింపుపై డిసెంబర్ మధ్యలోగా ప్రత్యేక ఓటింగ్ నిర్వహిస్తామని రిపబ్లికన్లు హామీ ఇచ్చారు. అయితే, ఈ హామీ పట్ల డెమొక్రాటిక్ పార్టీలో కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ అంశాన్ని నేరుగా ఈ బిల్లులోనే చేర్చాలని వారు పట్టుబట్టారు. "ట్రంప్ ఆరోగ్య సంరక్షణ సంక్షోభం గురించి అమెరికా ప్రజలు ఇప్పుడు మేల్కొన్నారు. ఈ సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని మేము డిమాండ్ చేసినా, రిపబ్లికన్లు అంగుళం కూడా కదలలేదు. అందుకే అమెరికా ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్క రించడంలో విఫలమైన ఈ రిపబ్లికన్ బిల్లుకు నేను మద్దతివ్వలేను" అని సెనేట్ మైనారిటీ లీడర్ చక్ షుమర్ ఓటింగ్‌కు ముందు వ్యాఖ్యా నించారు. మరోవైపు హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ ఇప్పటికే చట్టసభ సభ్యులను వాషింగ్టన్‌కు తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ఈ వారం చివర్లో బిల్లుపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. హౌస్‌లో ఆమోదం లభించిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ దీనిపై సంతకం చేస్తారని రిపబ్లికన్ నేతలు తెలిపారు. యూఎస్ చరిత్రలోనే అత్యంత సుదీ ర్ఘమైన ఈషట్‌డౌన్ కారణంగా ఫెడరల్ సేవలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు విమాన ప్రయాణాలు, ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడిన విషయం తెలిసిందే.

# మహిళా రిజర్వేషన్ చట్టం అమలు

## కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం-2023 అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు తాజాగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలుపై తమ అభిప్రాయం తెలియజేయాలని ధర్మాసనం ఆదేశించింది మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బివి నాగరత్న, ఆర్.మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దేశంలో మహి ళలు అతిపెద్ద మైనారిటీ అని ద్విసభ్య ధర్మా సనం వ్యాఖ్యానించింది. త్వరలో నిర్వహించే డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా, 2023 మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాకూర్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శోభాగుప్త వాదనలు వినిపించారు.

# స్థానికంలోనూ ఎంవిఎ కూటమి సమష్టిపోటీ

## ఎంఎన్ఎస్‌తో అవగాహన చర్చకు రాలేదు


### సమన్వయకమిటీ నేతలు వెల్లడి

**ముంబయి, నవంబరు 11:** మహారాష్ట్రలోని స్థానిక సంస్థల్లో ఎన్నికలకుగాను శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌పార్టీ, థాకరే శివసేనలు కూటమిగా ఏర్పడ్డాయి. ఇందుకోసం సమన్వయ కమిటీని కూడా ఏర్పాటుచేసుకున్నాయి. అయితే రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేతో కలిసి పోటీచేసే అంశంపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రతిపాదనలు, చర్చలు రాలేదని ఎంవిఎ నేతలు తెలిపారు. ఆప్రతిపా దన అంటూ వస్తే సమిష్టిగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్సీపి పవార్ యూనిట్ రాష్ట్ర చీఫ్ శశికాంత్ షిండే మాట్లా డుతూ ప్రస్తుతం ఈ మూడుపార్టీలు కలిసే పోటీ లో ఉంటాయన్నారు. ఎంఎన్ఎస్ లేని ఈ సమా వేశంలో అవగాహనతో పోటీపై చర్చించేందుకు ఎంఎన్ఎస్ ప్రాతినిధ్యం లేనం దున చర్చలు జరగలేదన్నారు. కాంగ్రెస్‌రాష్ట్ర చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్, శివసేన థాకరే ఎమ్మెల్సీ అనిల్ పరబ్, షిండేలు సమావేశంలో చర్చలను మీడియాకు



వివరించారు. అ సమ న్వయ కమిటీలోనే అవసరమైన సమయాల్లో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కూడా స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. రానున్న ఎన్నికలను తాము సమిష్టిగా ఎదుర్కొంటామని తెలిపారు. ఎంవిఎ భాగస్వా ము లంతా కూడా ఇప్పటివరకూ జరిగిన మేజర్ ఎన్నికల్లో కలిసే పోటీచేసాయని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అదే పోటీ ఉంటుందని తెలి పారు. ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే మరాఠ్వాడా వాదం, ఉత్తరభారతీయుల వలసలు పెరగడంపై వాడివేడి నిరసనలతో ఉన్నారు. ఈ దశలో ఎం ఎన్ఎస్‌తోకలిస్తే ఎంతవరకూ ఎంవి ఎకు మేలు జరుగుతుందన్న చర్చలు వచ్చాయి. అయితే ముంబయి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సోలోగానే వెళుతుందని వడెట్టివార్ తెలిపారు. నాసిక్ పరంగా చూస్తే వారు ఎంఎన్ఎస్‌తో అవగాహ నకు రావాలని నిర్ణయించినట్లు కనిపిస్తోంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగానే ముందుకు వెళతామన్నారు. అయితే ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే నిర్వహించినసమావేశానికి వెళ్లిన నాసిక్ కాంగ్రెస్ నాయకులకు నోటీసులు జారీ చేసామని పార్టీ చీఫ్ సప్కాల్ స్పష్టం చేసారు.

# హెచ్ఆర్ పొరపాటుతో ఉద్యోగులందరికీ లే ఆఫ్ మెయిల్స్




**న్యూఢిల్లీ, నవంబరు 11:** ప్రస్తుతం అంతటా లేఆఫ్‌ల కలకలం రేగుతున్న తరుణంలో, ఓ కంపెనీ హెచ్ఆర్ విభాగం చేసిన చిన్న పొరపాటు పెద్ద గందరగోళానికి దారితీసింది. కొత్త ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తూ, ఏకంగా కంపెనీ సీఈఓ సహా ఉద్యోగులందరికీ ఉద్యోగం నుంచి తొలగిస్తున్నాం అంటూ ఈమెయిల్స్ పంపింది. ఈ ఘటన ఉద్యోగుల్లో తీవ్ర భయాందోళనలకు కారణం కాగా, సోషల్ మీడియాలో మాత్రం నవ్వులు పూయిస్తోంది. ఓ కంపెనీలో ఉద్యోగుల రాజీనామా లేదా తొలగింపు ప్రక్రియను సులభతరం చేసేందుకు హెచ్ఆర్ విభాగం కొత్త ఆఫ్‌బోర్డింగ్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తోంది. అయితే, సిస్టమ్‌ను టెస్ట్ మోడ్ నుంచి లైవ్ మోడ్‌కు మార్చి, తిరిగి మార్చడం మర్చిపోయారు. దీంతో ఆ సంస్థలో పనిచేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులకు వెంటనే అమలులోకి వచ్చేలా ఇదే మీ చివరి పని దినం అనే సందేశంతో ఈమెయిల్స్ వెళ్లాయి. ఈ ఊహించని మెయిల్‌తో ఉద్యోగులంతా ఒక్క సారిగా షాక్‌కు గురయ్యారు. ఓ మేనేజర్ అయి తే, నేను నా వస్తువులు సర్దుకోవడం ప్రారంభిం చాలా అని సరదాగా రిప్లై ఇచ్చారు. ఈ ఘటనను ఓ ఉద్యోగి రెడ్డిట్‌లో పోస్ట్ చేయ డంతో విషయం వైరల్‌గా మారింది. గం దరగోళాన్ని గమనించిన ఐటీ విభాగం వెంటనే రంగంలోకి దిగింది. ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదు. దయచేసి మీ బ్యాడ్జ్‌లను తిరిగి ఇవ్వకండి అంటూ అత్యవసర సందేశం పం పింది. హెచ్ఆర్ విభాగం కూడా తమ పొరపా టును అంగీకరిస్తూ, ఆటోమేషన్ టూల్ వల్ల ఇది జరిగిందని, కంగారు పడవద్దని ఉద్యో గులకు స్పష్టం చేసింది. ఇలాంటి సమయంలో నన్ను తొలగిస్తే, మూడు నెలల జీతం వస్తుంది, వెం టనే పని మానేయవచ్చు. అదృష్టం అంటే ఇదే అని కొందరు, నన్ను ఉద్యోగం నుంచి తీసేంత తెలివితక్కువ కంపెనీలో నేను పనిచే యాల నుకోను అంటూ మరికొందరు స్పందిం చారు. మొత్తానికి, ఈ హెచ్ఆర్ పొరపాటు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# మతమార్పిడి నిరోధక చట్టాలపై

## అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 11:** మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఆమోదించిన మత మార్పిడి నిరోధక బిల్లులపై పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆయా పిటిషన్లను డిసెంబర్‌లో విచారణకు జాబితా చేయనున్నట్లు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాది.. చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సత్వరమే విచారణకు వచ్చేలా చూడాలని కోరారు. దాంతో సీజేఐ స్పందిస్తూ "అది సాధ్యం కాదు. తాను తీర్పులు రాయాలి. నవంబర్ 23న పదవీ విరమణ చేస్తున్నా" అని సిజెఐ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించా లంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాలను వైఖరి ఏంటో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు రాయా రాష్ట్రాలకు నోటీస ులు జారీ చేసింది. అలాంటి చట్టాల అమలును నిలిపివేయాలని చేసిన అభ్యర్థనను సమాధా నాలను సమాధానం విన్న తర్వాత పరిశీలి స్తామని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తర్వాత రాష్ట్రాలకు స్పందన చెప్పేం దుకు నాలుగువారాల సమయం ఇచ్చింది. పిటి షనర్లు రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది.

# ఐఎఎస్ భర్త హింసిస్తున్నారంటూ ఐఎఎస్ భార్య ఫిర్యాదు



**జైపూర్, నవంబరు 11:** పెళ్లైన కొన్ని రోజులకే ఐఎఎస్ దంపతుల మధ్య కొట్లాటలు ప్రారంభం కావడంతో విసిగిపోయిన ఐఎఎస్ భార్య భర్తపై ఫిర్యాదులుచేసింది. ఇంతకీ భర్తకూడా ఐఎఎస్ కావడం గమనార్హం. భర్తపై గృహహింస కేసునమోదుచేయాలంటూ భర్త సీనియర్ ఐఎఎస్ అయిన అశీష్‌మోడీపై భార్య భారతీ దీక్షిత్ ఫిర్యాదుచేయడం ఐఎఎస్ వర్గాల్లో కలకలం రేపింది. ఐఏఎస్ అధికారి అయిన తన భర్త ఆశీష్ మోడీ తనపై వేధింపులకు పాల్పడుతున్నాడని ఐఏఎస్ అధికారి అయన భార్య భారతీ దీక్షిత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గృహహింస చట్టం కింద ఆయనపై కేసు పెట్టారు. పోలీసులు వివరాల ప్రకారం రాజస్థాన్ ప్రభుత్వ ఆర్థిక శాఖలో జాయింట్ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భారతి దీక్షిత్ భర్త వేధిస్తున్నాడంటూ జైపూర్ పోలీసులను ఆశ్రయించారు. సామాజిక న్యాయం, సాధికారత విభాగంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తన భర్త వివాహం జరిగినప్పటి నుంచి తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని, ఈ మధ్య వేధిం పులు తీవ్రమయ్యాయని భారతి దీక్షిత్ ఆరో పించారు. అత్తింటివారి నుంచి తన ప్రాణాలకు హాని ఉందని తన ఫిర్యాదులో పేర్కొ న్నారు. తామిద్దరం 2014 బ్యాచ్‌కు చెందిన రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారులమని, అదే ఏడాది వివాహం జరిగిందని, అప్పటి నుంచి ఆశిష్ మోడీ తరచూ మద్యం సేవించి తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని ఆరో పించారు. ఆశీష్ మోడీకి పలువురు నేరస్థుల తోనూ సంబంధాలున్నాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో వేధింపులు మరీ ఎక్కువ య్యాయని, గత నెలలో ఆశిష్ అతడి స్నేహి తులతో కలిసి తనను ఓ ప్రభుత్వ వాహనంలో అపహరించి, చాలా గంటలపాటు నిర్బంధంలో ఉంచారని పేర్కొన్నారు. విడాకులకు అంగీకరిం చకపోతే తనను, తన కుటుంబాన్ని చంపేస్తా మని బెదిరించారని ఆరోపించారు. దాంతో పోలీ సులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. పరారీలో ఉన్న అతడి కోసం గాలింపు చేపట్టారు.

# నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదరింపులు

**చెన్నై, నవంబరు 11:** తమిళ చలనచిత్ర పరిశ్ర మలోని అగ్రశ్రేణి నటులందరికీ ఇటీవల బాంబు బెదిరింపులు పెరిగిపోయాయి. ఇళ్లను బాంబు లతో పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపు ఈమెయిల్స్ ఎక్కువగానే ఉన్నాయి. అగ్రనటులు కమల్‌హాసన్, ధనుష్, రజనీకాంత్ వంటి వారితోపాటు తాజాగా మరో అగ్రనటుడు విజయ్ ఇంటికిసైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో చెన్నైలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సత్యమూర్తి భవన్, ఈసీఆర్‌లో ఉన్న నటుడు అజిత్ కుమార్ నివాసం, ఈవీపీ ఫిలిమ్ సిటీ తదితర ప్రాంతాల్లో బాంబులు ఉన్నట్లు ఈరోజు డీజీపీ కార్యాలయానికి ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు అందాయి. సమాచారం అందిన వెంటనే బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగి ఆయా ప్రాంతాలలో తనిఖీలు చేపట్టింది. తనిఖీల్లో ఎటువంటి బాంబులు లేవని నిర్ధారించారు. ఇదివరకే ఎస్వీ శేఖర్, నటి రమ్యకృష్ణ ఇళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. సోమవారం నాడు నటి త్రిష నివాసం, ఈడీ డైరెక్టరేట్ కార్యాల యానికి కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులకు పాల్పడుతున్నది ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగానే ఉంది

## నిరంతరం వైద్యులు పర్యవేక్షిస్తున్నారు

### భార్య హేమమాలి, కుమార్తె ఇషాడియోల్ వెల్లడి

**ముంబయి, నవంబరు 11:** బాలివుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యపరిస్థితి విషమించిం దంటూ వచ్చిన ప్రచారాన్ని ఆయన భార్య ఎంపి హేమమాలినితోపాటు ధర్మేంద్ర కుమార్తె ఇషాడియోల్‌కూడా తీవ్రంగా ఖండించారు. తమ కుటుంబం చెప్పిన వివరాలను మాత్రమే ప్రసా రంచేయాలని వారు విజ్ఞప్తి చేసారు. సోషల్



మీడియా వదంతులు నమ్మవద్దని కోరారు. ప్రస్తు తం ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన క్షేమంగానే ఉన్నారని, ఆయనకు చికిత్స అందుతోందని నాన్న సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అందరికీ మా కృతజ్ఞతలు అని వారిరువురు పేర్కొన్నారు. ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన వార్తలను భార్య హేమమలిని కూడా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి బాధ్యతారహిత వార్తలను ఎలా ప్రచారంచేస్తారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. 89 ఏళ్ల నటుడు ధర్మేంద్ర వయోభారం తో వచ్చిన సమస్యలపై ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన కంటికి కూడా శస్త్రచికిత్స చేయించు కున్నారు. ధర్మేంద్ర భార్య హేమమాలినితోపాటు కుమారుడు సన్నీ డియోల, బాబీ డియోల్, మనవళ్ల కరణ్, రాజ్‌వీర్‌డియోల్‌లు ఆసుపత్రికి వెళ్లి వైద్యులను వాకబుచేసారు. ధరమ్‌జీని వైద్యులు నిరంతర పర్యవేక్షణలో ఉంచారని అన్నారు.

# విదేశీ విద్యార్థులను వద్దనుకోవడం లేదు: యుఎస్ అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 11:** విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వారు రావడం అమెరికా లోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యా నించారు. దీనివల్ల ఉన్నత విద్యావ్యవస్థకు మద్ద తుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇం టర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనం అవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది.

నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను' అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చే వారిని సగానికి తగ్గిస్తే అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందన్నారు. అ యితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే విదేశాల నుంచి వచ్చే వారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## పుతిన్ భారత్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



**మాస్కో, నవంబరు 11:** రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సం బంధించి క్రెమ్లిన్ ముమ్మ రంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియాలో కథ నాలు వెలువడుతున్నాయి. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. పుతిన్ పర్యటన నేప థ్యంలో రెండు దేశాల మధ్య కార్మికుల మార్పిడి ఒప్పందం జరగనున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీని గురించి ప్రశ్నించగా కుదుర్చు కోవాలనుకున్న ఒప్పందాల గురించి త్వరలోనే వెల్లడిస్తామ న్నారు. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్య టించడం ఇదే తొలిసారి.

## బిలియన్ డాలర్లు చెల్లించండి: బిబిసికి ట్రంప్ లేఖ



**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలోని క్యాపి టల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తు త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంలో బిబిసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు రాజీనామా చేశారు. ఈ నేప థ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకు గాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమె రికా అధ్యక్షుడు బిబిసికి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహిం చుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బిబిసికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ వార్త లు ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా వైరల్‌గా మారా యన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు.

## హంగేరి రచయిత డేవిడ్‌సాలేకు బుకర్ ప్రైజ్



**లండన్, నవంబరు 11:** హంగేరికి చెందిన బ్రిటీష్ రచయిత డేవిడ్ సాలే 2025 బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఫ్లెష్ అనే నవలకు గాను ఆయనను ఈ అవార్డు వరించింది. లం డన్‌లో సోమవారం రాత్రి బుకర్ ప్రైజ్ వేడుక జరిగింది. భారతీయు రచయిత కిరణ్ దేశాయ్ రాసిన ద లోన్లీనెస్ ఆఫ్ సోనియా అండ్ సన్నీ నవల తీవ్ర పోటీ ఇచ్చింది. కానీ చివరకు డేవిడ్ రాసిన నవలకు అవార్డు దక్కింది. 51 యేళ్ల డేవిడ్ సాలేకు సుమారు 50 వేల పౌండ్ల నగదు పురస్కారం అందజేశారు. గత యేడాది విన్నర్ సమంతా హార్వే చేతుల మీదుగా ట్రోఫీని బహూ కరించారు. కిరణ్ దేశాయ్ రెండోసారి ఈ అవార్డు కోసం పోటీ పడ్డారు. 2006లో రాసిన ద ఇన్‌హెరిటెన్స్ ఆఫ్ లాస్ నవలకు ఆమెకు బుకర్ ప్రైజ్ వచ్చింది. అయితే ఈసారి కూడా ఆ అవార్డు కోసం ఆమె తీవ్రంగా పోటీపడ్డారు.

## రిపబ్లికన్ ఎన్ఆర్ఐ సిబి చంద్రయాదవ్‌కు ట్రంప్ క్షమాబిక్ష



**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ కార్యకర్త సీబీ చంద్ర యాదవ్‌కు ముందస్తు క్షమాభిక్ష ప్రసాదించారు. 2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు ఎదు ర్కొంటున్న పలువురు కీలక రాజకీయ నేతలతో పాటు యాదవ్‌కు కూడా ఈ క్షమాభిక్ష వర్తి స్తుంది. ఈ క్షమాభిక్షలు కేవలం ఫెడరల్ స్థాయి నేరాలకు మాత్రమే పరిమితం. దీనివల్ల భవిష్యత్తులో ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయన పై ఎలాంటి అభియో గాలు మోప లేరు. అమెరికా న్యాయ వ్యవ స్థలో ఫెడరల్, రాష్ట్రస్థాయి విచారణలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే జార్జియాలో ఆయనపై నమోదైన రాష్ట్రస్థాయి కేసులకు ఈ క్షమాభిక్ష వర్తించదు. ఈ కేసులో ఆయనపై విచారణ కొనసాగే అవకాశం ఉంది.

## ఢిల్లీ పేలుళ్లపై పాక్ మీడియాలో విస్తృత కవరేజి

**ఇస్లామాబాద్,నవంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం భారీ పేలుడు ఘటనలో ఇప్పటి వరకూ 12మంది ప్రాణాలు కోల్పో యారు. సుమారు 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేలుడు ఘటనను భారత్‌లోని అన్ని మీడియా సంస్థలు ఫ్రంట్ పేజీలో కవర్ చేశాయి. ముఖ్యంగా దాయాది పాకిస్థాన్ మీడియా సంస్థలు ఈ ఘటనను తమ ఫ్రంట్ పేజ్‌లో కథనాన్ని ప్రచురించాయి. పాక్‌కు చెందిన మీడియా సంస్థలు డాన్,జియోన్యూస్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, దన్యూస్ ఇంటర్నేషనల్, పాకిస్థాన్‌టుడే సంస్థలు ప్రచురించాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## నేడు జిల్లాలో సామూహిక గృహ ప్రవేశం:కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం నవంబర్ 11(ప్రభాతవార్త :నేడు పశ్చిమగోదావరి జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహప్రవేశాలకు ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లాకలెక్టర్ నాగరాణి చెప్పారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకంలో 595 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీకి ఏర్పాట్లు చేసామన్నారు.రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహాల నిర్మాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నవంబర్ 12వ తేదీబుధవారం సామూహిక గృహప్రవేశాలను చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 1.0 లో పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించిన 6,770 గృహాలకు 6,600 ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకుని గృహప్రవేశాలను ఇప్పటికే పూర్తి చేసుకోవడం జరిగిందని, ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయి సిద్ధంగా ఉన్న100 ఇళ్ళ గృహప్రవేశాలను అన్ని నియోజకవర్గాల్లో రేపు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఏలూరు జిల్లాలో మంత్రి సుడిగాలి పర్యటన





ప్రభాత వార్త ఏలూరు: చింతలపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయల విలువైన 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 48 గంటలలోగానే రైతుల ఖాతాకు నగదు జమచేశామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇందుకోసం 16 వేల మంది సిబ్బందిని నియమించామన్నారు. ఉదయం 10 గంటలలోపు మిల్లర్ కు ధాన్యం తరలిస్తే, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు రైతు ఖాతాకు ధాన్యం సొమ్ము జమచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. వాతావరణ పరిస్థితుల నుండి పంటను కాపాడుకునేందుకు రైతులకు రైతు సేవా కేంద్రాల వద్ద టార్పాలిన్లు సిద్ధంగా ఉంచామన్నారు.





## కార్తీకమాసంలో భక్తిపరవశంగా నగరేశ్వరస్వామి లక్ష బిల్వార్చన

పెనుగొండ, నవంబర్ 11 (ప్రభాతవార్త): కార్తీకమాస పర్వదినాలను పురస్కరించుకొని పెనుగొండ శ్రీ నగరేశ్వర మహిషాసురమర్ధిని, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం భక్తిపరవశంగా లక్ష బిల్వార్చన మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ నగరేశ్వర స్వామికి విశేష రుద్రాభిషేకం, బిల్వార్చనను వేద పండితులు రామడుగుల నరసింహమూర్తి వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఆలయ పరిసరాలను పూలతో అలంకరించి, దీపాలతో ప్రకాశవంతంగా తీర్చిదిద్దారు. ఆలయ అధికారి గుబ్బల రామ పెద్దింట్లు రావు కార్యక్రమ ఏర్పాట్లను సమన్వయపరిచారు.



## నిరుపేదలకు అండ ముఖ్యమంత్రి సహాయ నిధి. - మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు, నవంబర్ 11 ప్రభాతవార్త : ఆపత్కాలంలో నిరుపేదలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు వేగంగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఆగిరిపల్లి మండలానికి చెందిన బత్తుల జగన్నాథం భార్య అనారోగ్యంతో ఉండటంతో, గతంలో ఒక లక్ష రూపాయలు అందజేసిన మంత్రి, మిగిలిన లక్ష రూపాయల చెక్కును మంగళవారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవలను ప్రజలు విశ్వసించి ప్రయోజనం పొందాలని మంత్రి సూచించారు. లబ్ధి పొందిన జగన్నాథం చంద్రబాబుకు మంత్రి పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## ఇండస్ట్రీయల్ ఏరియా అభివృద్ధి కి కృషి:కలెక్టర్ నాగరాణి

భీమవరం నవంబర్ 11ప్రభాతవార్త :పారిశ్రామిక వాడ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం భీమవరం పట్టణం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి కేటాయించిన స్థలాన్ని, సంజన డెవలపర్స్ యూనిట్ వద్ద నీరు నిలిచిపోయిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఐలా సభ్యులు ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, అలాగే ఖాళీ స్థలంలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధిని కోరుతూ జిల్లా కలెక్టర్కు విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా నిలిచిన వాటర్ ను తొలగించేందుకు చర్యలు చెప్పడానికి మున్సిపల్ అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలను సమర్పించాలని ఏపీఐఐసీ డి జెడ్ ఎం కు తెలిపారు. ఈ సందర్భంలో ఏపీఐఐసీ విజయవాడ డి జెడ్ ఎం ఏంఏ రహీం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఐలా మెంబర్ ఎం.కనక దుర్గారావు, తదితరులు ఉన్నారు.



## ఘనంగా పెనుగొండ పితాని వెంకన్న కళాశాలలో విద్యా దినోత్సవం

పెనుగొండ, నవంబర్ 11 ( ప్రభాతవార్త ):ఉద్యోగి తాను పనిచేస్తున్న సంస్థ అభివృద్ధి, పురోగతికి అంకితభావంతో కృషి చేయాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల (ఎయిడెడ్) ప్రిన్సిపాల్ కొల్లి వెంకట రామ సూర్యనారాయణ పిలుపునిచ్చారు.జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అధ్యాపకేతర సిబ్బంది అయిన కంప్యూటర్ ప్రోగ్రామర్ శ్రీ మండ నాగేంద్ర కుమార్, ఆఫీసు అసిస్టెంట్ శ్రీమతి ముండూరి విజయలక్ష్మి, స్వీపర్ శ్రీమతి దంగేటి దుర్గా భవాని లను ఆయన అభినందించి సన్మానించారు.కళాశాల అభివృద్ధికి అందరూ కలసికట్టుగా కృషి చేయాలంటూ ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



## నూజివీడులో సర్ధార్ వల్లభాయ్ పటేల్ భారీ ఐక్యతా ర్యాలీ

### - ర్యాలీ పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ



నూజివీడు/చాట్రాయి, నవంబర్ 11,ప్రభాతవార్త : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా మై భారత్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలో మంగళవారం చిన్న గాంధీ బొమ్మ దగ్గర నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు యూనిటీ మార్చ్ (ఐక్యత ర్యాలీ) నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్, రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. పట్టణ ప్రధాన రహదారుల మీదుగా కొనసాగిన ర్యాలీలో ఎం.పి పాక సత్యనారాయణతో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ నిలవగా పెద్దసంఖ్యలో వివిధ కళాశాలలకు చెందిన విధార్థిని, విద్యార్థులు, పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా పాకా సత్యనారాయణ మాట్లాడుతూ దేశ సమైఖ్యత, సమగ్రతల కోసం నిరంతరం కృషి చేసిన వల్లభాయ్ పటేల్ ఆదర్శప్రాయుడన్నారు. నేటితరానికి అయన ఆశయాలను తెలియచేసేందుకు దేశవ్యాప్తంగా ఐక్యత ర్యాలీలను నిర్వహించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునందుకుని కేంద్రప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్నేని కృష్ణప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె. రంగారావు సీనియర్ నాయకుడు మల్లెపూడి రాజశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, జిల్లా కోశాధికారి మాటూరి రవికాంత్, కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అగ్రహారపు వెంకటేశ్వరరావు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బుర్రే శ్రీఖర్,ఐక్యత ర్యాలీ ప్రోగ్రాం జిల్లా ఇంచార్జ్ లు దొడ్డా నాగరాజు, పి.రమేష్, నాగ సురేష్, నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి , నూజివీడు రూరల్, చాట్రాయి, అగిరిపల్లి మండల అధ్యక్షులు నక్కా నాగ శివ, ఓబిళ్లనేని రాజా, సొంగా రంగారావు, పార్టీ నాయకులు మాగంటి వాసు,భావరాజు పుల్లారావు,గోగినేని అప్పారావు,నక్కా శ్రీనివాసరావు,కొవ్వలి బాబురావు,పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్, కార్యదర్శి చాట్రాతి సూర్య ప్రకాష్ కుమార్, మరీదు శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ బోను అవినాష్ శ్రీ సారథి ఇంజనీరింగ్, శారదా, సిధార్థ, వాగ్దేవి కళాశాల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చీపురుగూడెం లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చాట్రాయి, నవంబరు 11, ప్రభాతవార్త : మండలంలోని చీపురుగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. రైతు సేవా కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని చిన్నంపేట సహకార సంఘ అధ్యక్షులు గూండ్రు కుటుంబరావు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు బొట్టు లక్ష్మణరావు, బొట్టు రామచంద్రరావు, మందలపు జగదీష్ లు ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈవో సుశీల, పసుపు దళ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు. పోలవరంలో మండలంలోని పోలవరం గ్రామంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘ అధ్యక్షులు యర్రా ప్రసాద్ రావు ప్రారంభించగా డి ఎల్ సి ఓ రవికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిగారూ నాటి లేఅవుట్లుపై ఈ విచారణ జరిపించండి

**-1800 లేఅవుట్లు 60 ఇళ్లే నిర్మాణం!**
**- గ్రామస్థాయిలో అర్హుల వివరాలు సేకరించండి**
**- గతంలో అనర్హులకే పెద్ద పేట**
**- అసలైన అర్హులు ఎదురుచూపులు**

ప్రభాతవార్త, చాట్రాయి : గత ప్రభుత్వ హయాంలో వేసిన లే అవుట్లపై విచారణ జరిపించి అర్హులను ఎంపిక చేసేందుకు మంత్రి పార్థసారథి ఉత్తర్వులు జారీ చేయాలని చాట్రాయి మండల ప్రజలు కోరుతున్నారు. జగనన్న కాలనీల పేరుతో చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు గాను1800 లేఅవుట్లు వేయగా కేవలం 60 మంది లబ్ధిదారులు మాత్రమే ఇల్లు నిర్మాణం చేశారు. ఇళ్ల స్థలాలు కేటాయించిన అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్లే లేఅవుట్లు ఖాళీగా ఉన్నాయని పలువురు తెలియచేస్తున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రిగా నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారధి బాధ్యతలు చేపట్టడంతో పేదలందరికీ ఇల్లు మంజూరు అవుతాయని ఆశ ప్రతి ఒక్కరిలో ఉండగా లేఔట్ ల పై విచారణ జరిపించి అర్హులకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. పేదలకు కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములను కేటాయించగా మరికొన్ని గ్రామాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మరీ ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఇళ్ల స్థలాలు కోసం వందలాది మంది దరఖాస్తులు చేసుకోగా అసలైన అర్హులైన వారికి మాత్రమే ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఆచరణలో అమలు కాలేదు అనే చెప్పాలి. అర్హులకు కేటాయింపు చేస్తే ఎందుకు ఇల్లు ఎందుకు కట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవసరం లేని వారికి కూడా ఇళ్ల స్థలాలను కేటాయించటం వల్లే ఇళ్ల నిర్మాణం జరగ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు స్థలాలు కేటాయింపు చేస్తున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ వాస్తవ రూపంలో దానికి భిన్నంగా జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందువల్లే అన్ని గ్రామాలలో లేఅవుట్లు నిరుపయోగంగా మారాయని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం ఏ కాలనీలో సౌకర్యాలు కాన వచ్చిన దాఖలాలు లేవు. కొందరు అర్హులు కూడా ఇల్లు కట్టుకోవాలంటే ముఖ్యంగా నీరు, కరెంటు సౌకర్యం లేదని అందువల్లే వెనుకాడినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఇల్లు,ఇళ్ల స్థలాల కార్యక్రమం వాస్తవ రూపంలో ఆ స్థాయిలో కనబడ లేదనేది ప్రజల వాదన.ఊరికి దూరంగా ఉన్నప్పటికీ ఇల్లు కట్టుకుందామని ఆలోచన ఉన్నా కరెంటు నీరు లేకుండా ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలని పలువురుఇల్లు కట్టలేదు. జగనన్న కాలనీలో బోరు వెయ్యాలన్నా, పైపులైన్లు వేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు అనటంలో అతిశయోక్తి లేదు.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కేటాయించిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా మారేయని దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని



అప్పట్లో ప్రతిపక్షాలు విమర్శలు చేయగా నేడు తెదేపా అధికారపక్షం కావడంతో పేదల ఇంటి నిర్మాణ కల నెరవేరుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇక కరెంట్ విషయానికొస్తే ట్రాన్స్ కో అధికారులు అంచనాలు తయారు చేసి పైకం కట్టాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినప్పటికీ పైసా కట్టకపోవడంతో ఒక స్తంభం కూడా వెయ్యని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇప్పటికైనా మంత్రి పార్థసారథి స్పందించి ఉన్నతాధికారులకు పేదలు ఇల్లు కట్టుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఇల్లు ఉండి స్థలం పొందిన వారి వివరాలు సేకరించి వారి పట్టాలను రద్దుచేసి నిజమైన అర్హులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత కారుమూరికి లేదు

### మీడియా సమావేశంలో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి




తణుకు, నవంబర్ 11 (ప్రభాత వార్త) :రైతుల గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుకు లేదని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఎద్దేవా చేశారు. మొంథా తుఫాను సమయంలో హైదరాబాదులో ఉన్న కారుమూరి తుఫాను అంతా చక్కబడిన తర్వాత వచ్చి ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మంగళవారం తణుకు కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. గత ఐదు ఏళ్ళుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కారుమూరి వెంకట నాగేశ్వరరావు రైతులను అవహేళన చేస్తూ ఏనాడు వారిని పట్టించుకో లేదన్నారు. తుఫాను హెచ్చరికలు ముందు నుంచి అధికారులు, కూటమి నాయకులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. తణుకు నియోజవర్గంలో పంట నష్టపోయిన రైతులను గుర్తించి పంట నష్టం అంచనాలు చేశామని గుర్తు చేశారు. తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో మొత్తం 3253 ఎకరాలు పంట నష్టపోయినట్లుగా గుర్తించి 3373 మంది రైతులకు రూ. 3.45 కోట్లు మేర పంట నష్టం పరిహారాన్ని అందించేందుకు సిద్ధం చేశామని చెప్పారు. పంట నష్టపోయిన వారిలో వైసీపీ నాయకులు సైతం ఉన్నారని పేర్కొన్నారు. తణుకు నియోజకవర్గంలో దాదాపు 250 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించామని చెప్పారు. తుఫాను అనంతరం కూడా పునరావాస కేంద్రాలకు రాలేని బాధితులను గుర్తించి 2500 మందికి ప్రభుత్వం నుంచి కిట్లు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులు తమ గోడు వినిపించేందుకు వచ్చిన వారిని దుర్భాషలాడిన కారుమూరి ఇప్పుడు రైతుల పట్ల ముసలి కన్నీరు కార్చుతున్నారని ఎద్దేవా చేశారు.

## రైతులకు అదనపు ఆదాయం పశు సంపద

తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: రైతులకు అదనపు ఆదాయం పశు సంపద అని పశు సంవర్ధక శాఖ సంచాలకులు ఎల్కే సుధాకర్ తెలిపారు. తాడేపల్లిగూడెం మండలం కొత్తూరులో మెగా పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దీనిని సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అదనపు ఆదాయ వనరులు అయినా పశుపోషణను లాభాదయాకంగా మార్చుకోవాలని కోరారు. ఇందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతులు పశువులు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాటి ఆరోగ్య విషయంలోనూ చర్యలు తీసుకోవాలని చెప్పారు. శిబిరానికి తోలుకొచ్చిన పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేసి మందులు అందచేశారు.

## దోషులకు శిక్ష తప్పదు.. ఢిల్లీ పేలుళ్ల ఘటనపై

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి.

ఏలూరు ప్రభాతవార్త : ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను తీవ్రంగా ఖండించారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. ఢిల్లీ పేలుడు ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఉగ్రవాదులైనా, మరెవరైనా సరే శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలెవరూ భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం కోసం ఎంతవరకైనా వెళ్లి పోరాడతామని ప్రధాని మోదీ ఇప్పటికే చెప్పారని, కారు బాంబు పేలుళ్ల కారకులకోసం భద్రతా దళాలు గాలిస్తున్నాయని, త్వరలోనే నేరస్థులను పట్టుకోవడం జరుగుతుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో వెల్లడించారు.

## కౌన్సిలర్ బాబ్జికి అభినందన

ప్రభాతవార్త నరసాపురం : రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్గా పాలూరి బాబ్జి నియమితులైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాలూరి బాబ్జి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ దేశనీడి గంగాధర్, పడాల మోహన్రావు, ఇంటి మురళి, గునిశెట్టి సత్యనారాయణ మరియు జనసేన, టిడిపి, బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



# వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించిన జంగారెడ్డిగూడెం మండల మరియు టౌన్ నాయకులు ఈనెల 12 అనగా రేపు వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం పేరుతో చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు నిర్వహించ నున్నట్టు వెల్లడించారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందని వివరించారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమును జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర , టౌన్ అధ్యక్షులు కర్పూరం గుప్తా , యువ నాయకులు సత్య ఆదిత్య గారు , ముప్పిడి వీరాంజనేయులు , కనికల్ల ప్రసాద్ , కుక్కల ధర్మరాజు ,



భావన ఋషి గారు , పల్ల రమణ , శ్యామ్ , చిప్పాడ వెంకన్న , రమేష్ రెడ్డి , దున్న శివ , వీరవల్లి సోమేశ్వర రావు , కత్తి వసంత్ తదితర నాయకులు పాల్గొని పోస్టర్ రిలీజ్ చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ

పెనుమంట్ర–ప్రభాతవార్త : పెనుమంట్ర గ్రామంలో వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల స్పందన ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా రెండవ రోజు సంతకాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్, ఉప సర్పంచ్ భూపతి రాజు వెంకట శ్రీనివాసరాజు, వైసీపీ పార్టీ గ్రామ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి, వార్డ్ మెంబర్ చలమల దుర్గ, కొవ్వూరి మోహన్ రెడ్డి ,చిరంజీవి రెడ్డి, దొంగ నరసింహమూర్తి, హరి ప్రసాద్ రెడ్డి, మేడపాటి కృష్ణమూర్తి, మార్లపూడి ఆనంద్, సురగాల రవి ,నాగరాజు, దాయం ఏసురత్నం , కాటూరి చిన్నబ్బాయి తానేటి స్వామి, జాలిం వెంకటేశులు, మైలాబుత్తుల రవీంద్ర ప్రసాద్ ,జాలెం చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మారేడు పత్రి అలంకరణలో అభయాంజనేయ స్వామి దర్శనం



పెనుమంట్ర ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు జెడ్ వంతెన దగ్గర వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ని, స్వామి వారికి ఎంతో ప్రీతి ప్రా తకమైన మంగళవారం మారేడు పత్రితో ప్రతేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు విజయ గోపాలచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యుల్లో ఒకరైన కర్రి అచ్చుతామారెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేస్తున్నామని భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ అలంకరణకు సహకరిస్తున్న భక్తులకు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వినాయకుని ఆలయ నిర్మాణానికి ధర్మారావు ఫౌండేషన్ సహాయం

## 30 సిమెంట్ బస్తాల అందజేత

పోడూరు, నవంబర్ 11,ప్రభాత వార్త: మండలంలో భగ్గేశ్వరం గ్రామంలోని సత్యనారాయణపురంలో నిర్మాణంలో కొనసాగుతున్న శ్రీ సంపద వినాయకుని ఆలయానికి ధర్మారావు ఫౌండేషన్ తమవంతు సహకారం అందించింది. ఆలయ నిర్మాణ పనులకు అవసరమైన 30 సిమెంట్ బస్తాలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసి సేవా భావం చాటుకుంది. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఇటీవల ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడును కలిసి ఆలయ నిర్మాణానికి మద్దతు అందించాలని కోరగా, వెంటనే స్పందించిన ఫౌండేషన్ నుంచి అవసరమైన సిమెంట్ బస్తాలు సమకూర్చారు. దేవాలయ నిర్మాణం అంటే సేవ, ఆధ్యాత్మికత, గ్రామాభివృద్ధికి చిహ్నంగా భావిస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. సహాయం అందించిన మంత్రి రామానాయుడుకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి కోసం ధర్మారావు ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని వారు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాముల రజినికుమార్, నిల్ల వీరభద్రరావు, దొడ్డిపట్ల రామలింగం, చల్లకోట మల్లయ్య, అల్లం పరదేశి, వాస నరసన్నతో పాటు ఫౌండేషన్ సభ్యులు రావూరి వెంకటప్పారావు, మేడిశెట్టి కేశవరావు, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు “కేతా వెంకమ్మ స్మారక గణిత” పురస్కారాలు,

పెనుమంట్ర–ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ఎస్విజే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు తన అమ్మమ్మ కీ.శే.కేత వెంకమ్మ పేరిట గణిత సబ్జెక్టులో అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు “కేతా వెంకమ్మ స్మారక గణిత పురస్కారాలు” అందజేయనున్నట్లు కేత వెంకమ్మ మనవడు బాలం వెంకటరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 08వ తరగతి విద్యార్థిని రూ. 2000, 9వ తరగతి విద్యార్థిని రూ. 3000, 10వ తరగతి విద్యార్థిని రూ. 5000/-, పదో తరగతి విద్యార్థికి రూ. 5000 లకు నగదు బహుమతిగా అందజేస్తామన్నారు. ఈ పురస్కారాలు తొలి ప్రధాన కార్యక్రమం 2024–25 సం.నకు గాను నవంబర్–14 బాలల దినోత్సవం సందర్భంగా ఎస్ వి జె పాఠశాలలో ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్ వి జే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యం సహకారంతో కేతా వెంకమ్మ మెమోరియల్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పంచాయతీ వనరులపై శిక్షణా కార్యక్రమం



అత్తిలి నవంబర్ 11 (ప్రభాతవార్త :అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మక్కా సూర్యరావు అధ్యక్షతన గ్రామ పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీలు సొంతంగా ఆదాయ వనరులను ఏ విధంగా పెంపొందించుకోవాలో ఎంపీపీ సూర్యరావు తెలిపారు. ఎంపీడీవో పి. శ్యామ్యూల్, ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో జి భాస్కర్, జి. శ్రీనివాస్, బిజీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో లక్ష బి ల్వార్చన.



అత్తిలి– నవంబర్ 11 (ప్రభాతవార్త): అత్తిలి లో ప్రసిద్ధి చెందిన ఉమా సిద్దేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఐలూరు కాశీ ఆధ్వర్యంలో ఐలూరి రాజశేఖర్ శర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకాలు, అన్నాభిషేకం, ద్వాదశ జ్యోతిర్లింగార్చన, హనుమాన్ చాలీసా పారాయణం, సూర్య నమస్కారాలు, చండీ హెూమం, అమ్మవారికి కుంకుమార్చన, శాంతి కళ్యాణం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెనుగొండలో ఆదియోగి విగ్రహంతో అఘోరాల శోభాయాత్ర

పెనుగొండ, నవంబర్ 11 ( ప్రభాతవార్త ): పెనుగొండ పట్టణంలో ఆదియోగి విగ్రహముతో అఘోరాలచే బ్రహ్మాండమైన శోభాయాత్ర ఈ నెల 13వ తేదీ (గురువారం)న జరగనున్నది. గురుస్వామి శ్రీ షణ్ముఖ కోటిలింగాలు ఈ వివరాలను తెలియజేశారు. లింగాల వీధిలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సోమేశ్వర స్వామి వారి ఆలయం వద్ద మధ్యాహ్నం 3 గంటల నుండి గురుస్వామి శ్రీ షణ్ముఖ కోటిలింగాలు ఆధ్వర్యంలో శివస్వాములు, అఘోరాలు ఆదియోగి విగ్రహముతో మహా శోభాయాత్రను నిర్వహించనున్నారు. ఈ శోభాయాత్రలో అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, భవాని స్వాములు, అలాగే పెద్ద ఎత్తున హిందూ భక్తులు పాల్గొననున్నారని తెలిపారు. శివస్వాముల బళ్ళ శేఖర్, గుండుబోగుల బన్ని, మండా ప్రసాద్, కుడిపూడి సత్యన్నారాయణ, కొమ్ముల రామకృష్ణ, కొల్లాటి



కుమార్, శివ ప్రసాద్ ఈ సందర్భంగా భక్తులందరిని పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎ.ఎమ్.సి చైర్మన్ గా నూతనంగా

## ఎన్నుకోబడిన చీదరాల దుర్గపార్వతి ప్రమాణస్వీకారం

చింతలపూడి.. ప్రభాత వార్త :చింతలపూడి నియోజకవర్గంలో చింతలపూడి ఎ.ఎమ్.సి చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడిన చీదరాల దుర్గపార్వతి మధుబాబు, మరియు డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, జిల్లా ఇన్చార్జి రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల. మనోహర్ పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు అందుబాటులో ఉంటూ ఎ.ఎమ్.సి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి. శ్రీనివాసరావు, ఉ



ంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆర్.టి.సి చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ,వడ్డీ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మేక ఈశ్వరయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత

వేలేరుపాడు, నవంబర్ 11,ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం సంత బజారు కి చెందిన బల్లా సన్నిత్ కుమార్ (నాని ) అనే వ్యక్తి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఇరువై వేల రూపాయలు(20000) ప్రీమియం కట్టి పాలసీ తీసుకోవడం జరిగింది, ఈ యొక్క వ్యక్తి పాలసీ కట్టిన ఆరు నెలల తరువాత మరణించడం జరిగింది, పాలసీ తీసుకున్న ఈ యొక్క వ్యక్తి యొక్క నామిని అయిన బల్ల జ్యోతికి 5, 40,168 రూపాయల చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ద్వారా వేలేరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ పి.నవీన్ కుమార్ మరియు టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన ప్రధాన కార్యదర్శి మాచినేని సంజయ్, సిపిఐ కార్యదర్శి బాడిస రాము, మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఏ జి ఎం చిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాలసీ తీసుకోవడం అనేది కుటుంబ భాధ్యత అని, ప్రాణం విలువ తెలిసిన వారు తప్పకుండా ఈ రోజుల్లో పాలసీ తీసుకోవాలన్నారు. బళ్ళ నానీ



కేవలం 20000/ పాలసీ తీసుకుని మరణించినా తన కుటుంబానికి భరోసా ఇచ్చాడన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏలూరు మేనేజర్ నాగార్జున,అసిస్టెంట్ మేనేజర్ జాన్, డివో చింతపల్లి ప్రకాష్, ఎస్ వో బద్దుల శివరామ్ ప్రసాద్, చింతలపూడి మేనేజర్ కిరణ్ బాబు మరియు ఏలూరు బ్రాంచ్ ఎంప్లాయిస్, డి వొస్, ఎస్ వో లు చింతలపూడి బ్రాంచ్ ఎంప్లాయిస్ మరియు డి వో లు, ఎస్ వో లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.

ఫోన్ :9704502377

# ఉదయం ధాన్యం తెస్తే సాయంత్రానికి నగదు జమ

చింతలపూడి/ఏలూరు, నవంబర్, 11 : ప్రభాతవార్త ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చింతలపూడిలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయల విలువైన 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 48 గంటలలోగానే రైతుల ఖాతాకు నగదు జమచేశామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇందుకోసం 16 వేల మంది సిబ్బందిని నియమించామన్నారు. ఉదయం 10 గంటలలోపు మిల్లర్ కు ధాన్యం తరలిస్తే, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము జమచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. వాతావరణ పరిస్థితుల నుండి పంటను కాపాడుకునేందుకు రైతులకు రైతు సేవా కేంద్రాల వద్ద టార్పాలిన్లు సిద్ధంగా ఉంచామన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ధాన్యం తరలింపు, తేమశాతం, రవాణా, వంటి వాటిలో ఎటువంటి సమస్యలు ఎదురుకాకుండా ధాన్యం సేకరించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశాలు జారీ చేసారని, నిరంతరం రైతుల



సంక్షేమం కోసమే సీఎం, డిప్యూటీ సీఎం ఆలోచిస్తూ ఉంటారన్నారు. రైతుల సమస్యలు ముందుగానే తెలుసుకుని వారికి మీరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా రైతులకు టార్పాలిన్లను మంత్రి నాదెండ్ల మనోహర్ అందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, , డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ప్రముఖులు గోవిందరావు , ఈశ్వరయ్య, కరాటం సాయి, ప్రభృతులు పాల్గొన్నారు.

# రూ 208 కోట్లతో పోతేపల్లిలో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ప్రాజెక్ట్



ద్వారకాతిరుమల నవంబర్, 11 : ప్రభాతవార్త :రాష్ట్రాన్ని వ్యవసాయరంగంతోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి దిశలో పయనింపజేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కనిగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 60 పారిశ్రామిక ప్రాజెక్టులు మరియు 51 ఎంఎస్ఎంఈ లు ప్రారంభోత్సవంలో భాగంగా ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం సిహెచ్. పోతేపల్లి లో 208 కోట్ల రూపాయలతో ఏర్పాటుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ను పనులను మంగళవారం ముఖ్యమంత్రి వర్చువల్ గా శంఖుస్థాపన చేయగా, ద్వారకా తిరుమల మండలం సిహెచ్. పోతేపల్లి లో గోద్రేజ్ ఆగ్రోవెట్ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపథంలో నిలిపేందుకు మన రాష్ట్రంలో పెట్టుబడిదారులు పరిశ్రమలు ఏర్పాటుచేసేలా ప్రోత్సహించేందుకు ఈనెల 14, 15 తేదీలలో విశాఖపట్నంలో అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో

# రాష్ట్రంలో సుమారు. 1 లక్ష ఉద్యోగాలు నియమించాం

## జాబ్ మేళా ద్వారా సుమారు 736 మందికి ఉద్యోగ నియామకం మంత్రి కొలుసు పార్థసారధి.


ఆగిరపల్లి:నవంబరు:11 ప్రభాతవార్త :రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాబ్ మేళాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఆగిరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో చేపట్టిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. సుమారు. 248 మంది హాజరు కాగా సుమారు. 114 మంది సెలక్ట్ అయినట్లు స్కిల్ డెవలప్మెంట్ అధికారులు తెలియజేసారు. గతంలో ట్రిబుల్ ఐ, టీ, లో నిర్వహించిన జాబ్ మేళాకు సుమారు. 524 మందికి ఉద్యోగ నియామకం జరగగానూజివీడు హై స్కూల్లో జరిగిన ఉద్యోగ మేళాకు సుమారు. 98 మందికి ఉద్యోగ నియామకం జరిగిందని మంత్రివర్యులు తెలిపారు. ఈ రోజు నియామక పత్రాలు పొందిన యువతతో వర్చువల్లో మంత్రి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా చదివిన నిరుద్యోగ యువతీ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకుని మీ భవిష్యత్తు కి బంగారు బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు. గత 16 మాసాలుగా నిర్వహించిన జాబ్ మేళాలో రాష్ట్రంలో 1లక్ష ఉద్యోగాలు, నియోజకవర్గంలో సుమారు. 736 ఉద్యోగాలు నియమించామన్నారు. ప్రతీ మూడు మాసాలకు ఒక సారి జరిగే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతీ యువత ఉద్యోగ నియామకాల్లో ఏదైనా ఇబ్బంది ఉంటే నన్ను నేరుగా కలిసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చన్నారు. చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా



చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడి అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు.

# పిపిపి విధానం తోనే అదనంగా 220 మెడికల్ సీట్లు

తణుకు, నవంబర్ 11 (ప్రభాత వార్త): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిపిపి విధానంతో మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు కేటాయించడం జరిగిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. జగన్ ప్రభుత్వ విధానాలతో గత ఐదేళ్ల కాలంలో అన్ని రంగాలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. మంగళవారం తణుకులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన కారణంగా నేడు కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటుందని చెప్పారు. ఉన్న కొద్దిపాటి నిధులు రెండేళ్లలో మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కోత పడదా అనే ప్రశ్నించారు. జగన్ పాలనలో వైద్య ప్రమాణాలు పదో స్థానానికి దిగజారింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల కాలంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మించామని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి కేవలం రూ. 1500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలతో రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు పొందే అవకాశం లభించిందని చెప్పారు. ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయని పేర్కొన్నారు. 1995 –2004 మధ్యకాలంలో చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, రెవెన్యూ డివిజన్ కు ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 18 ప్రైవేటు రంగంలో 18 మొత్తం 36 మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో నడుస్తున్నాయని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కువమంది వైద్యులు కాగలిగారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాల కారణంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు



కేటాయించారని చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని... మెడికల్ కాలేజీల సీట్లు ప్రైవేటీకరించిన జగన్ నేడు మొసలి కన్నీరు కార్చుతున్నారని ఎద్దేవా చేశారు. పిపిపి విధానంలో కేంద్ర కోటాలో 15% ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదని అన్నారు. మెడికల్ కాలేజీలు నిర్మాణాలకు రాష్ట్రం నిధులను జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి ముఠా అబద్ధపు ప్రచారాలతో అలజడి చేస్తూ రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రను తిప్పి కొట్టి స్వర్ణాంధ్రను సాధించుకుని తెలుగువారు దేశంలో అగ్రస్థానంలో నిలబడాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇనుప వ్యాపారాల పరిశీలన: తాసిల్దార్ - ఘటాలదిబ్బలో ఫిర్యాదు స్పందన

పెనుగొండ, నవంబర్ 11 (ప్రభాతవార్త): పాత ఇనుము వ్యాపారాలు నిర్వహించదలచిన వారు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా పొందాలి అని పెనుగొండ తహసిల్దార్ జి. అనిత కుమారి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు, మంగళవారం ఆమె సిద్ధాంతం శివారు ఘటాలదిబ్బ ప్రాంతాన్ని సందర్శించి పాత ఇనుము వ్యాపారాలను పరిశీలించారు. తాసిల్దార్ అనిత కుమారి వివరించినట్లుగా, ఫిర్యాదు ప్రకారం అడ్డగర్ల వెంకటేశ్వరరావు ఇంటి సమీపంలో కొందరు పాత ఇనుము సామాన్ల వ్యాపారం ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. గతంలో ఉండే కొట్టులు, పాత టైర్లు కాల్చడం వల్ల ధ్వని, వాయు కాలుష్యం ఏర్పడుతున్నాయి. అలాగే, భూగర్భ జలాలు కూడా కలుషితం కావడం వలన స్థానికులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తాసిల్దార్ గుర్తించారు. ఈ నేపథ్యంలో చుట్టుపక్కల ఉన్న పాత ఇనుము వ్యాపారస్తులకు తక్షణం నోటీసులు జారీ చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబుకు తాసిల్దార్ ఆదేశాలు ఇచ్చారు. గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు, వీఆర్వోలు తదితరులు కూడా ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసిల్దార్ అనిత కుమారి స్థానికులను, వ్యాపారస్తులను ప్రభుత్వ నియమాలను పాటించాలనేది,



పర్యావరణ, ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత అవసరం అని తెలిపారు. పాత ఇనుము వ్యాపారాలపై ఈ చర్యలు కొనసాగుతాయని, సమీప గ్రామాలలో కూడా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలనలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

# పెనుగొండలో పారిశుద్ధ్య శుభ్రతా కార్యక్రమం

## సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి పర్యవేక్షణలో:

పెనుగొండ, నవంబర్ 11 ( ప్రభాతవార్త ): పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి, ఈరోజు ఉదయం నుంచే పట్టణంలోని వివిధ ప్రాంతాలను స్వయంగా పర్యటించారు. ప్రజల ఆరోగ్య రక్షణకై మలినాలను తొలగించడం, వ్యాధికారక మశకాలను నివారించడం లక్ష్యంగా ఈ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వసతి ప్రాంతాలు, అలాగే తాటికూల, కట్టెల గుడిసెలు ఎక్కువగా ఉన్న వీధులలో చెత్తను పూర్తిగా తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులు ఎండలో శ్రమిస్తున్నప్పటికీ, సర్పంచ్ స్వయంగా వారితో కలిసి ఉండి ప్రోత్సాహం అందించారు. చెత్తను సేకరించి ట్రాక్టర్ల ద్వారా తరలించే పనులను పర్యవేక్షించారు. శుభ్రత కార్యక్రమంతోపాటు మలిన ప్రాంతాలలో శానిటైజేషన్ పనులు కూడా నిర్వహించబడ్డాయి. ప్రత్యేకంగా ప్రతి వీధిలో శానిటైజర్ పిచికారీ చేయించి, దుర్వాసనలను తొలగించే చర్యలు చేపట్టారు. పట్టణంలోని కాలువలలో నిల్వ ఉన్న చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులు ముఖ్య పాత్ర పోషించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి మాట్లాడుతూ – “పట్టణం పరిశుభ్రంగా ఉండటమే ప్రజల ఆరోగ్యానికి మూలం. అందరూ తమ ఇళ్ల చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలి. పంచాయతీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి” అని అన్నారు. అలాగే, స్థానికులు ఎదుర్కొంటున్న చెత్త సేకరణ, కాలువల మూసివేత, దోమల సమస్యలపై ప్రజలతో మాట్లాడి వివరాలు



తెలుసుకున్నారు. తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బంది, పాల్గొన్నారు. ప్రజలు సర్పంచ్ ముందడుగుకు అభినందనలు తెలుపుతూ పరిశుభ్రమైన పెనుగొండ కోసం సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# మెరుపు వేగంతో రాజధాని నిర్మాణం పనులు



## ఫ్లడ్ లైట్ల వెలుతురులోనూ అమరావతి పనులు
## అందుబాటులోకి రానున్న క్వాంటం కంప్యూటర్

అమరావతి, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ రాజధాని పనులను అత్యంత వేగవంతంగా నిర్వహిస్తు న్నారు. ఏపీ ప్రభుత్వం ప్రకటించినట్టుగానే మూడేళ్ళ కాలవ్యవధిలో అమరావతి రాజధాని తొలిదశ పనులు పూర్తి చేసేందుకు పూర్తి స్థాయిలో కార్యచరణను అమలు చేస్తున్నారు.ఆయా నిర్మాణ పనులు వివిధ సంస్థలకు కేటాయించడంతో ఎవరికి కేటాయించిన ప్రాజెక్టుల్ని వారు పెద్ద ఎత్తున మ్యాన్ పవర్, వివిధ యంత్రాలను తీసుకు వచ్చి చేయిస్తున్నారు. ఒక్క గంట కూడా పనులు ఆగడం లేదు. ఇరవై నాలుగు గంటలూ పనులు జరిగేలా షిఫ్టుల వారీగా పనులు చేస్తున్నారు. దీంతో అమరావతి మొత్తం రాత్రి సమయంలో కూడా సందడిగా కనిపిస్తోంది. 2019 నాటికి 70 శాతం పూర్తయిన భవనాలను వచ్చే మార్చికల్లా అందుబాటు లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జడ్జిలు, ఆఫీసర్ల బంగాళాల్లో ఇంటీరియర్ వర్కులు జరుగు తున్నాయి. గ్రూప్ డీ ఆఫీసర్ల క్వార్టర్స్ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. అలాగే ఐకానిక్ టవర్ల నిర్మాణం కూడా జోరందుకుంది.మొత్తం పనుల టవర్లను వేర్వేరు కాంట్రాక్టర్లకు ఇవ్వడంతో ఎవరి పనులు వారు పూర్తి చేస్తున్నారు. అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఇక రోడ్ల వంటి మౌలిక సదుపాయాల పనులు వర్షాల వల్ల కొంత మందగించినప్పటికీ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాయి. రాత్రి పూట కూడా పనులు జరుగుతూనే ఉంటుతో.. మరో ఏడాదిన్నరలో చాలా వరకూ అమరావతి కళ్ల ముందు ఉంటుందని భావిస్తున్నారు. ఇకపోతే అమరావతి క్వాంటమ్ భవనం ఆకృతి ఖరారైంది. నిర్మాణ సంస్థ ప్రతిపాదన ప్రకారం, తొలి దశలో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐకానిక్ భవనం నిర్మించనున్నారు. మొత్తం వ్యాలీలో దశలవారీగా 90 లక్షల చదరపు అడుగుల మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో క్వాంటం వ్యాలీ ప్రారంభోత్సవం జరగనుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రత్యేక భవనాన్ని ఆధునిక 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో నిర్మించనున్నారు. ప్లాస్టిక్, టైటానియం మిశ్రమంతో రూపొందించిన బ్లాకులు, బయోమాస్ విధానంలో కంక్రీట్ చేసిన దృఢమైన ఇటుకలు విని యోగించనున్నారు. దీని వల్ల నిర్మాణం వేగంగా, నాణ్యతతో పూర్తయ్యే అవకాశం ఉంది. డిజైన్ ఎంపిక ప్రక్రియలో పదికి పైగా నమూనాలు పరిశీలించగా, ఎనిమిది సమావేశాల అనంతరం సీఎం చంద్రబాబు తుది మార్పులు సూచించి, అత్యుత్తమమైన డిజైన్‌కు ఆమోదం తెలిపారు. క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి కంపెనీలు పెట్టుబడులు, స్టార్టప్‌ల అవిష్కరణలు, అధునాతన ఉద్యోగావకాశాలు రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్ మ్యాప్‌లో నిలబెట్టనున్నాయి. భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అమరావతి ఒక ఇన్నోవేషన్ హబ్‌గా రూపాంతరం చెందనుందని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. మైక్రో సాఫ్ట్ ఈ కేంద్రంలో రూ.8వేల కోట్లు వరకు పెట్టుబడులు పెట్టనుంది. ముఖ్యమంత్రి తాజాగా జరిగిన సమావేశాల్లో అనుసరించిన క్వాంటం కంప్యూటర్ నిర్దిష్ట సమయానికి ముందుగానే అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. దీంతో పాటు బాహ్యవలయ రహదారి నిర్మాణం, జాతీయ రహదారుల అనుసంధానం వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.



## ఎపి సచివాలయ ఎస్‌పిఎఫ్ సిబ్బందికి
# ఉచిత కంటి పరీక్షలు

అమరావతి, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఎస్పీఎఫ్ పోలీసు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలను మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలోని ఎస్పీఎఫ్ సిబ్బంది రెస్ట్ రూమ్‌లో నిర్వహించారు. ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ డా.సియం.త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు మందడంలోని హాసిని కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో డా. రహీమ్ బాష ఈ ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయ ముఖ్య భద్రతాధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ మంగళవారం మరియు బుధవారం రెండు రోజులపాటు ఎస్పీఎఫ్ పోలీసు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బంది అంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ఎం. వెంకటేశ్వర్లు, ఎస్. రమణ, ఎం.వి. శివకుమార్‌తో పాటు ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి




గుంతకల్లు రైల్వే, నవంబరు 11 ప్రభాతవార్త: పని ఒత్తిడివల్ల అలసిపోయిన శరీరానికి, మనసుకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో వార్షిక ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రీడా పోటీలను మంగళవారం స్థానిక రైల్వే స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఆర్ఎం మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు రైల్వే యాజమాన్యం క్రీడాకారులకు అనేక అవకాశాలను, ప్రోత్సాహకాలను కల్పిస్తుందన్నారు. ఈ పోటీలు ఈనెల 15 వరకు ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, టెన్నిస్, కబడ్డీ, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బాక్స్ క్రికెట్, చిత్రలేఖనం, క్విజ్, పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం సుధాకర్, గతిశక్తి సిపిఎం రామకృష్ణ, డివిజనల్ స్పోర్ట్స్ అధికారి డాక్టర్.యం. శ్రావణ్ కుమార్, సిఎంఎస్ డాక్టర్ జీ.వి. గోపాల్ రెడ్డి, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు టిడిపి నేతల నివాళి

మంగళగిరి, నవంబరు 11 ప్రభాతవార్త: టీడీపీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యామంత్రిగా విశేష సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఏపీ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముష్తాఖ్ అహ్మద్, ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ బాష, శ్రీశైలం ఆలయ బోర్డు సభ్యులు ఏవీ రమణ, ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవి కుమార్, నేతలు మహమ్మద్ నూర్, గొట్టిపాటి రామకృష్ణ, బొద్దులూరు వెంకటేశ్వరరావు, చప్పిడి రాజశేఖర్, పోరా రామకృష్ణ, కోడూరు అఖిల్, పర్చూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతీయ విద్యా వ్యవస్థకు చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. సమగ్ర విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన దూరదృష్టి నాయకుడని, ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్



డోన్, నవంబరు 11 ప్రభాత వార్త: నంద్యాల జిల్లా డోన్‌లోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సునీల్ రాజు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని ఎసిబి డిఎస్పీ సోమన్న తెలిపారు. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పీ సోమన్న మాట్లాడుతూ వెల్దుర్తి మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతు దామ వేణుగోపాల్‌కు డోన్ మండలం జగదుర్తి గ్రామంలో తనకున్న సర్వే నెంబర్లు 20-1, 20-బి2, 27-బి2 నెంబర్లకు చెందిన (డాటెడ్‌ల్యాండ్) చుక్కల భూమిని పట్టాభూమిగా మార్చడానికి రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సునీల్‌రాజు రూ.35 వేలు లంచం డిమాండ్ చేశాడని ఫిర్యాదు చేశాడు. అయితే ఆ రైతు ఎసిబి అధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చాడన్నారు. దీంతో తాము తమ సిబ్బందితో కలిసి డోన్ తహశీల్దార్ కార్యాలయంపై దాడులు చేశామని ఆ సమయంలో డిటి సునీల్‌రాజు రూ.35 వేలు స్వీకరిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడన్నారు. లంచం డబ్బులు సాక్ష్యాలతో స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ సోమన్న, సిఐ క్రిష్ణయ్య, శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫలిస్తున్న సీఎం చంద్రబాబు కృషి

- కొత్త పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం
- ఇప్పటికే రూ.2,203 కోట్ల పెట్టుబడులు
- తాజాగా మరో రూ.2,970 కోట్లు పెట్టుబడులు
- యువతకు ఉద్యోగాలు.. రైతులు, మహిళలకు ఉపయుక్తం



కుప్పం, నవంబరు 11 ప్రభాత వార్త: తన సొంత నియోజక వర్గం అయిన కుప్పం ప్రాంతంలో సిఎం చంద్రబాబు పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమలు విస్తృతంగా ఏర్పాటయ్యేలా చర్యలు చేపట్టి సక్సెస్ సాధిస్తున్నారు. ఈనెల 8వతేది సిఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో కుప్పంలో ఏడు పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేశారు. ఆదిత్య బిర్లా గ్రూప్, ఏస్ ఇంటర్నేషనల్‌సంస్థ, ఎస్‌విఎఫ్ సోయా, మదర్ డెయిరీ, శ్రీజ మిల్క్ డెయిరీ ప్రొడక్ట్ కంపెనీ, ఇ-రాయిస్ సంస్థ, అలీప్ సంస్థలు మొత్తం 2203కోట్లతో పెట్టుబడులు కుప్పం ప్రాంతంలో పెడుతున్నాయి. తాజాగా కుప్పంలో మరో రూ.2970 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు మరో రెండు సంస్థలు ము ందుకు వచ్చాయి. వాటిలో కోల్‌కత్తాకు చెందిన ఎప్‌పి ఎస్ఎల్ సంస్థ ఏకంగా రూ.2081 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. అలాగే వాసంగ్ ఫుట్‌వేర్ తయారీ పరిశ్రమ రూ.889 కోట్లతో ముందుకు వచ్చింది. ఈరెండు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది. కుప్పం ప్రాంతంలో చదువు కున్న యువతీ యువకులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేలా సిఎం చంద్రబాబు టార్గెట్ నిర్ణయిం చుకున్నారు. సుమారు యాభై నుంచి అరవై వేల మంది ఉపాధి పొందేలా కుప్పంలో పరిశ్రమల ఏర్పాటు దారులతో ముందే చర్చిస్తున్నారు. పరిశ్ర మల ఏర్పాటుకు ముందే పలు ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలతో కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ), వన్‌ఎంవన్‌బి సంస్థ ద్వారా యువతీ యువకులకు జాబ్ మేళాలు సైతం నిర్వహి స్తున్నారు. కుప్పం నియోజకవర్గ ంలో ఏర్పాట య్యే పరిశ్రమలు ఈ ప్రాంత రైతులు, మహిళ లకు ఉపయోగపడేలా సైతం సిఎం చంద్రబాబు చొరవ చూపుతున్నారు. డెయిరీ, దాణా, పాల ఉత్పత్తులు తయారీ పరిశ్రమలతో పాటు ఇ-ఆటోలు, ఇ- టువీలర్లు, ఐఫోన్ చిప్ తయారీ పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చొరవ చూపారు. వీటితో పాటు మహిళలు కూడా చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు నిర్వహించుకునేందుకు చర్యలుచేపట్టి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను సైతం నిర్మించేలా చర్యలు చేపట్టారు. కుప్పం నియోజకవర్గం కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లో ఉంది. పరిశ్రమలకు అవసరమైన భూమి, విద్యుత్, నీటి వసతికి కొదువ లేదు. ఇక్కడ నుంచి మంచి రోడ్, రైల్ కనెక్టివిటీ సౌక ర్యాలు ఉన్నాయి. కుప్పంతో పాటు సమీపం లోని హోసూరులో సైతం ఎయిర్‌పోర్టులు నిర్మితం కానున్న నేపథ్యంలో ఎయిర్ కనెక్టివిటీ సైతం అందుబాటులో వస్తుంది. ప్రభుత్వం కూడా కుప్పానికి వచ్చే పరిశ్రమలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంలో అనుమతులు మంజూరు చేయడంతో పాటు పలు రాయితీలు కల్పిస్తుండ డంతో పారిశ్రామిక వేత్త లు 'ఛలో కుప్పం' అంటూ ముందుకు వస్తున్నారు. సిఎం చంద్ర బాబు చొరవతో కుప్పానికి మున్ముందు మరిన్ని పరిశ్రమలు సైతం రానున్నాయి. అందుకు తగు రీతిలో ప్రభుత్వం కడ ద్వారా చర్యలు చేపడుతోంది.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో 19న స్వర్ణమ్మ హారతులు



శ్రీకాళహస్తి, నవంబరు 11 ప్రభాతవార్త: ఈ నెల 19న శ్రీకాళహస్తీశ్వరాలయం 'స్వర్ణమ్మ హారతులకు' సన్నా హాలు చేస్తున్నా రు. కృష్ణ పుష్కరాల సందర్భంగా నిర్వ హించే నదీ హారతులను శ్రీకాళ హస్తీశ్వరాలయం కార్తీక మాసం అమావాస్య సందర్భంగా నిర్వహించటం ఆన వాయితిగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కార్తీక మాసం అమా వాస్య అనెల 19 వస్తుంది. బుధవారం స్వర్ణముఖి నదిలో అంగరంగ వైభవంగా 'నదీ హారతులు' నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతు న్నాయి. ఈ మేరకు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్ ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికి దిశ దేశ నిర్దేశం చేసారు. ఈ మేరకు ఏర్పాట్లను చేపడుతున్నారు.

### ఫిబ్రవరి 10 నుంచి 23 వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తీశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ఫిబ్రవరి 10 నుంచి 23 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఇఓ డి.బాపిరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 10న కన్నప్ప ధ్వజారోహణ, 11న స్వామి ధ్వజారోహణ, 12న భూత వాహనం, 13న గంధర్వరాత్రి, 14న శేషవాహనం, 15న మహాశివరాత్రి పర్వదినం, 16న వేకువ జామున లింగోద్భవం, మధ్యాహ్నం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, 17న స్వామి అమ్మవార్ల కళ్యాణం, స్కందరాత్రి, 18న సభాపతి కళ్యాణం 19న గిరి ప్రదక్షిణం, 20 వసంతోత్సవం, ధ్వజావరోహణం, 21 పల్లకి సేవ, 22 ఏకాంత సేవ, 23న శాంతి అభిషేకాలు నిర్వహించుటకు అర్చకులు తేదులు ఖరారుచేసినట్లు ఇఓ బాపిరెడ్డి వివరించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టామని వివరించారు.

## నీటి సంరక్షణలో నెల్లూరుకు అవార్డు

నెల్లూరు కలెక్టరేట్, నవంబరు 11 ప్రభాతవార్త: నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 నేషనల్ అవార్డు లభించింది. నవంబర్ 18న న్యూ ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు ప్రదానం చేయనున్నారని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను కలసి పుష్ప గుచ్ఛం అందించి పీడి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమిష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం. ఈ కార్యక్రమం ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగిందన్నారు. ఈ విజయానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఇచ్చిన అమూల్య సూచనలు పాటిస్తూ, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజల సమిష్టి కృషితో సాధించామని పీడి గంగాభవాని ఆ ప్రకటనలో తెలిపారు.



## ఎపిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 11 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి నారాయణ అన్నారు. మంగళవారం కాకినాడ ఎంకరేజ్ పోర్టు వద్ద జిల్లా పరిశ్రమలు ఏపీఐఐసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశ్రమలు ఉపాధి కల్పన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పి నారాయణ పాల్గొని పలు పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, పరిశ్రమల స్థాపనకు కాకినాడలో ఉన్న ప్రత్యేక వనరులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి కాకినాడ జిల్లాలో 4 ఎంఎస్‌ఈలకు వర్చువల్ గా శంఖుస్థాపన చేశారు. అనంతరం కాకినాడ పోర్టులో ఎంపటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ, పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ల ఏర్పాటుకి శిలాఫలకాలను మంత్రి నారాయణ.. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.



# మాదకద్రవ్యాలపై పోరు ఉధృతం చేయాలి

- డగ్స్ హాట్ స్పాట్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- నెలనెలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను చైతన్య పరచాలని, దీనికై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో ఎన్ కార్డ్ నషా ముక్త్ భారత్ అభియాన్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించిన అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ. జిల్లాలో 217 డ్రగ్ హాట్ స్పాట్లను గుర్తించినట్లు చెప్పారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతినెలా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఒక అవగాహన ర్యాలీని నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం, నిల్వ, రవాణా, అమ్మకం ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం నేరమని, వీరికి 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని చెప్పారు. సామాజిక బాధ్యతగా మాదకద్రవ్యాల నిరోధానికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యుల చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, ఈగల్ సీఐ ఎం.రవీంద్ర, ఎస్సై ఎం.వీరాంజనేయులు, ఎస్ఆర్ఆర్ సివిఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లలో విస్తృత తనిఖీలు

గుంతకల్లు రైల్వే, నవంబరు 11 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ప్రధాన రైల్వే స్టేషన్లలో నిఘా వర్గాలు, పోలీసులు విస్తృత భద్రతా తనిఖీలను ముమ్మరం చేశారు. న్యూఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడు సంఘటన దృష్ట్యా, రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జి.ఆర్.పి.) దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులు, రైల్వే ఆస్తుల భద్రత చర్యలను ముమ్మరం చేశారు. ఆర్.పి.ఎఫ్, జి.ఆర్.పి, బాంబు గుర్తింపు, నిర్వీర్య బృందాలు (బి.డి.డి.ఎస్)/ డాగ్ స్క్వాడ్‌లు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, కర్నూలు, నిజామాబాద్, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, గుంటూరు, నాందేడ్, ఛత్రపతి సాంభాజీ నగర్, గుంతకల్లు, తిరుపతి, అనంతపురం తదితర ముఖ్యమైన స్టేషన్లలో విస్తృత సంయుక్తంగా భద్రతా తనిఖీలు నిర్వహిస్తు న్నారు. ప్లాట్‌ఫారమ్‌లు, వెయిటింగ్ హాళ్లు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, క్లోక్ రూమ్‌ల పార్కింగ్ జోన్‌లు, రైళ్లలో విధ్వంస నిరోధక తనిఖీలు చేపట్టారు. ప్రయాణీకుల తనిఖీ, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లు (ఎచ్.ఎచ్.ఎం.డి.లు) ఉపయోగించి సామాను స్క్రీనింగ్, రైళ్లు, స్టేషన్ ప్రాంగణాలలో ఆకస్మిక తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుత భద్రతా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రేయింబవళ్ళు నిఘా వ్యవస్థను బలోపేతం చేసామన్నారు. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకులందరు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బందికి సహకరించాలని, సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని కల్పించడానికి దోహదపడాలని కోరారు.

# పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 11 ప్రభాతవార్త: వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్‌తో కలిసి ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ తనిఖీలు చేపట్టారు. ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి అశోక్ కుమార్ మీడియాతో చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. గంజాయి రవాణా చేసేవారిపై, విక్రయించే వారిపై,సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియాలో వేధింపులు తదితరి అంశాలపై బాల బాలికలకు శక్తి టీంలతోపాటు స్థానిక ఎస్సైలతో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం ఎస్సైలు ఎస్ లక్ష్మీకాంతం, ఎన్ రామలింగేశ్వరరావు, ఎల్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గింది

గతేడాది కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య తగ్గింది అని ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ తెలిపారు. జగ్గంపేట సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీస్ సంక్షేమ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్ ప్రమాదాలను అరికట్టడానికి తమ వంతు సహాయక చర్యలు చేపడుతున్నా మన్నారు. అదే విధంగా రాత్రి సమయాల్లో ప్రయాణించే లారీ డ్రైవర్లను చల్లటి నీళ్లతో ముఖాలు కడుక్కోవాలని, కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలని అవగాహన తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజ్ జగ్గంపేట సిఐ వైఆర్‌కే శ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సైలు రఘునాథరావు, శివనాగబాబు, సతీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## విద్యార్థులకు మహిళా ఎంపి నజరానా

ఎస్ఎస్ఎల్సీలో టాపర్లుగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులకు 'దిల్లీ టూరి'న బహుమతి ఇచ్చారు ఎంపీ ప్రభ మల్లికార్జున్. అయితే ఆమె ప్రత్యేకంగా ప్రభుత్వ విద్యాలయాల్లో చదివి వారినే ఎంపిక చేసుకున్నారు. 'గ్రామీణ విద్యార్థులు చాలామంది విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలు ఎక్కువగా ఉంటారు. అయినా ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివితేనే సాధించగ వాటిలో చేరుతుంటారు. దీన్నే మార్చాలి. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచాలన్న ఉద్దేశంతో దీన్ని ప్రారంభించా. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున విద్యార్థుల్లోనూ గెలవాలన్న కోరిక రగల్చాలి. వాళ్లలో సాధించగలరన్న నమ్మకాన్ని పెంచాలన్నదే నా ప్రయత్నంఖి అంటారు ప్రభ. ఇందుకోగా దేవనగరి పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ఎంచుకుంటారు ఆమె పర్యటనలో భాగంగా విద్యార్థుల ఇండియా గేట్, కుతుబ్ మీనార్, ఎర్రకోట... వంటి చారిత్రక ప్రదేశాలన్నీ పర్యటిస్తారు. వీళ్ల ప్రయాణం, బస, ఆహార ఖర్చులన్నీ ప్రభ స్వయంగా భరిస్తున్నారట. డబ్బులను బహుమతిగా ఇస్తే ఖర్చు అవుతుంది. కానీ టూర్ రూపంలో వచ్చిన అనుభవం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పైగా వీళ్లను చూసి ప్రస్తుత బ్యాచ్ విద్యార్థులూ పొందుతారు. బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానుప్రభా మల్లికార్జున్. ◻

## గమ్యానికి గమకం

**ఇహపరాలకు సంబంధించిన** విషయాలను ప్రస్తావించింది సుపర్ణసూక్తం. సుపర్ణం అంటే రెండు రెక్కలున్న ప్రాణి. కొమ్మపైనున్న రెండు పక్షుల్లో ఒకటి రావిపళ్లు తింటోంది. రెండోది చూస్తోంది. ఒకటి కర్మఫలం అనుభవించే జీవాత్మ. రెండోది కర్మకు తగ్గ ఫలాన్ని నిర్ణయించే పరమాత్మ. సుపర్ణ శబ్దం సూర్యుడికి, గరుత్మంతుడికి, జీవాత్మకు సమానం. కర్మసాక్షి అయిన సూర్యుడికి పగలూ రాత్రి, గరుత్మంతుడికి శక్తి, భక్తి.. జీవుడికి ప్రాణం, జ్ఞానం రెక్కలతో సమానం. మనిషిలో సూర్యుడి ద్వారా ప్రాణశక్తి, గరుడుకి ద్వారా సూక్ష్మబుద్ధి ప్రవేశించి జీవాత్మను జీవుడిగా మార్చాయి. అతడిలోని చైతన్యం కర్మలకు పురిగొలిపి కర్మఫలాలను తినిపిస్తుంది. అందుకే అతడు రాగ ద్వేషాలకూ, కష్ట సుఖాలకూ ఆహారమౌతాడు. మనిషి భోక్తాసుపర్ణుడు. స్వార్థం రెక్క విప్పితేన సుడిగుండం, త్యాగం రెక్క విప్పితే మోక్షగుండం. సూర్యుడు ఆత్మకారకుడు. పగలంతా లోకాలను వెలిగించి, రాత్రి పడమటి సముద్రంలో తల దాచుకుంటాడు. రెక్కలార్చి గగన విహారం చేసే ఎర్రని పక్షి, నీటిని పీల్చుకుని, వర్షం కురిపిస్తుంది, తృప్తినిస్తుంది. జీవరాశిని రక్షిస్తుంది అని రుగ్వేదం సూర్యుణ్ణి వర్ణిస్తుంది. గరుత్మంతుడు తల్లి దాస్యం తప్పించడానికి స్వర్గాన్ని జయించి అమృతం తెచ్చాడు. పని పూర్తయిన వెంటనే తిరిగెళ్లి అమృతకలశాన్ని ఇంద్రుడికే సమర్పించాడు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ వైరాగనయంతో జీవన్ముక్తిని పొందడమే జీవిత పరమార్థం, నిష్కామకర్మం మార్గమే గమ్యానికి గమనకం. ◻

## సీజన్ మారితే ఆరోగ్య సమస్యలు

**కాలం మారినప్పుడల్లా... అనారోగ్య సమస్యలు బాధిస్తుంటాయి. అవి దూరం ఉండాలంటే... మనమూ అందుకు తగ్గట్లు జీవనశైలిలో, తీసుకునే ఆహారం పద్ధా మార్పులు చేసుకోవాలి.**

✦ మారిన వాతావరణ పరిస్థితులకు తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తేలిగ్గా అరిగే పదార్థాలను ఎంచుకోవాలి. సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. ముందుగా ప్రభావితం అయ్యేది పిల్లలే. అందుకే, వారికి తప్పనిసరిగా కాచి చల్లా ఇవ్వాలి. వేడివేడిగా భోజనం పెట్టాలి. వాతావరణం చల్లగా ఉంది కదా... దాహ లేదని నీళ్లు తాగడం మానేయొద్దు. కనీసం ఐదారు గ్లాసులైనా తాగాలి. ✦. సాధ్యమైనంత వరకూ ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పదార్థాలను తీసుకోవద్దు. అలానే ఆహారాన్ని వేడి చేయడమూ మంచిది కాదు. ఖాళీ లేదనే కారణంతో ప్యాకెట్ ఆధారపడొద్దు. బదులుగా తాజా పండ్లూ, కూరగాయలు తినడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ✦ డీహైడ్రేషన్ తలెత్తకుండా ద్రవ పదార్థాలను తీసుకోవాలి. రోగనిరోధక శక్తి లోపి నారింజ, ఉసిరి, నిమ్మ, జామ వంటి పండ్లను తీసుకోవాలి. వంట కాల్లో పసుపు అల్లం, జీలకర్ర, వాము ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి.



✦ బెడ్‌షీట్లను , దిండ్లను వారానికోసారి మార్చడం, టవల్స్‌ని ఇన్‌ఫ్రెండెంట్ ఉతకడు చేయాలి. మిమ్మల్ని అన్నింటినీ ఆరోగ్యంగా ఉంచుతాయి. ◻

## ఆలస్యంగా నిద్రపోతే ..

నిద్రపోయి తొందరగా మేల్కోవాలి... చాలామంది చెప్పే విజయ సూత్రాల్లో ఇది ఓ ఇల్లు, ఆఫీసు పనులతో రకరకాల సమయాల్లో నిద్రించే అమ్మాయిల శాతమూ ఎక్కువే కదా! అలాంటి వారికి విజయం దక్కనట్లేనా? అంటే కాదని అంటున్నాయి తాజా అధ్యయనాలు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో నిద్రవేళలు, మెదడు పనితీరుపై వాటి అధ్యయనాలు జరిగాయి. పరిశోధన కోసం 26వేలమందిని ఎంపిక చేస్తారు. అందులో వాళ్ల రీజనింగ్, ప్రతి స్పందించడం, జ్ఞాపకశక్తి, తెలివితేటలను పరీక్షించారట. నిద్రనుంచి మేల్కొనే అలవాటు వారికంటే ఆలస్యంగా నిద్రించే వారే చురుగ్గా ఉన్నారనీ, వాళ్ల ఐక్యూ కూడా ఎక్కువగా ప్రస్తావించారు. మామూలుగా వేకువ జామున లేచిన వారు పని చేయగల సామర్థ్యం నీ అనుకుంటాం. కానీ, ఈ పరిశోధనలను బట్టి చురుకుదనం అనేది మనం నిద్రలేచే సమయాన్ని బట్టి ఉంటుంది, ఆ నిద్ర ఎంత నాణ్యంగా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుందన్నది నిపుణుల అభిప్రాయం. గాఢ నిద్ర వల్ల జ్ఞాపకశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, ఉత్పాదకతలు పెరుగుతాయి. తొందరగా నిద్రలేవాలనే ఉద్దేశంతో చాలామంది చాలా నిద్ర పోతున్నారట. దీనివల్ల.... నిద్రలేమి సమస్యలు వచ్చి, అవి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయట. ప్రతిఒక్కరికీ జీవగడియారాలు వేరుగా ఉంటాయి. ◻

## సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తాం..



సాంకేతికత పెరిగే కొద్దీ... సైబర్ నేరగాళ్లు రోజుకో రకమైన వ్యూహంతో దాడులు చేస్తున్నారు. వారెన్ని పన్నాగాలు, ఎత్తులు వేసినా... వాటన్నింటినీ నిరోధం తొక్కి పెట్టే పరిశోధనల్లో దిట్టగా మారారు ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ శ్వేతా ప్రేమ్ అగర్వాల్. క్రిప్టోగ్రాఫర్‌గా ఆమె అందజేస్తున్న సేవలకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్... 'విజ్ఞాన యువ శాంతి స్వరూప్ భట్నాగర్' అవార్డును ప్రకటించింది.

**ఈ అవార్డు... గత** 10ఏళ్లుగా నేను చేసిన పరిశోధనలకు దక్కిన గుర్తింపు మాత్రమే కాదు... క్రిప్టోగ్రఫీకి ఇచ్చిన ప్రాధాన్యతగానూ భావిస్తున్నా. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. ప్రస్తుతం ఐఐటి మద్రాస్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. క్రిప్టోగ్రాఫర్‌గా నా బృందంతో కలిసి డేటా సేఫ్టీపైనా పనిచేస్తోంది. క్రిప్టోగ్రఫీ...సైబర్ భద్రతకు వెన్నెముక. సమా చారాన్ని సురక్షితంగా ఉంచడానికీ, దాని గోప్యత, సమగ్రత, ప్రామాణికత కాపాడటానికీ గణిత శాస్త్ర సూత్రాల ఆధారంగా కోడెడ్ అల్గారిథమ్‌లు, హాష్‌లు సైన్‌లను దీనికి ఉపయో గిస్తాం. ఇందులో పోస్ట్ క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ మరొకటి. క్వాంటమ్ కంప్యూటర్ల నుంచి సైబర్‌భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశాలు ఎక్కువ. ఈ దాడులను సైతం ధీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన అల్గారిథమ్‌ను రూపొందించిన పనిలో ప్రస్తుతం ఉంది.

**సవాళ్లు దాటుకుంటూ...**

మాది పుణె. మధ్యతరగతి కుటుంబం. నాన్న టాటా టెక్నాలజీస్‌లో పనిచేసి రిటైరయ్యారు. అమ్మ టీచర్. వీరి పెంపకం వల్లే నాకు సమాజం మీద మంచి దృక్పథం ఏర్పడింది. చిన్నతనం నుంచి గణితం, సైన్స్ అంటే ఎంతో ఇష్టం. కాలేజీ పరిశోధక పుస్తకాలు చదివేదాన్ని. బ్రియాన్ గ్రీన్ రాసిన 'ది ఫ్యాబ్రిక్ ఆఫ్ ది కాస్మోస్' పుస్తకం నన్నెంతో ప్రభావితం చేసింది. కొత్త విషయాలు తెలుసుకునేందుకు పరిశోధన మీద ఆసక్తి పెంచింది. ఇందుకోసమే విదేశీ యూనివర్సిటీల్లో చదివేందుకు దరఖాస్తులు పెట్టాను. యూఎస్‌లో మాస్టర్స్, పిహెచ్‌డి చేసే అవకాశమొచ్చింది. అప్పట్లో స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రిప్టోగ్రఫీపై ప్రొఫెసర్ డాన్ బోనే చెప్పిన విషయాలకు ప్రభావితమయ్యా. దీని గురించి తెలుసుకుందామని పరిశోధనా మొదలు ఎట్టాను. క్రిప్టోగ్రఫీ.. చెస్ ఆటలా ఉంటుంది. డేటా చోరీకోసం నేరగాళ్లు సాంకేతికతను బ్రేకే చేసూనచూస్తూ ఉంటారు. దాని అడ్డుకునేందుకు పావులు కదుపుతుండాలి. సైబర్‌నేరగాళ్లు చాలా తెలివిగా వ్యవహరిస్తుంటారు. అంతుచిక్కనట్లుగా ఉండే వారి పన్నాగాల్ని పసిగట్టి పరిష్కారం చూపే అలానగరిథమ్ రూపొందించాల్సి ఉంటుంది. డేటా సెక్యూరిటీపరంగా పనిచేసే అనేక విభాగాల్లో నరకిప్టోగ్రఫీ ఒకటి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యా. ఐఐటి మద్రాస్‌లో ప్రొఫెసర్ గా చేరి దీనిమీద పరిశోధనలు. చేయడం ఆరంభించా. ◻



## పిండి ఎక్కువగా పులియకుండా !

పులియబెట్టిన ఆహార పదార్థాలు ఆరోగ్యానికి మంచివన్న విషయం! అలా అతిగా పులిసినా ఆరోగ్యానికి ప్రమాదమే అంటున్నారు నిపుణులు. అందుకోసం పోషకాలు నశించిపోవడంతో పాటు ఆ పదార్థం రుచి, వాసన. ఇడ్లీ/దోసె పిండి కూడా అంతే! వీటిని ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆగిపోతుందని, అందుకే అవి ఎక్కువ కాలం పాటు తాజాగా ఉంటాయన చాలామంది. కానీ ఫ్రిజ్‌లో పెట్టినా పులిసే ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని, ఈ పదార్థాన్ని లోలోపల పాడైపోయేలా చేస్తుందని చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలు తప్పవట!** అయితే ఇలా అతిగా పుసిన పిండిని తీసుకోవడం వల్ల కడుపులో మంట, అజీర్తి, ఇన్ఫెక్షన్ వంటి జీర్ణక్రియ సమస్యల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు భావిస్తున్నారు. టెక్చర్లలో మార్పులతో పాటు.. నోటికి పుల్లగా తగిలినా, వాసనలో తేడాలొచ్చినా, పిండి ఉపరితలంపై నూనెలాంటి లేయర్ ఏర్పడినా.. ఇలాంటి పిండిని బయటపడేయడమే ఉత్తమం. పిండి రుబ్బిన 24 గంటల్లోనే దాన్ని పూర్తిగా వాడేయా లని, తాజ వీటిని తయారుచేసుకోవడమే ఆరోగ్యానికి శ్రేయస్కరం అంటున్నారు.

**ఎక్కువగా పులియకుండా ...** ✦ దోసె పిండి అధికంగా పులియకుండా ఈ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు. ✦ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు పిండి కొన్ని గంటల్లోనే పులిసే అవకాశం ఉంటుంది



ఉన్నప్పుడు గంటలు గడిచినా అది పులవదు. ఈ పిండి రెండింతలైందంటే అది చెక్కగా పులిసినట్లు లెక్క అని గుర్తుపెట్టుకోండి. అప్పుడు తీసి ఫ్రిజ్‌లో పెట్టేస్తే సరిపోతుంది. 3జ కొంతమంది పిండి ఫ్రిజ్‌లో పెట్టడం మర్చిపోతుంటారు. దీనివల్ల కూడా ఎక్కువగా అవకాశం ఉంటుంది. కాబట్టి అలారం/ టైమర్ సెట్ చేసుకొని.. చెక్ చేసి మరీ పిండిని ఫ్రిజ్‌లో పెట్టాలి. ✦ పిండి బాగా చల్లగా ఉందనో లేదంటే దోసెలు వేయాలనుకున్న ప్రతిసారి తీసి బయ ఎందుకనో.. కొంతమంది నిద్ర లేవగానే ఈ బ్యాటర్ గిన్నెను ఫ్రిజ్‌లో నుంచి తీసి బయటపెట్టేస్తారు. దీనివల్ల కూడా ఎక్కువగా పులిసే ప్రమాదం ఉంది. కాబట్టి అవసరం పిండిని ఫ్రిజ్‌లోనుంచి తీయడం మంచిది. ✦ మోతాదుకు మించి మినప్పప్పు ఉపయోగించినా పిండి ఎక్కువగా పులిసే అవకాశం ఉంటుంది! ఎందుకంటే మినప్పప్పు పులిసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కాబట్టి ఎక్కువగా వేయకుండా తగినంత మేరకే వాడేలా జాగ్రత్తపడాలి. ✦ మెంతులు పులిసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కాబట్టి వీటిని కూడా ఎక్కువగా వాడకపోవడం మంచిది అంటున్నారు నిపుణులు. ◻

# తెర

## కొత్త సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది



శివమేడ్ ఫర్ వన్ అండ్ ఓన్లీ నాగార్జున. ఆయన్ను తప్ప మరొకరని ఊహించు కోలేను. శివ రీరిలీజ్ 4ఠి డాల్బీ ఆట్మాస్‌లో గ్రేట్ ఎక్స్ పీరియెన్స్ ఇస్తుంది: రామ్ గోపాల్ వర్మ

కింగ్ నాగార్జున ఆల్ టైం కల్ట్ క్లాసిక్ 'శివ' బాక్సాఫీసు రికార్డులుని తిరగరాస్తూ ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ', 'ఆఫ్టర్ శివ'గా రీడిఫైన్ చేసింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ 50 ఇయర్స్ సందర్భంగా శివ చిత్రాన్ని 4ఠి డాల్బీ ఆట్మాస్‌లో నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. నాగార్జున గారు శివ ఒక ట్రెండ్ సెట్టర్ ఫిల్మ్ అవ్వడానికి కారణం ఏమని భావిస్తున్నారు?రాము స్ట్రాంగ్ విజన్, కన్విక్షన్తో వచ్చారు. సినిమాని ఇలా కూడా తీయొచ్చని చూపించారు. నేను కూడా చాలాసార్లు ఎందుకు ఇది కల్ట్ సినిమా అయిందని భావిస్తుంటాను. సంథింగ్ మ్యాజిక్ జరిగింది. నాగార్జున గారు అమల గారిని స్క్రీన్ మీద చూసినప్పుడు ఎలా అనిపించింది?నోస్టాలజిక్ ఫీలింగ్. సినిమా చూసినప్పుడు అమల ఊర్లో లేదు. couldn"t take my eyes off you అని మెసేజ్ పెట్టాను( నవ్వుతూ ) . సినిమా చూస్తున్నంతసేపు ఫెంటాస్టిక్ మెమ సినిమాలో ప్రతిదీ గ్రేట్ మెమరీ. నాగార్జున గారు శివ చూసిన తర్వాత నాన్నగారు ఏమన్నారు?సినిమా చాలా పెద్ద హిట్. చాలా మంచి సినిమా చేశావ్. ఇది ఎక్కడికి వెళ్లి ఆగుతుందో తెలియదు అన్నారునాగార్జున గారు నాగచైతన్య అఖిల్ శివ సిమాని సీక్వెల్ చేస్తే మీరు యాక్సెప్ట్ చేస్తారా?వాళ్లకి అంత కరేజ్, గట్స్ ఉన్నాయని నేను అనుకోవడం లేదు (నవ్వుతూ) నేను బయట ఒక హిట్ కొట్టిన తర్వాతే నాగార్జున ని అప్రోచ్ అవుతాను(రాంగోపాల్ వర్మ)



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ RT76తో అలరించబోతున్నారు . SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హాయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈరోజు, మేకర్స్ హ్యుమరస్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను రిలీజ్ చేశారు.దర్శకుడు

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

కిషోర్ తిరుమల వాయిస్ ఓవర్‌లో వివరించిన టెంపుల్ అనౌన్స్మెంట్ తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ అనౌన్స్మెంట్ గురించి రవితేజ క్యారెక్టర్ మాట్లాడుతూ.. 'నా జీవితంలోని ఇద్దరు ఆడాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్ ఏఐ అన్నిటిని అడిగాను. మేబి వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా కన్ఫ్యూజ్ చేశాయి. రవితేజ చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎంటర్టైనర్ చేయడం రిఫ్రెషింగ్‌గా ఉంది. తన అద్భుతమైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తన వెర్సటిలిటీని ప్రజెంట్ చేశారు. దర్శకుడు కిషోర్ తిరుమల టచ్‌తో టైటిల్ ఫ్యామిలీ ఫీలింగ్ కలిగించింది. గ్లింప్స్ చూస్తే సినిమా పక్కా ఎంటర్టైనింగ్‌గా, మనసుని హత్తుకునేలా ఉండబోతోందని అనిపిస్తోంది.

## 'పిఠాపురంలో' టైటిల్ ఆవిష్కరణ



'ప్రేయసి రావే' ఫేమ్ మహేష్‌చంద్ర దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పిఠాపురం'లో దీనికి ఉపశీర్షిక 'అలా మొదలైంది'. డా. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్,మణిచందన, సన్నీ అఖిల్, విరాట్, సాయిప్రణీత్ , శ్రీలు, ప్రత్యూష తదితరులు ఈ చిత్ర ప్రధాన తారాగణం. మహేష్‌చంద్ర సినిమా టీమ్ పతాకంపై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి (గోదారి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా 'టైటిల్ పోస్టర్‌ని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ'ఈ సినిమా కాన్సెప్ట్ గురించి దర్శకులు చెప్పారు. మంచి సందేశాత్మక చిత్రంగా అనిపిస్తోంది. యువతరం కుటుంబ సమేతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, ఎలా ఎదగాలనే సందేశం ఈ సినిమాలో ఉంది. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాల్థి అని చెప్పారు. డా.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇవాళ సమాజంలో ఏం జరుగుతుందనే పాయింట్‌ని దర్శకుడు మహేష్‌చంద్ర అద్భుతంగా డీల్ చేశాడు. నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఇది మూడుకుటుంబాల కథ. ఈ ఇంటర్‌నెట్ యుగంలో తల్లిదండ్రులంటే గౌరవం కనబరచని యువతకు కనువిప్పు కలిగించే చిత్రం ఇది' అని పేర్కొన్నారు.

## 'సిగ్మా'ఫస్ట్ లుక్ రిలీజ్

దక్షి ణాదిలోని అత్యంత విశ్వసనీయ, హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్లోబల్ ప్రమోషనల్ రీచ్ గల ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో జాసన్ సంజయ్ దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ కామెడీ"సిగ్మా" చిత్రం 65 రోజుల



షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు అనౌన్స్ చేశారు. నాలుగు నెలల పాటు జరిగిన షూటింగ్ ఇప్పుడు సినిమా షెడ్యూల్‌లో 95 పూర్తయింది. లైకా ప్రొడక్షన్స్ సీఈఓ తమిళ్ కుమారన్ మాట్లాడుతూ..డైరెక్టర్ జేసన్ సంజయ్ తన మాట ప్రకారం అద్భుత మైన రిజల్ట్ అందించారు. 65 రోజుల్లో 95 షూటింగ్ పూర్తి చేయడం, ముఖ్యంగా ఒక డెబ్యుట్ డైరెక్టర్‌గా, అసాధారణ విజయమే. లైకాతో ఆయన దర్శకత్వ ప్రయాణం విజయ వంతంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం తమిళం, తెలుగు భాషల్లో రూపొందుతున్న ఈ చిత్రం చెన్నై, సేలం, తలకోన, థాయ్‌లాండ్ ప్రాంతాల్లో షూట్ చేశారు. లైవ్ లొకేషన్లు, ప్రత్యేకంగా రూపొందించిన సెట్లతో ఒక అద్భుతమైన అడ్వెంచర్ ఎక్స్‌పీరియెన్స్‌ని ప్రేక్షకులకు అందించబోతోంది.

## 'సంతాన ప్రాప్తిరస్తు' 14న విడుదల

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరి ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్



రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ బాబీ, సందీప్ రాజ్, శైలేష్ కొలను, బీవీఎస్ రవి, ప్రొడ్యూసర్ లగడపాటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాలిరిసిస్ట్ బాలవర్ధన్ మాట్లాడుతూ ఈ సినిమాలో అనుకుందొకటిలే అయ్యిందొకటిలే పాటను రాశాను. ఈ పాటను వెన్నెల కిషోర్ గారు పాడారు. డైలాగ్ రైటర్ కల్యాణ్ రాఘవ్ మాట్లాడుతూ నేను మా మూవీ ట్రైలర్ లాంఛ్ లోనే చెప్పాను. మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ మాట్లాడుతూ ఈ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. అన్నారు.నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ మూవీ ప్రివ్యూ చూసిన కొద్దిమందిలో నేనూ ఉన్నాను. డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" టైటిల్ అనౌన్స్ చేసిన ప్పుడు ఫ్యామిలీ ఆడియెన్స్ కు ఇలాంటి టైటిల్ ఇబ్బంది అవుతుందేమో అని కొందరు అన్నారు.కానీ మా ప్రొడ్యూసర్స్ ఈ టైటిల్ కథకు యాప్ట్ అని నమ్మి అదే టైటిల్ కొనసాగించారు. ప్రొడ్యూసర్ అప్పిరెడ్డి మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్, ట్రైలర్ చాలా బాగున్నాయి. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. ఎంటర్ టైన్‌మెంట్ ఉన్న ఒక క్లీన్ ఫ్యామిలీ మూవీ నిర్మించాం. నిర్మాత నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి దగ్గర నుంచి మా సినిమాకు రిలీజ్ ముందే మంచి అప్లాజ్ వస్తోంది. సినిమా హిట్ అనే పాజిటివ్ నెస్ కనిపిస్తోంది. "హీరోయిన్ చాందినీ చౌదరి మాట్లాడుతూ ఈ స్క్రిప్ట్ వినగానే ఇప్పుడున్న సమాజంలో చెప్పాల్సిన కథ ఇది అనిపించింది. మనకు ఫెర్టిలిటీ సెంటర్స్ చాలా పెరిగాయి అన్నారు. హీరో విక్రాంత్ మాట్లాడుతూ కెరీర్ పరంగా సాఫ్ట్ వేర్‌లో ఉన్నా, నాకు మూవీస్ అంటే ప్యాషన్ ఉండేది. గతంలో ఒక సినిమా చేశా అది అనుకున్న ఫలితాన్ని ఇవ్వలేదు.



## గ్రాండ్‌గా 'రాబందు' ట్రైలర్

శ్రీమతి పులిజాల నరసమ్మ సమర్పణలో పులిజాల ఫిల్మ్స్ పతాకంపై ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేష్ రాజ్, బ్రహ్మానందం రెడ్డి నటీ నటులుగా జయశేఖర్ కల్లు. దర్శకత్వంలో పులిజాల సురేష్ నిర్మించిన చిత్రం "రాబందు". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్దమైన సందర్భంగా చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ట్రైలర్ రిలీజ్ చేసి యూనిట్ అభినందనలు తెలియచేశారు. అనంతరం గెస్ట్ గా వచ్చిన దర్శకుడు సముద్ర లిరికల్ సాంగ్ ను విడుదల చేయగా చిత్ర నటి ప్రీతి నిగమ్ టీజర్ లాంచ్ చేశారు.ఇంకా సెన్సార్ బోర్డు మెంబర్ ఉపేంద్ర , రేణుకుమార్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరంనటి ప్రీతి నిగమ్ మాట్లాడుతూ..ట్రైలర్ చూస్తుంటే నాకు గూస్ బమ్స్ వచ్చాయి. అంత బాగా ఉంది. ప్రముఖ దర్శకుడు సముద్ర మాట్లాడుతూ..డైరెక్టర్ జయశేఖర్ నాకు మంచి మిత్రుడు.. పూర్తిగా క్రైమ్ ఎంటర్టైన్మెంట్‌గా వస్తున్న ఈ సినిమా తనకిది నాలుగో సినిమా.

## ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# తోమర్ ప్రపంచ రికార్డు



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు 2025, పురుషుల పరుగు ఈవెంట్‌లో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ప్రపంచ రికార్డును సమం చేశాడు. అలాగే పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌కు నీరజ్ కుమార్ అర్హత సాధించాడు. ఈజిప్టులోని కైరోలో మంగళవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో భారతదేశానికి చెందిన ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ఫైనల్స్‌కు చేరడమే కాకుండా ప్రపంచ రికార్డు సృష్టించాడు. తోమర్ మొత్తం 597 పాయింట్లు సాధించి అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు, రెండుసార్లు ఒలింపియన్ అయిన 24 ఏళ్ల తోమర్ ప్రారంభం నుండే మంచి ప్రతిభ కనబరిచాడు. అతను ప్రోన్ పొజిషన్‌లో 200 పరుగులకు 400 పరుగులు సాధించాడు. ప్రపంచ రికార్డు సాధించే దిశగా తోమర్ కొంచెం తడబడ్డాడు. కానీ రెండు స్టాండింగ్ సిరీస్‌లలో వరుసగా 98 మరియు 99 పరుగులు చేసి ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఇక ఈ ఈవెంట్‌లో పోటీ పడిన మరో భారతీయుడు నీరజ్ కుమార్ కూడా ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతను మొత్తం 592 పాయింట్లు సాధించి ఐదవ స్థానంలో నిలిచాడు. తరువాత రోజు, ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన సామ్రాట్ రాణా ఈషా సింగ్‌తో కలిసి మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్‌లో సురుచి సింగ్ మరియు శ్రవణ్ కుమార్ రెండవ భారతీయ జంటగా ఏర్పడనున్నారు.




# కార్టింగ్ ఛాంపియన్‌గా అర్షి

**న్యూఢిల్లీ:** భారతదేశపు తొలి మహిళా జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌గా 9 ఏళ్ల అర్షి గుప్తా నిలిచింది. మైక్రోమాక్స్ విభాగంలో అర్షి గుప్తా టైటిల్‌ను గెలుచుకుంది. ఎమ్ఇసిఒ-ఎఫ్ఎమ్ఎస్‌సిఐ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో అర్షి జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న తొలి మహిళా రేసర్ గా రికార్డు నమోదు చేసింది. మైక్రో మాక్స్‌లో జరిగిన ప్రీఫైనల్స్, ఫైనల్స్‌లో గుప్తా అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఆమె ఈ విభాగంలో జాతీయ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడానికి తగినన్ని పాయింట్లను సంపాదించిపెట్టింది. ప్రీఫైనల్స్‌ను గెలవడానికి ఆమె మిడ్‌గ్రిడ్ నుండి పోరాడినప్పటికీ, అద్భుతమైన ఆరంభంతో రాకెట్‌తో దూసుకెళ్లి కమాండింగ్ విజయాన్ని సాధించిన తర్వాత ఆమె పోల్ నుండి ఫైనల్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 21 ఏళ్ల రోటాక్స్ మాక్స్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో జాతీయ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా పోటీదారుగా గుప్తా మరో రికార్డును బద్దలు కొట్టింది. జాతీయ ఛాంపియన్‌షిప్ ఫైనల్ స్టాండింగ్స్‌లో సీనియర్ మ్యాక్స్ ఇషాన్ మాదేష్ (బెంగళూరు, పెరెగ్రైన్ రేసింగ్). జట్టు ఛాంపియన్లు పెరెగ్రైన్ రేసింగ్. ఉత్తమ రూకీ గాబ్రియేల్ ఇరిగరే బౌర్ (జైపూర్, పెరెగ్రైన్ రేసింగ్) జూనియర్ మ్యాక్స్ ఎషాంత్ వెంగటేసన్ (చెన్నై, ఎంఎస్‌పోర్ట్). జట్టు ఛాంపియన్లుగా ఎంఎస్‌పోర్ట్, ఉత్తమ రూకీ అర్మాన్ ధావన్ (ఢిల్లీ, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) మినీ మ్యాక్స్: రివాన్ దేవ్ ప్రీతం (చెన్నై, ఎంఎస్‌పోర్ట్). టీమ్ ఛాంపియన్స్ ఎంఎస్‌పోర్ట్, ఉత్తమ రూకీ యస్విన్‌రామ్ రాజమాణికం (చెన్నై, మొమెంటం మోటార్‌స్పోర్ట్స్) మైక్రో మాక్స్ అర్షి గుప్తా (ఫరీదాబాద్, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) నిలిచారు.

## ఎయిర్ పిస్టల్‌లో వరల్డ్
# ఛాంపియన్‌గా రాణా



స్వర్ణంతో తొలి భారతీయునిగా రికార్డు

**న్యూఢిల్లీ:** భారతదేశపు మొట్టమొదటి వ్యక్తిగత ఎయిర్ పిస్టల్ ప్రపంచ ఛాంపియన్‌గా సామ్రాట్ రాణా నిలిచాడు. ఈజిప్టులోని కారియోల్‌లో జరిగిన 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న తొలి భారతీయుడిగా సామ్రాట్ రాణా చరిత్ర పుస్తకాల్లో తన పేరు లిఖించుకున్నాడు. కాంస్య పతక స్థానానికి నెట్టబడిన తర్వాత తన చివరి ఆరు షాట్లలో అతను రెండు 10.9 సెకన్లు కొట్టాడు. చైనాకు చెందిన హు కైని అధిగమించి బంగారు పతకం సాధించడానికి 10.3 లేదా అంతకంటే ఎక్కువ సమయం అవసరమైనప్పుడు అతను తన చివరి షాట్‌లో అనూహ్యంగా 10.6 అద్భుతమైన షాట్ కొట్టాడు. కాగా మూడు సంవత్సరాల క్రితం 2022లో ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సామ్రాట్ రెండు స్వర్ణాలు, పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు మరియు మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పతకాలను గెలుచుకోవడం ద్వారా అతను అతిపెద్ద బ్రేక్ త్రూ సాధించాడు. 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్, సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో సామ్రాట్ అరంగేట్రం చేయగా, సీనియర్ స్థాయిలో అతని మొదటి అంతర్జాతీయ పతకం కావడం విశేషం.

# 'ఆరు' కోసం ముగ్గురి పోటీ








## దక్షిణాఫ్రికాతో టెస్టుకు టీమిండియా సిద్ధం

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈ నెల 14వ తేదీ నుండి దక్షిణాఫ్రికాతో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు టీమ్ ఇండియా తుది జట్టు ఎంపిక జరుగుతోంది. టీమ్‌లో చాలా మంది స్థానాలు దాదాపు ఖరారైనా, ఆరో స్థానం (నం.6) కోసం ముగ్గురు కీలక ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ మధ్య ట్రయాంగిల్ పోటీ నడుస్తోంది. రిషబ్ పంత్ వికెట్ కీపర్‌గా తిరిగి జట్టులోకి రావడంతో, బ్యాటింగ్ డెప్త్, ఆల్‌రౌండర్ల విషయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ధ్రువ్ జురెల్ ప్రస్తుతం అత్యద్భుతమైన ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌గా ఉన్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాప పై జరిగిన అనధికారిక టెస్టుల్లో వరుసగా 2 సెంచరీలు (132, 127) నమోదు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. గతంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో కూడా అతను సెంచరీ సాధించాడు. చివరి 8 ఫస్ట్‌క్లాస్ ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. రిషబ్ తిరిగి రావడంతో, జురెల్ వికెట్ కీపర్‌గా కాకుండా స్పెషలిస్ట్ బ్యాటర్‌గా నం.6 స్థానంలో ఆడాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇక నితీష్ కుమార్ ఒక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్. ఇది బౌలింగ్ విభాగంలో ఒక అదనపు సీమర్‌ను (మూడవ సీమర్) ఆడించాలనుకుంటే జట్టుకు ఉపయోగపడుతుంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలించే అవకాశం ఉన్నప్పటికీ, ఎక్కువగా స్పిన్నర్లకే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే, నితీష్ బౌలింగ్ నైపుణ్యం అంతగా అవసరం ఉండకపోవచ్చునని, కేవలం బ్యాటింగ్ ఫామ్ పరంగా జురెల్ మెరుగని సెలక్టర్లు ఆలోచనలో ఉన్నారు. అతను బ్యాటింగ్‌లో కూడా రాణించగలడు. ఇక అక్షర్ పటేల్ నిలకడైన ఎడమచేతి వాటం స్పిన్ బౌలర్. అవసరమైనప్పుడు లోయర్‌ఆర్డర్‌లో ముఖ్యమైన పరుగులు చేయగల సమర్థుడు. భారత పిచ్‌లపై రవీంద్ర జడేజాతో పాటు, అదనపు స్పిన్నర్ అవసరమైతే అక్షర్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత జట్టులో జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ వంటి స్పిన్ ఆల్‌రౌండర్, స్పెషలిస్ట్ స్పిన్నర్లు అందుబాటులో ఉండటంతో, కేవలం ఒకే స్పిన్నర్‌కు (జడేజా) ప్రాధాన్యత ఇచ్చి, ఆరో స్థానంలో బ్యాటింగ్ బలాన్ని పెంచడానికి (జురెల్‌ను) తీసుకోవచ్చు. దీంతో అక్షర్‌కు ఈ టెస్ట్‌లో చోటు దక్కడం కష్టంగా మారవచ్చు.

## ఆర్చరీ ఛాంపియన్‌షిప్
# సెమీఫైనల్‌కు దీపిక



### ఫైనల్‌కు కాంపౌండ్ టీం

**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే భారత పురుషుల కాంపౌండ్ జట్టు కూడా ఫైనల్‌కు చేరుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో మంగళవారం జరిగిన మహిళల రికర్వ్ సెమీఫైనల్స్‌లో ముగ్గురు భారతీయులు విజయం సాధించడంతో, క్వార్టర్ ఫైనల్స్‌లో దీపిక 7-3 తేడాతో దక్షిణ కొరియాకు చెందిన లీ గహ్యున్‌ను ఓడించింది. ఇరాన్‌కు చెందిన రేహానే జారేపై 7-1 తేడాతో విజయం సాధించిన సంగీత, దీపికతో పాటు దక్షిణ కొరియాకు చెందిన జాంగ్ మిన్హీపై 6-4 తేడాతో విజయం సాధించిన అంకితా భకత్ కూడా సెమీఫైనల్లో చేరింది. ఈ మూడు విజయాలతో మహిళల రికర్వ్ విభాగంలో భారత్‌కు కనీసం రెండు పతకాలు ఖాయం అయ్యాయి. మరోవైపు మహిళల కాంపౌండ్ ఆర్చరీలో అనుభవజ్ఞులైన జ్యోతి సురేఖ వెన్నం, ప్రితికా ప్రదీప్ కూడా సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. క్వార్టర్స్‌లో జ్యోతి 147-145తో దక్షిణ కొరియాకు చెందిన ఓ యూహ్యున్‌ను ఓడించగా, ప్రితిక 148-146తో చికితా తనిపర్తిని ఓడించింది. ఇక పురుషుల విభాగంలో ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. ధీరజ్ షూట్‌ఆఫ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అమిర్ఖోన్ సాడికోవ్‌ను ఓడించాడు. మరోవైపు, రాహుల్ చైనీస్ తైపీకి చెందిన లిన్ జిహ్‌సియాంగ్‌ను 6-2 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. కాగా జాదవ్, ఫుగే, అభిషేక్ వర్మలతో కూడిన భారత పురుషుల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్స్‌లో రెండు జట్లు 235-235తో సమంగా నిలిచిన తర్వాత, ఈ త్రయం షూట్‌ఆఫ్‌లో థాయిలాండ్‌ను ఓడించింది.

వాణిజ్యం

# ఈక్విటీ ఫండ్స్ టర్నోవర్
# రూ. 79.87 లక్షలకోట్లు




**ముంబయి, నవంబరు 11:** ఈక్విటీ రంగంలోకి మ్యూచువల్‌ఫండ్స్ పెట్టుబడులు రాక క్రమేపీ పెరుగుతుండటంతోమొత్తం ఫండ్ సంస్థల నిర్వహణ ఆస్తులు 79.87 లక్షలకోట్ల రూపాయలుగా తేలింది. అంతకుముందునెలలో 75.61 లక్షలకోట్లనుంచి కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్వెస్టర్లు పెట్టుబడులకు కొంత వెనుకంజవేసారు. అయితే నికరంగా ఇన్‌ఫ్లోస్ కూడా 19శాతం క్షీణించి 24,690 కోట్లు వచ్చాయి. అదే సెప్టెంబరులో 30,422 కోట్లవరకూ ఉన్నాయి. మొత్తం ఈక్విటీ ఫండ్స్ ఆస్తుల నిర్వహణ 33.7 లక్షలకోట్ల నుంచి 35.16 లక్షలకోట్లకు పెరిగాయని ఆంఫీ వెల్లడించింది. అలాగే సిప్ పరంగా కూడా ఇన్‌ఫ్లోలు కొత్త గరిష్టాలను తాకాయి. 29,361 కోట్లనుంచి 29,529 కోట్లకు పెరిగాయి. దీనితో సిప్ నిర్వహణ ఆస్తులు ఆంఫీ సంస్థల పరంగా చూస్తే 20.3శాతం ఫండ్స్‌లో వాటాగా మొత్తం 16.25 లక్షలకోట్లుగా ఉన్నాయి. అలాగే ఫండ్స్ నిలిపివేత నిష్పత్తికూడా 76.3 నుంచి మెరుగుపడి 75శాతానికిచేరింది. 2024తో పోలిస్తే 50 నుంచి 60శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే సిప్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ల రద్దుకూడా క్రమేపీ తగ్గుతోంది. 2025 తొలినాళ్లలో ఈ నిష్పత్తి భారీగాపెరిగింది. 109నుంచి ఏప్రిల్‌లో ఏకంగా 296శాతానికి చేరుకుంది. అలాగప సిప్ ఖాతాలు కూడా 9.73 కోట్లనుంచి 9.88 కోట్లకు పెరిగాయి. నికరంగా 60 లక్షల ఖాతాలు వచ్చిచేరాయి. అయితే మూసివేసిన ఖాతాలు కూడా 45 లక్షలవరకూ ఉన్నాయి.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన నిల్వప్రాజెక్టు!

## వచ్చే యేడాదికల్లా ప్రారంభించేందుకు ఆదానిగ్రూప్ కసరత్తు




**ముంబయి, నవంబరు 11:** ఆదానిగ్రూప్ బ్యాటరీ ఇంధననిల్వ వ్యవస్థల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. బెస్‌గా పిలుచుకునే ఈ వ్యవస్థ మార్కెట్ 1126 మెగావాట్ల నుంచి 3530 మెగావాట్ల వరకూ ఉంటుంది. 2026 మార్చికల్లా ఈప్రాజెక్టుపూర్తి అవుతుందని 700కిపైగా బెస్ కంటైనర్లలో ఈ నిల్వసామర్థ్యం ఉంటుందని వెల్లడించింది. ఇంధన నిల్వ కేంద్రంగా అతిపెద్ద యూనిట్ భారత్ పారిశ్రామిక చరిత్రలో ఇదే మొదటిది అవుతుందని వెల్లడించింది. 3530 మెగావాట్ల నిల్వసామర్థ్యంతో తమ ప్రాజెక్టు వస్తుందన్నారు. అలాగే 1126 మెగావాట్లు మూడు గంటలకోసం విడుదలచేయగలదని కూడా వెల్లడించింది. పునరుత్పత్తి ఇంధన విభాగానికి ఈ నిల్వ కేంద్రాలు కీలకంగా మారతాయి. విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానంతోనే ఈ ఇంధన ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని అన్నారు.

ఈప్రాజెక్టుతో ఆదానిగ్రూపు ప్రపంచంలోనే అత్యంత భారీఇంధన సామర్థ్యం ఉన్న గ్రూప్‌గా నమోదవుతుంది. ఖవ్‌డా ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఈ బెస్ ప్రాజెక్టు అతిపెద్ద పునరుత్పత్తి ఇంధన కాంప్లెక్స్‌గా నిలుస్తుంది. లిథియం ఇయాన్ బ్యాటరీ వ్యవస్థలతో లివేరేజి ఉంటుంది. అధునాతన ఇంధన నిర్వహణ టెక్నాలజీతో వీటిని నిర్వహిస్తారు. ఈ ఫ్లాగ్‌షిక్ ప్రాజెక్టుతోపాటు ఆదానిగ్రూప్ మరో 15 గిగావాట్ల బెస్ కెపాసిటని 2027 మార్చినాటికి మెరుగు పరుచుకుంటుంది. దీనితో వచ్చే ఐదేళ్లలో 50 గిగావాట్ల ఇంధన నిల్వసామర్థ్యం ఉంటుంది. దీనివల్ల పీక్‌లోడ్ ఒత్తిళ్లను కూడా సడలిస్తుందని ఆదానిగ్రూప్ చెపుతోంది.



# తులం పసిడి రూ.1,23,830
## కిలో వెండి రూ.1,57,100

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశీయ బులియన్ మార్కెట్లలోగ్రాము బంగారం మంగళవారం రూ.12,383 రూపాయలకు చేరింది. పెరిగినట్లే పెరుగుతూవస్తున్నా ప్రస్తుతం స్థిరంగాఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లలో పెరుగుతున్న అనిశ్చితులు కొంత తోడవుతున్నాయి, అలాగే వడ్డీరేట్లలో తేడాలు, కరెన్సీ విలువల్లో మార్పులు వంటివి ఇన్వెస్టర్ల సెంటి మెంట్‌పై ఒత్తిడి పెంచుతుంది. దేశీయంగా వినియోగ డిమాండ్ కూడా స్థిరంగానే ఉంది. పండుగలు పెళ్లిళ్ల సీజన్ల కారణంగా మరికొంత పెరిగే అవకాశం ఉంది.బంగారంతోపాటే వెండి కూడా గ్రాముకు 157.10 రూపాయలవద్ద నిలిచింది. అంటే కిలో ఒక్కొంటికి 1,57,100గా ట్రేడ్అయింది. ఢిల్లీలో 24క్యారెట్లు గ్రాముకు 12,398, ముంబయిలో 12,383, కోల్‌కత్తాలో 12,383, చెన్నైలో 12,525, బెంగళూరులో 12,383రూపాయలుగా ట్రేడ్అవుతోంటే 22 క్యారెట్ల బంగారం ఢిల్లీలో రేట్లు రూ.11,366లుగాను, ముంబయిలో 11,351, కోల్‌కత్తాలో 11,351, చెన్నైలో 11,481, బెంగళూరులో 11,351 రూపాయలుగా ఉంది. ఇక 18 కేరట్ల పరంగాచూస్తే ఢిల్లీలో రూ.9303, ముంబయి, కోల్‌కత్తా, చెన్నై లలో 9288 రూపాయలుగా ట్రేడ్అయింది. ఇక వెండి ధరలపరంగా చూస్తే కిలో ఒక్కొంటికి 1,57,100గా ఢిల్లీలో ట్రేడ్ అయింది.

# ప్రైవేటురంగ పెట్టుబడులు పెంచాలి
## ఆర్థికమంత్రికి ఆర్థికవేత్తల బడ్జెట్ సూచనలు



**న్యూఢిల్లీ,నవంబరు 11:** కొత్తసంవత్సర బడ్జెట్ రూపకల్పనలో భాగంగా వివిధ రంగాల నిపుణులు,మేధావులతో భేటీ అవుతున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆర్థికవేత్తలు కీలక సూచనలు చేసారు. ప్రైవేటురంగ పెట్టుబడులు పెరిగేవిధంగా విధానాలు రూపకల్పన చేయాలని, అలాగే ఆర్థిక పరిపుష్టి, లోటు కట్టడి వంటి వాటికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఆర్థికేతర రంగంలో మరిన్ని సంస్కరణలు అవసరమవుతాయని అలాగే సమగ్ర ఉత్పత్తిరంగ విధానం అవసరం అవుతుందని వెల్లడించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు ప్రధాన ఆర్థిక సలాహాదారు అనంతనాగేశ్వరన్‌లు దేశంలోని ఆర్థికవేత్తలతో సమావేశం అయ్యారు. ఆర్థిక సమన్వయం, సంతులనం అవసరమవు తుందని, అలాగే లోటు కట్టడి చేయడంతోపాటు ఆర్థికేతర రంగాల్లోసంస్కరణలు బహుముఖంగా తీసుకురావాలని సూచించారు. ప్రైవేటు రంగ పెట్టుబడులకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఎక్కువమంది ఆర్థికవేత్తలు సమగ్రపారిశ్రామిక ఉత్పత్తి విధానం తీసుకురావాలని ఎంఎస్ఎంఇ రంగానికిమరింత ఊతం ఇచ్చేవిధంగా పాలసీలు ఉండాలన్నారు. వీటివల్ల విదేశాలపై ఆధారపడటం తగ్గుతుందని, స్థానిక టెక్నాలజీతోనే వృద్ధిని నమోదుచేయగలమని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్లగ్ అండ్ ప్లేమోడల్‌లో ఉత్పత్తిరంగ యూనిట్లు తీసుకురావాలని దీనివల్ల ఎంతో మేలుజరుగుతుందని స్వదేశీ జాగరణ్‌మంచ్ కోకన్వీనర్ ఆర్థికవేత్త అశ్వని మహాజన్ సూచించారు. అలాగే ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని దీనివల్ల యజమానులకు భద్రతతోపాటు ఖజానాకు మేలు జరుగుతుందన్నారు. పట్టణ ఉపాధిరంగంలో చిరువ్యాపారులు ప్రధాన వనరు అని వీరికి అవసరమైన ప్రాంతాల్లో కొంత స్థలంకేటాయించాలని, స్థానికవేధింపులు లేకుండా వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉండాలని గ్రామీణ ఉపాధిపరంగా గ్రామీణ క్లస్టర్లు బ్లాక్‌స్థాయిలో ఏర్పాటుచేస్తే గ్రామీణ పరిశ్రమలు మరిన్ని వస్తాయన్నారు. క్రిసిల్ ఆర్థికవేత్తలు డా.కె.జోషి, మోర్గాన్ స్టేన్లీ ఎండి రిధమ్ దేశాయి, యాక్సిస్‌బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త నీలకంఠ్ మిశ్రాతదితరులు హాజరయ్యారు.



# హీరోనుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు

**ముంబయి, నవంబరు 11:** టూవీలర్ దిగ్గజ ఉత్పత్తిసంస్థ హీరో మోటోకార్ప్ మరో సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. కంపెనీ తమ ఎలక్ట్రిక్ వాహనాలను విడా బ్రాండ్‌తో మార్కెట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు వీఎక్స్2 ప్లస్ వేరియంట్‌లో మాత్రమే 3.4కిలోవాట్ల బ్యాటరీఆప్షన్ లభిస్తోంది. తాజాగా 3.4కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌తో వీఎక్స్2 గోను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.1.02 లక్షలుగా (ఎక్స్ షోరూమ్) నిర్ణయించింది. ఈనెలనుంచే డెలివరీలు ప్రారంభించనున్నట్లు కంపెనీ వర్గాలుతెలిపాయి. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ మోడల్‌లో విడా వీఎక్స్2 గో 3.4కిలోవాట్ స్కూటర్‌ను కొనుగోలు చేస్తే ధర రూ.60 వేలకు దిగి వస్తుంది. ఆ తర్వాత సబ్ స్క్రిప్షన్ ఫీజు కింద కిలోమీటరుకు 90పైసల చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఈస్కూటర్‌లోనిమోటార్ 6కెవి పవర్‌ను, 26 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఒకసారి ఛార్జింగ్‌చేస్తే 100 కి.మీ మైలేజీ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. గరిష్ఠంగా గంటకు 70 కి.మీ. వేగంతో దూసుకెళ్లవచ్చని తెలిపింది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, నవంబరు 11:** భారత స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండోసెషన్‌లోనూ లాభపడ్డాయి. ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాల మధ్య మార్కెట్లు దూసుకెళ్లాయి. ఉగ్రదాడి నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురవడంతో ఆరంభంలో మార్కెట్లు ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. అయితే, మధ్యాహ్నం సెషన్‌లో ఆటో, మెటల్, ఐటీ రంగంలో కొనుగోళ్లతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,671.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,124.03 పాయింట్ల కనిష్టానికి చేరుకున్న సెన్సెక్స్ గరిష్టంగా 83,936.47 పాయింట్లకు పెరిగింది. చివరకు 335.97 పాయింట్ల లాభంతో 83,871.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.6 పాయింట్లు పెరిగి 25,694.95 వద్ద ముగిసింది. బీఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాలను ఆర్జించాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఓఎన్‌జీసీ, టీఎంపీవీ, పవర్ గ్రిడ్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ ఒక్కొక్కటి 0.3శాతం తగ్గాయి. టెలికాం ఇండెక్స్ 1.5 శాతం పెరిగితే ఐటీ ఇండెక్స్ ఒకటిశాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.7 శాతం, ఆటో ఇండెక్స్ ఒకశాతం, మెటల్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. రెండోత్రైమాసిక రాబడుల తర్వాత బజాజ్ ఫైనాన్స్ షేర్ ధర 7 శాతం పడిపోయాయి. క్యూ 2 నష్టాలు తగ్గడంతో వోడాఫోన్ ఐడియా షేర్లు 8 శాతం పెరిగాయి. యూఎస్‌తో వాణిజ్య ఒప్పందంపై గోకుల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ షేర్లు 5 శాతం వృద్ధి చెందాయి. రెడెరియట్ స్టెనర్సన్ ఏఎస్‌తో ఎల్ఓఐపై సంతకం చేయడంతో స్వాన్ డిఫెన్స్ షేర్ ధర 5 శాతం పెరిగింది. సీఈవో రాజీనామాతో బ్రిటానియా ఇండస్ట్రీస్ షేర్ ధర 3శాతం పతనమైంది. కూ2 నష్టాలు తగ్గడంతో అథర్ ఎనర్జీ షేర్లు 7శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్రాఫ్ట్స్‌మన్, భారత్ ఫోర్జ్, బీహెచ్ఈఎల్, నాల్కో, అశోక్ లేలాండ్, హిటాచి ఎనర్జీ, ఎం అండ్ ఎం, అసహి ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, క్యాన్ ఫిన్ హోమ్స్, ఐటీసీ, శ్రీరామ్ ఫైనాన్స్, టోరెంట్ ఫార్మా, ఎంసిఎక్స్ ఇండియా వంటి వందకంటే ఎక్కువ స్టాక్‌లు ఐఎస్ఇలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.